Vol. XIII
No. 2

17th November, 1976.
(Wednesday)
26 Kartik, 1898 S.S.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT
### CONTENTS

PAGES

Papers laid on the Table:

(1) Annual Report and Accounts for the year ended 30-6-1974 on the working of the Andhra Pradesh State Police Housing Corporation Limited, Hyderabad. .. 117

(2) Annual Report of the Sigareni Collieries Company Limited for the year 1975-76. .. 117

(3) Notification issued with G.O.Ms. No. 718 Labour Employment and Technical Education Department dt. 5-8-1976. .. 117

(4) Amendments to Rule 2(J)of the Andhra Pradesh Co-operative Societies Rules, 1964 made in G.O.Ms. No. 267, Food and Agriculture Department dt.24-3-1976. .. 118

(5) Notifications as required under sub-section (3) of Section 133 of Motor Vehicles Act, 1939. 118

(6) Amendments to A. P. Foreign Liquor and Indian Liquor Rules, 1970. .. 118

(7) Amendmants to A. P. Excise, (Transportation of maximum quantity of intoxicants) Rules, 1972. .. 118

(8) Amendments to A. P. denatured spirit and denatured spirituous preparations Rules, 1971. .. 119

(9) Amendments to A. P. Foreign Liquor and Indian Liquor Rules, 1970. .. 119

(10) Fifth Annual Report on the working of A. P. State Agro-Industries Corporation Limited. .. 119

(11). Annual Report of the Hyderabad Chemicals and Fertilizers Limited for 1974-75. .. 119

[Contd. on 3rd cover

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD
1976

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Principal Officers

| | |
|---|---|
| Speaker: | Sri R. Dasaratharama Reddy |
| Deputy Speaker: | Sri Syed Rahamat Ali |
| Panel of Chairmen: | 1. Smt. G. Kamala Devi |
| | 2. Sri N. Vijayalakshmi |
| | 3. Sri K. Appanna Dora |
| | 4. Sri K. Santhaiah |
| | 5. Sri S. Papi Reddi |
| | 6. Sri Vanka Satyanarayana |
| Secretary : | Sri G. Ramachandra Naidu |
| Deputy Secretaries: | 1. Sri E. Sadasiva Reddy |
| | 2. Sri D.L. Narasimham |
| Assistant Secretaries: | 1. Sri M. Ramanadha Sastry |
| | 2. Sri S. Purnananda Sastry |
| | 3. Sri K. Satyanarayana Rao |
| | 4. Sri K. Kutumba Rao |
| | 5. Sri Md. Ghouse Khan |
| | 6. Sri T. L. Balaram |
| Chief Reporter: | Sri Habeeb Abdur Rahman |

CONTENTS—Contd.


PAGE

Presentation of the Report:

Tenth Report of the Committee on Public Undertakings 1976-77. .. 120

Statutory Resolution:

Disapproving the A. P. General Sales Tax (Second Amendment) Ordinance, 1976. .. 120

Government Bill:

The A. P. General Sales Tax (Third Amendment) Bill, 1976. .. 120

Statutory Resolution:

Disapproving the A. P. Entertainments Tax (Second Amendment) Ordinance, 1976. .. 129

Government Bill:

The A. P. Entertainments Tax (Second Amendment) Bill, 1976. .. 130

Statutory Resolution:

Disapproving the A.P. Muttah, Jattu, Hamal and other Manual Workers (Regulation of Employment and Welfare) Ordinance, 1976. .. 149

Government Bill:

The A. P. Muttah, Jattu, Hamal and other Manual Workers (Regulation of Employment and Welfare), 1976. .. 150

Statutory Resolution:

Disapproving the A. P. Shops and Establishments (Amendment) Ordinance, 1976. .. 162

Government Bill;

The A. P. Shops and Establishments (Amendment) Bill, 1976. .. 162

Statutory Resolution:

Disapproving the Hyderabad Municipal Corporations (Amendment) Amending Ordinance, 1976. .. 165


[Contd. on 4th cover

CONTENTS—Contd·

PAGES


Government Bill:

The Hyderabad Muncipal Corporations (Amendment) Amending Bill, 1976. .. 166

Statutory Resolution:

Disapproving the A. P. Municipalities (Second Amendment) Ordinance, 1976. .. 183

Government Bill:

The A. P. Municipalities (Fifth Amendment) Bill, 1976. .. 183

Statutory Resolution:

Disapproving the A. P. Public Premises (Eviction of Unauthorised Occupants) Amendment Ordinance, 1976. .. 188

Government Bill:

The A. P. Public Premises (Eviction of Unauthorised Occupants) Amendment Bill, 1976. .. 188

THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

Second Day of the Eighth Session of the
Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 17th November 1976.
The House met at Half-Past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

### PAPERS LAID ON THE TABLE

1. Annual Report and Accounts for the year ended 30-6-1974 on the working of the Andhra Pradesh State Police Housing Corporation Limited, Hyderabad.

Sri J. Vengal Rao:—Sir, I beg to lay on the Table a copy of the Annual Report and Accounts for the year ended 30-6-1974 on the working of the Andhra Pradesh State Police Housing Corporation Limited, Hyderabad, as required under Section 619-A of the Companies Act, 1956.

2. Annual Report of the Singareni Collieries Company Limited for the year 1975-76.

Sri J. Vengal Rao:—Sir, I beg to lay on the Table a copy of the Annual Report of the Singareni Collieries Company Limited for the year 1975-76 together with the Audit Report and the Comments of the Comptroller and Auditor General of India, in compliance with Section 619 (A) (3), of the Indian Companies Act, 1956.

3. Notification issued with G.O.Ms. No. 718, Labour, Employment & Technical Education Department dated 5-8-1976.

Sri T. Anajiah:- Sir, I beg to lay on the Table a copy of the Notification issued with G.O.Ms. No. 718, Labour, Employment and Technical Education Department dated 5-8-1976 amending Form AA under Rule 3 of the Andhra Pradesh Shops and Establishments Rules, 1966 as required under Sub-Section (4) of Section 62 of the Andhra Pradesh Shops and Establishments Act, 1966.

---

*An asterisk before the name indicates confirmation by the Member.

4. Amendments to Rule 2 (J) of the Andhra Pradesh Co-operative Societies Rules, 1964 made in G.O.Ms. No. 267, Food and Agriculture (Coop. IV) Department dated 24-3-1976.

Sri B. Subba Rao:—Sir, I beg to lay on the Table a copy of the Amendments to Rule 2 (j) of the Andhra Pradesh Co-operative Societies Rules. 1964 made in G.O.Ms.No. 267, Food and Agriculture (Coop. IV) Department dated 24-3-1976 as required under Section 130 (2) of the Andhra Pradesh Co-operative Societies Act, 1964.

5. Notifications as required under Sub-Section (3) of Section 133 of Motor Vehicles Act, 1939.

Sri Chebrolu Hanumaiah:— Sir, I beg to lay on the Table a copy in each of the following Notifications as required under Sub-Section (3) of Section 133 of Motor Vehicles Act, 1939.

| Reference to the G.O. and Date. | Reference to the Gazette and Date. |
|---|---|
| 1. G.O.Ms.No. 456, T. R&B, Dt. 26-5-1976 | 10th June, 1976. |
| 2. G.O.Rt.No. 512, T. R&B, dt. 3-6-1976 | 24th June, 1976. |
| 3. G.O.Rt.No. 613, T. R&B, dt. 1-7-1976 | 22nd July, 1976. |
| 4. G.O.Rt.No. 640, T. R&B, dt. 8-7-1976 | 5th August, 1976. |
| 5. G.O.Rt.No. 779, T. R&B, dt. 8-7-1976 | 26th August, 1976. |
| 6. G.O.Rt.No. 780, T. R&B, dt 7-8-1976 | 19th August, 1976. |
| 7. G.O.Rt.No. 841, T. R&B, dt. 26-8-1976 | 30th September, 1976. |

6 .Amendment to the Andhra Pradesh Foreign Liquor and Indian Liquor Rules, 1970.

Sri V. Purushotham Reddy:—Sir, I beg to lay on the Table a copy of the Amendment to the Andhra Pradesh Foreign Liquor and and Indian Liquor Rules, 1970 issued under the Andhra Excise Act, 1968 and published in the Rules supplement to part II of the A.P. Gazette No. 30, dated 29-7-1976 at pages 357 to 358 and 361-362 as required under Section 72 (4) of the Andhra Pradesh Excise Act, 1968.

Amendment to the Andhra Pradesh Excise (Transportation of Maximum Quantity of Intoxicants) Rules, 1972.

Sri V. Purushotham Reddy:—Sir, I beg to lay on the Table a copy of the Amendment to the Andhra Pradesh Excise (Transporation of Maximum Quantity of intoxicants) Rules, 1972 issued under the A. P. Excise Act, 1968 and published in the Rules supplement to part II of the A.P. Gazette No. 30 dated 29-7-1976 at pages 358 and 362 as required under Section 72 (4) of the A.P. Excise Act, 1968.

8. Amendments to the Andhra Pradesh Denatured Spirit and Denatured Spirituous Preparations Rules, 1971.

Sri V. Purushotham Reddy:—Sir, I beg to lay on the Table a copy of the Amendments to the Andhra Pradesh Denatured Spirit and Denatured Spirituous Preparations Rules, 1971 issued uuder the Andhra Pradesh Excise Act, 1968 and published in the Rules Supplement to Part II Extraordinary of Andhra Pradesh Gazettee No. 27 dated 14th August, 1976 as required under Section 72(4) of the Andhra Pradesh Excise Act, 1968.

9. Amendment to the Andhra Pradesh Foreign Liquor and Indian Liquor Rules, 1970.

Sri V. Purushotham Reddy:—Sir, I beg to lay on the Table a copy of the Amendment to the Andhra Pradesh Foreign Liquor and Indian Liquor Rules, 1970, issued under the A.P. Excise Act, 1968 and published in the Rules supplement to Part II of the A.P. Gazettee No. 33 dated 19-8-1976 at pages 380-381 as required under Section 72 (4) of the Andhra Pradesh Excise Act, 1968.

10. 5th Annual Report on the working of the Andhra Pradesh State Agro-Industries Corporation Limited.

Sri V. Purushotham Reddy:—Sir, I beg to lay on the Table a copy of the 5th Annul Report on the working of the Andhra Pradesh State Agro-Industries Corporation Limited together with the Audit Report for the year ended 30-6-1973 in pursuance of Section 619-A(3) of the Companies Act, 1956.

11. Annual Report of the Hyderabad Chemicals and Fertilizers Limited for the year 1974-75.

Sri V. Purushotham Reddy:—Sir, I beg to lay on the Table a copy of the Annual Report of the Hyderabad Chemicals and Fertilizers Limited for the year 1974-75 together with the Audit Report and the comments of the Comptroller and Auditor General ot India, thereon in compliance with Section 619-A (3) of the Indian Companies Act, 1956.

Mr. Speaker:—Papers laid on the Table.

Sri C.V.K. Rao (Kakinada):—Point of order. Whether the Hon'ble Minister Mr. Dharma Reddy has sought your permission that Shri Purushothama Reddy, may place the papers on his behalf Sir?

Mr. Speaker:—No such permission was sought.

Sri V. Purushotham Reddy:—There is no irregularity....

Mr. Speaker:—Whatever it is, my permission should be there.

శ్రీ జె. వెంగళరావు:—అది పొరపాటే. ఇకముందు అలా జరుగకుండా చూస్తాము.

## PRESENTATION OF THE REPORT

### Tenth Report of the Committee on Public Undertakings on Andhra Pradesh Small scale Industrial Development Corporation.

Sri M. Seshanna (Dhone):—Sir, I beg to present the Tenth Report of the Committee on Public Undertakings 1976-77 on the Andhra Pradesh small scale Industrial Development Corporation.

Mr. Speaker:—Report presented.

## STATUTORY RESOLUTION

### Disapproving the Andhra Pradesh General Sales Tax (Second Amendment) Ordinance, 1976.

Sri C.V.K. Rao:—Sir, I beg move:

"That this House disapproves the Ordinance called the Andhra Pradesh General Sales Tax (Second Amendment) Ordinance, 1976 promulgated by the Governor on 8th September, 1976."

Mr. Speaker:—Statutory resolution moved.

## GOVERNMENT BILL

### The Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1976.

Sri P. Ranga Reddy:—Sir, I beg move:

"That the Andhra Pradesh General Scales Tax (Third Amendment) Bill, 1976 be taken into consideration."

Mr. Speaker:—Motion moved.

Sri C.V.K. Rao:—Mr. Speaker, Sir, I have time and again brought to the notice of the Treasury Benches and the Council of Ministers that they should be very cautious in resorting to the extraordinary step of requesting the Governor to promulgate the Ordinance. There is no need to promulgate an Ordinance in this case. It is nearly 2½ months we have met and this Ordinance was issued on 8th September, 1976. It is said that since the Central Sales Tax Act been amended on 7th September, 1976, it has become necessary to amend the Andhra Pradesh General Sales Tax Act. Knowing that the Assembly would meet, why should there be an Ordinance? As such, I find it is a serious matter that the Government should resort to such an Ordinance. Another point is that there should be a financial

memorandum to be submitted along with this. Because in collection of extra tax, some expenditure is involved and as such Financial Memorandum should have been appended to this. Particular tax has been imposed either the point of sale or at the point of purchase. What is the rationale that is being involved in this particular thing? There is increase of rates of tax at different levels from 1 paise to 6 paise. Nothing has been stated about the amount that it gets through this piece of legislation. What is that total amount the the Government gets by this imposition of sales Tax? That information should be given. I have also given amendment to reduce one paise tax and I hope the Hon'ble Minister would accept my amendment. There is no rationale this particular paise of legislation for imposing different rates of taxation from one paise to 5 paise. In order to give some benifit to the people I gave my amendment in order to reduce one paise. I hope the Minister would accept this.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):-- అధ్యక్షా యీ బిల్లు గురించి మంత్రిగారు సెంట్రల్ యాక్టు వచ్చిన తరువాత మార్పులను చేస్తూ కొన్ని అయిటమ్స్ మీద టాక్సు పెంచడము జరిగింది. అట్లా పెంచేది ఎంత మొత్తము వస్తున్నది? ఏమేమి కొత్తగా ఇన్ కార్పొరేట్ చేశారు అనేది చెబితే మేము కొత్తగా ఏమయినా సూచనలు చేయడానికి వీలు అవుతుంది. కాబట్టి ఈ విషయంలో మంత్రిగారు సమాధానం యివ్వవలసినదిగా వారి ఆబ్జక్టివ్స్ ఏమిటో చెప్పవలసిదిగా కోరుతున్నాను. 8-40 a.m.

శ్రీ పి. రంగారెడ్డి:—చర్చ మొదలు ప్రారంభం అయింది. మొదలు నేను ప్రారంభిస్తే యీ విషయాలు చెప్పి ఉండేవాడిని. మొట్టమొదట నేను సి.వి.కె. రావుగారు ప్రశ్నలకు ఆన్సరు చెబుతున్నాను. ఆయన ఈ ఆర్డినెన్స్ ఎందుకు ప్రొగల్మేట్ చేయవలసి వచ్చింది అని అడిగారు. మొదట పార్లమెంటు కేంద్ర అమ్మకపు పన్ను: సవరణ: చట్టము: 1976 లో 103వ కేంద్ర చట్టము చే సవరణ చేయబడినది. ఇదివరకు ఉన్న రూల్సు ప్రకారము టాక్సులను రాబట్టుకోవడములో యిబ్బంది కలిగింది. ఆ యిబ్బందులను అధిగమించుటకు గాను యీ సవరణలు చేస్తే తప్ప యీ టాక్సును వసూలు చేసుకోవడను కష్టము అవుతుంది. ఇది 7, సెప్టెంబరు 1976 నుంచి అమలులోనికి వస్తుంది కాబట్టి ఆనాటి నుంచి యీ ఆర్డినెన్సు ప్రకటించవలసి వచ్చింది. ఈ అసెంబ్లీ సమావేశము అవుతుందని ముందుగా తెలియదు. ఇటువంటి విషయాలలో రిట్రాక్స్పెక్టివ్ ఎఫెక్టు అనేది పెడితే చాలా యిబ్బందులు వస్తాయి. అసలు ఈ ఎమెండుమెంట్సు ఎందుకు అంటే వాణిజ్యములోని ప్రత్యేక ప్రాధాన్యత వహించు సరుకులుగా ప్రకటించుచు ఆ చట్టములోని 14వ విభాగము ఎమెండు చేసి క్రూడ్ ఆయిల్ మరియు కొన్ని తృణధాన్యములు, పప్పు ధాన్యములు అంతర్ వ్యాపారము, వాణిజ్యముతో ప్రత్యేక ప్రాధాన్యత వహించు సరుకులుగా ప్రకటించుచూ సెంట్రల్ గవర్నమెంటు

డిక్లేర్ చేశారు. అందువల్ల యీ సరకుల మీద టాక్సులు రావడములేదు. ఈ అమెండుమెంట్సు తీసుకువచ్చినందు వల్ల కొంతకాకపోతే కొంత అయినా నష్టము తగ్గించేందుకు ప్రయత్నం చేశాము. అదనముగా వేసి టాక్సులు 1, 2 పైసలు కంటే ఎక్కువగా పెంచినది లేదు. ఈ సి. ఎస్. పి. యాక్టు ఎమెండు మెంటు వచ్చినందు వల్ల ఎంతవరకు వీలుంటే అంతవరకు యీ టాక్సులను తగ్గించ డానికి ప్రయత్నము చేస్తాము. అదనముగా సేల్సు టాక్సు పెంచితే ఏమీ కాదు. పాడీ, రైస్ మీద మూడు కోట్ల వరకు ఆ నష్టము వస్తున్నది. మిగతా సరకుల మీద కూడా అట్లాగే ఉన్నాయి. వీటన్నింటి మీద నష్టము యింత అని యిదమిద్ధ ముగా చెప్పడము కష్టము. ఈ సవరణలు తీసుకొని రాని పక్షములో మరింత నష్టము వస్తుంది. అందువల్ల యీ చట్టమును తగురీతిగా సవరించుటకుగాను యీ బిల్లును తీసుకొని రావలసి వచ్చినది.

శ్రీ సి.వి.కె. రావు:—ఈ సవరణలు తీసుకురావడము నష్టము భర్తీ చేసుకోవడానికి అనే లాజిక్ మీద మాట్లాడడం నాకు అర్థము కావడము లేదు. పర్‌చేజెస్, సేల్సు విషయంలో కొన్ని గూడ్సు మీద ఎగ్జమ్షన్ యిచ్చారు. క్రూడ్ ఆయిల్ పర్‌సెస్ విషయంలో అన్నిచోట్ల వసూలు చేస్తున్నారు. అట్లా కాకుండా ఒకే పాయింటుతో వసూలు చేసుకోవాలని యిట్లా సవరణలు తీసుకు వచ్చినట్లు అర్థము చేసుకుంటున్నాము. అంతకు ముందు ఎక్కువ నష్టము వస్తుంది అని మేము అని అనుకోవడము లేదు. అంతకు పూర్వము లాభమే ఉంది అనుకొంటున్నాము.

శ్రీ పి. రంగారెడ్డి:—అంతకు ముందు లాభముగానే ఉండేది. కాని యీ ఎస్. ఎస్. పి. యాక్టు ఎమెండు చేసిన తరువాత మనకు నష్టము వస్తున్నది.

శ్రీ వంకా సత్యనారాయణ:—అధ్యక్షా మంత్రిగారు సెంట్రల్ సేల్సు టాక్సు మార్చడము వల్ల కొన్ని అయిటమ్స్ మీద పన్ను వేసుకోడానికి వీలు లేదు. కనుక మనం యితర అయిటమ్స్ మీద ఒక పాయింటు పెంచడము జరిగింది; మొత్తము మీద అదనముగా టాక్సు వెయ్యవేదు అని మంత్రిగారు సెలవిచ్చారు. న్యాయ సమ్మతమయినటాక్సు వెయ్యడానికి అభ్యంతరము లేదు. కాని ఫుడ్ గ్రెయిన్స్ మీద టాక్సు పెంచుకుంటూ పోతే దానివల్ల ధరలు అదుపులో పెట్ట లేము. ఈ పెంచిన టాక్సులను ఆధారముగా చేసుకొని బియ్యం, ధరలు పెరిగే అవకాశము ఉందని మనవి చేస్తున్నాను. వాస్తవానికి యీ విధముగా వస్తువుల మీద పన్నులు అధికం చేసి తద్వారా మన నష్టమును పూర్తి చేసుకోవడములో అర్థము లేదు. ఈ విషయములో కొన్ని డిఫికల్టీస్ ప్రభుత్వ దృష్టికి వచ్చినవో లేదో తెలియదు. నేను యీ బిల్లులోని 20, 21 క్లాజుల మీద మాట్లాడుతున్నాను. దీనిమీద ఆర్డినెన్సు 8—9—76 ఆర్డినెన్సు యిష్యూ చేశారు. ఇపుడు ధాన్యము మీద టాక్సులను మిల్లర్స్ దగ్గర వసూలు చేస్తున్నారు. ధాన్యమును బియ్య ముగా మార్చడానికి టాక్సు వేస్తున్నాము. అటువంటప్పుడు ఆనాడు వున్న నిలవల మీద మొత్తం బియ్యం మీద టాక్స్ వసూలు చేశారు, ధాన్యం మీద కూడ వసూలు చేశారు, ఎప్పుడైతే ఇది వచ్చిందో

ఆ వసూలు చేసిన దాని మీద అదనంగా పడింది, ధాన్యం మీద 3 నుండి 4 పర్సెంటు పెరిగింది, బియ్యం మీద కూడ 3 నుండి 4 పర్సెంట్ పెరిగింది, అంటే ఎప్పుడైతే 7 పర్సెంటు అయిందో మూడు పర్సెంటు కట్టే దాని బదులు ఆ క్లాజు లేకపోవడం వల్ల 4 పర్సెంటు పెరిగింది, ఒక పర్సెంటు పెరగడం గాదు, ఎప్పుడైతే అదనంగా టాక్స్ పడిందో దానివల్ల మసూరి బియ్యం క్వింటాలు 125 రూపాయలు వుంటే 210 రూపాయలు చేశారు, ఎందుచేత? ఎప్పుడైనా వర్తకుడు కంజ్యూమరు నుండి వసూలు చేస్తాడు, కొంత కన్సీలు చేసింది తర్వాత పడుతుంది, ప్రభుత్వము వారు ఒకసారి ఫ్యాక్టరీలో వున్న ధాన్యం మీద టాక్స్ వసూలు చేసిన తరువాత, బియ్యం మీద వసూలు చేసిన తరువాత, 4 పర్సెంటు నుండి 7 పర్సెంటుకు పెంచామో ప్రతి క్వింటాల్‌కు మార్కెటు రేటు 185 నుండి 210 కి పెరిగింది, ఎందుచేత? రెండుసార్లు టాక్స్ కట్టవలసి వచ్చింది, ప్రైసెస్ కంట్రోలు చేయాలనేది 20 పాయింట్సు ప్రోగ్రామ్‌లో ఒకటి, ఎగ్జిక్యూటివ్‌లోకి వచ్చేసరికి, మన గైడ్ – లైన్స్ ప్రైసెస్ పెరగకూడదు అనుకున్నప్పుడు, ఒక చిన్న తప్పు వల్ల, పెరిగిపోవడం వల్ల, మిల్లర్లు ఆ పేరుతో వసూలు చేయడం జరుగుతుంది, కాంక్రీటు ఎగ్జాంపుల్ చెప్పాను, మంత్రి గారు తమ రిప్లయిలో యీ విషయం గురించి చెప్పాలి, ఎఫ్.సి.ఐ. వారు కట్టవలసిన కోటి రూపాయలవరకు నిలవ వుండిపోయింది, వారు కట్టడం లేదు, లెక్క చేయరు, చల్లా సుబ్బారాయుడుగారు సివిల్ సప్లయిస్ పెట్టారు, రేపు టాక్స్ ఎలా వసూలు చేయమన్నారు? ఫస్ట్ పర్చేజరు వద్ద వసూలు చేయాలి, మిల్లర్లను సెంట్రల్ గవర్నమెంటుకు కట్టవలసిన టాక్స్‌ను కట్టమన్నారు, సుబ్బారాయుడు గారికి కట్టవలసిన ట్యాక్స్‌ను కట్టమన్నారు, యీ రెండిటికి సప్లయి చేసిన తరువాత టాక్స్ రిడక్షన్‌ను మిల్లరును వెనక్కు తీసుకోమన్నారు, సేల్స్ టాక్స్ ఎకౌంట్సులో ఏమి వస్తుంది? కొన్ని కోట్లు వసూళ్లు కనబడుతాయి, తీరా ఎఫ్.సి.ఐ. వారికి యిచ్చిన తరువాత సివిల్ సప్లయిస్‌కు యిచ్చిన తరువాత నెల రోజుల్లో దానిని రిటర్న్ తీసుకోమన్నారు, మళ్లీ తగ్గుతుంది, దీనివల్ల ప్రతి వర్తకుడు ఏమి చేస్తున్నాడంటే–ప్రొవిజనల్ ఎసెస్‌మెంటు చేసిన తరువాత రిఫండ్ యివ్వాలి, దానిని సి.టి.ఓ. చేస్తాడు, ఒక సి.టి.ఓ. 300 లు చేయాలి, అంటే ఒక నెలలో ఒక సి.టి.ఓ. మూడు వందల ఎసెస్‌మెంటు చేయగలుగుతాడా స్టేటు గవర్నమెంటుకు అమ్మింది, ఎఫ్.సి.ఐ. కి యిచ్చింది, డిడక్ట్ చేయవలసి వస్తుంది. వాడు కట్టిన పన్నులో. ఈ కంబర్సం ప్రొసీజరు వల్ల లంచగొండితనం పెరిగింది, రెండవది. ఎప్పుడైతే మన వద్ద డబ్బు నిలవ వున్నదో, వర్తకులది, దానిని రాబట్టడానికి ఫ్రీ సేల్స్‌లో అమ్ముతో వుంటారు, విథిన్ స్టేటులో, వడ్డీ మీద వడ్డీ వడ్డించి, తినేవారి రేటు పెంచడానికి యీ సిస్టం వుపయోగపడుతుంది. అందుకని, స్టేటు గవర్నమెంటువారికి అమ్మినా. ఎఫ్.సి.ఐ. కి అమ్మినా మొత్తం అంతావారి వద్ద అయిన వసూలు చేయాలి. రేటు వేసి ఎఫ్.సి.ఐ.కి సివిల్ సప్లయిస్‌కు కలిపి అమ్ముతారు– లేకపోతే మిల్లర్లు పబ్లిక్ మార్కెటులో, స్టేటులో గాని అమ్మితే, దానినిబట్టి అయినా వసూలు చేయాలి, ఆ రకంగా సెపరేట్ చేయకపోతే కంబర్సం ప్రొసీజరు

8.50.a.m.

వల్ల, ధరలు పెరుగుతాయి. అందువల్ల, ధరలు పెరగకుండా వుండాలంటే. కన్సీల్ మెంటు లేకుండా వుండాలంటే డిపార్టుమెంటులో కరప్షన్ పోవాలంటే, ఒక సి.టి.ఓ. 200 ఎసెస్‌మెంట్సు చేయలేడు, తొందరగా చేయించాలన్నప్పుడు, సరిగా చూడకుండా సంతకాలు పెట్టడముతో యింత డబ్బు అని నిర్ణయం చేస్తారు, డిపార్టుమెంటుకు అనుమానం వస్తుంది, అటువంటప్పుడు మొదట నిలవల మీద రెండు సార్లు పన్ను పడుతుంది తద్వారా ధరలు పెరుగుతున్నాయన్నప్పుడు ప్రభుత్వ దృష్టికి ఎందుకు తీసుకురాలేదు, రెండవది, మిల్లరు స్టేటులో గాని అమ్మితే దాని మీద వసూలు చేసుకోవడం, రాష్ట్ర ప్రభుత్వమువారు సివిల్ సప్లయిస్‌వద్ద ఎఫ్. సి.ఐ. వద్ద వసూలు చేసుకోవడం పెట్టుకోవాలి అలా గాకుండా అది కూడ మిల్లరు వద్ద వసూలు చేసి ఎసెస్‌మెంటు అయినా తరువాత అది డిడక్ట్ చేయమంటే చిక్కులు వస్తాయి గాబట్టి ఇవి అన్ని బాగా ఆలోచించి పరిష్కరిస్తే అదనంగా డబ్బు రావడానికి వీలుంటుంది. ధరలు పెరగకుండా వుంటాయి. మూడవది, డిపార్టుమెంటు మీద ప్రెషరు పడవలసిన అవసరం లేకుండా వుంటుంది, డిపార్టుమెంటులో వున్న వ్యక్తులను—అందరు గాదు, కొందరు—కరప్షన్‌కు దూరముగా వుంచడానికి వీలుంటుంది, యీ పాయింట్సును సిన్సియర్‌గా కన్సిడర్ చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూర్):—అధ్యక్షా, వేసే టాక్స్ వేస్తూ పోతే యీ టాక్స్ వల్ల కంజ్యూమరు బాధపడుతున్నాడా లేదా అనేది అర్థం చేసుకోవాలి, ప్రతి చిన్న విషయములో, ప్రత్యేకించి ఆహార ధాన్యాల విషయములో టాక్సెస్ పెంచుతూ పోతున్నారు, రూపాయకు నాలుగైదు పైసలు పెంచినా వర్తకులు దాని మీద రెట్టింపు ధర నిర్ణయించి, దాని మీద టాక్స్ విధించే పద్ధతి అమలులో పెడుతున్న విషయం తమకు తెలుసు. అలాంటప్పుడు టాక్స్ వేసేప్పుడు కాస్త ఆలోచించి వేయడం మంచిది, ఒక పైస వున్నదానిని నాలుగైదు పైసలు చేయడం విచారించవలసిన విషయం. మిత్రులు వంకా సత్యనారాయణగారు చెప్పినట్లు బయటకు పంపించే వస్తువుల మీద టాక్స్ హెచ్చించి తీసుకోవడములో అర్థం వుంది, మన వద్ద ఉత్పత్తి అయి యిక్కడ కంజ్యూమరు వాడే కమొడిటీస్ పైన యీ టాక్స్ వేయటం సమంజసం కాదని మనవి చేస్తూ భవిష్యత్తులో యింకా పెంచే ప్రయత్నం చేయకూడదని, యిప్పుడు వేసినవి వీలైనంతవరకు సవరించి తగ్గించే ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. వెంకటయ్య (కొడంగల్):— అధ్యక్షా, అమ్మకపు పన్ను చట్టములో మార్పులను ప్రభుత్వం తలపెట్టినప్పుడు తత్సంబంధమైనటువంటి వ్యక్తులతో ఒక కమిటీని వేసి ఆలోచన చేసి అది ఎవరికి యిబ్బందికరము గాని పద్ధతిలో తలపెడితే బాగుంటుంది. ఈ తీసుకువచ్చే మార్పుల గురించి దయచేసి ఒక్కొక్క సబ్జెక్టు గురించి వివరంగా చెబితే బాగుంటుంది, ఎందుకంటే వడ్లకు, బియ్యముకు రెండింటికి అమ్మకపు పన్ను వేశారు. వడ్లు వందకు చివరి కొనుగోలు

దశలో నాలుగు రూపాయలు అన్నారు, అలాగే బియ్యం మొదటి అమ్మకము దశలో నాలుగు రూపాయలు అన్నారు, ఇందులో కొనుగోలుదారుచేత కట్టించాలనే వుద్దేశము కనబడుతున్నది. దీనివల్ల బియ్యంపైన గాని వడ్లపైన గాని వంద రూపాయలపైన చూచినప్పుడు పది రూపాయల టాక్సు పడుతుంది, ప్రభుత్వం చెప్పే లెక్క 8 రూపాయలు అయినా మొదటి కొనుగోలు, మొదటి అమ్మకంపైన అన్ని వస్తువుల పైన చెల్లించడం జరుగుతుంది, ఉదాహరణకు పప్పు ధాన్యాలు, పెసలు మినుములకు ఒక రకంగా టాక్సు వేస్తున్నారు, గులాబి పప్పు కంది పప్పులకు ఒక రకంగా వేస్తున్నారు. ఒక దానికి మొదటి కొనుగోలు మీద ఒక దానికి మొదటి అమ్మకము మీద వేస్తున్నారు. దీనివల్ల చట్టము తెలియనటువంటి వ్యాపారస్తులు యిబ్బందులకు గురి కావడమేగాకుండా విపరీతమైన లంచగొండి తనానికి అస్కారం ఏర్పడుతుంది. ప్రభుత్వం రెండు రూపాయలు గాని నాలుగు రూపాయలు గాని వందకు అని పన్ను వేస్తే వ్యాపారస్తులు, ప్రజలు అర్థము చేసుకోడానికి వీలుంటుంది. తరువాత ప్రభుత్వం ఆదాయం కూడా పెరగడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వాధికారులే అర్థం చేసుకోలేని పరిస్థితులలో చట్టాలు తీసుకొని వస్తే సామాన్య రైతులకు కాని వ్యాపారస్తులకు కాని ఏవిధంగా తెలుస్తుంది? ఒక రైతు తను పండించిన ధాన్యంలో 10 బస్తాలు ఆడించి బియ్యం చేసి మార్కెట్‌కు తీసుకొని పోతే ఆ రైతు వ్యాపారస్తుడు అవుతాడు. అప్పుడు అతనికి ఈ చట్టం వర్తిస్తుంది. కనుక ఈ గందరగోళం లేకుండా ఒక సమగ్రమైన శాసనం తీసుకొని వచ్చి తద్వారా లంచగొండితనం లేకుండా, ప్రభుత్వానికి ఏవిధమైన నష్టం రాని పరిస్థితులలో చట్టాలు తెస్తే బాగుంటుందని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను. 9.00 a.m

శ్రీమతి జె. ఈశ్వ బాయి (యల్లారెడ్డి):— అధ్యక్షా, మన ప్రభుత్వం ఎప్పుడు టాక్సులు వేయడం గురించే ఆలోచిస్తు ఉంటుంది. ఈ సేల్సు టాక్సును పెంచడంవల్ల కన్‌జ్యూమర్ మీద భారం పడుతున్నదనేది ప్రభుత్వం ఆలోచించినట్లుగాలేదు. సేల్సుటాక్సు డిపార్టుమెంటులో పైనుంచి క్రిందివరకు కరప్షనే ఉంది. ప్రజలనుంచి టాక్సు వసూలు చేయడం ఆఫీసర్సు జేబులు నింపుకోవడం జరుగుతున్నది. ఈ విషయం గురించి అనేకసార్లు నేను చెబుతూనే వస్తున్నాను. అన్ని వస్తువుల ధరలు తగ్గించామని ఒక తట్టు చెబుతు మరొక తట్టు పన్నులు పెంచుకొంటూపోతున్నారు. మైదాతో రొట్టె తయారు చేస్తారు. ఇప్పుడు ఒక రొట్టె ఖరీదు 1-20 పైసలు ఉంది. వాటిని ఎక్కువగా పేషంట్లు తింటారు. మీరు వాటిమీద కూడా టాక్సు వేయడంవల్ల వారు వాటిని తినే అదృష్టం కూడా లేకుండా పోతున్నది. ఇప్పుడు బియ్యం పైన సేల్సు టాక్సు వసూలు చేస్తున్నారు, మిల్లర్సు పైన కూడా పెంచుతున్నారు. మీరు పరదేశాలకు పంపించేటటువంటి ఆహారధాన్యాల మీద ఈ టాక్సును వేయండి కాని ఇక్కడ వుండేటటువంటి ధాన్యాలమీద వేయవద్దని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. రంగారెడ్డి:—అధ్యక్షా, ప్రభుత్వానికి ఆదాయము వచ్చేటటువంటి వాటిలో సేల్సు టాక్సు ప్రధానమైనది. మనరిసోర్సెస్ పెంచుకునే విషయంలో— ఆదాయం న్యాయంగా ఎంత వస్తుందో అంతా రాబట్టుకొనడానికి ప్రభుత్వము తప్పకుండా ప్రయత్నం చేయవలసి ఉంటుంది. అలాగ చేసేప్పుడు ప్రభుత్వం రెండు విషయాలను దృష్టి లో పెట్టుకొంటుంది. ఇప్పుడు శ్రీ వంకా సత్యనారాయణగారు చెప్పినట్లు కట్టుకట్టుదిట్టమైన చర్యలు తీసుకొని మనకు రావలసినటువంటి పన్నులను రాబట్టుకొనడం ఒకటి ఉంది. దీనివల్ల ఆహారధాన్యాల దరలు పెరిగే పరిస్థితి లేకుండా తప్ప కుండా చూస్తూ ఉంటుంది. ఆ దృష్టితో గత వత్సరంనుంచి కొన్ని చర్యలు తీసుకొనడ జరిగింది. ఏ.పి జి.ఎస్.టి ఈ వస్తువులపైన పెంచకపోయినా ప్రభుత్వము తీసుకున్నటువంటి చర్యలవల్ల, ఉన్నటువంటి లీకేజిని ప్లగ్ చేయడంవల్ల అదనంగా 14 నుంచి 15 శాతము వరకు ఆదాయం రావడం జరిగింది. ఫుడ్ గ్రెయిన్సుకు సంబంధించినంతవరకు మెయిజ్ అండ్ పీట్ మీద తప్పించి మిగతా ఏ వస్తువుమీద పెంచడం అనేది లేదు. అందుచేత దీనివల్ల భారం అవుతుందని అనుకోవలసిన అవసరం లేదు. శ్రీ వంకా సత్యనారాయణగారు అనేక సూచనలు చేశారు. అలాగే శ్రీ ఎస్. వెంకటయ్యగారు చేసారు. వాటిగురించి సేల్సు టాక్సు రూల్సులో నిర్దిష్టంగా ఉన్నాయి. వాటివల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని, కరప్షను పెరిగేదానికి అవకాశం ఉందని అన్నారు. స్టేట్ లో సేల్సుటాక్సు అడ్వయిజరీ కమిటీలు ఉన్నాయి. వాటిలో లెజిస్లేటర్సు ఉన్నారు, ఇంకా ఇతర ప్రతినిధులు ఉన్నారు. వారి సలహాలు తీసుకొని తగు సవరణలు చేసుకోవలసి ఉంటే బోర్డుకు ఇనస్ట్రక్షన్సు ఇవ్వడం జరుగుతున్నది. జోనల్ అడ్వయిజరీ కమిటీలు—3 జోన్లుగా చేసి అడ్వయిజరీ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. అప్పుడే థర్డ్ జోన్ సమావేశాలు హైదరాబాద్‌లో జరపడం జరిగింది. కాబట్టి వాటిని అమలు జరుపడంలో వ్యాపారస్థులకు ఏమైనా కష్టం ఉంటే వాటిని తొలగించే దానికి ఎప్పటికప్పుడు ప్రయత్నం జరుగుతున్నదని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. ఇప్పుడు కూడా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో చర్చలు జరుపుతున్నాము. అలాగే మన సివిల్ సప్లయిస్ కార్పొరేషనుతో కూడా చర్చలు జరుపుతున్నాము. వారితో చర్చలు జరిపి ఈ ట్రేడ్‌లో ఇబ్బందులుంటే వాటిని తొలగింగడానికి ప్రయత్నం జరుగు తున్నది. భవిష్యత్తులో అటువంటివి ఏమి వచ్చినా ఆ కార్యక్రమం నిర్వహిస్తామని మనవి చేస్తున్నాను. ఇప్పుడు పప్పు ధాన్యాలు ఉన్నాయి. వాటికి ఆర్డినెన్సుకు పూర్వం అమ్మకం పన్ను ఏవిధంగా ఉండేదో చెబుతాను. పెసలు, మినుములు మినహా మిగిలిన పప్పు ధాన్యాలపైన మొదటి అమ్మకము దశలో రూపాయికి 3 పైసల పన్ను ఉండేది. ఎ.పి.జి.ఎస్.టి క్రింద టాక్సు చెల్లించ బడిన పల్సెస్ నుంచి తయారు చేయబడిన డాల్సుకు రూపాయికి ఒక పైస టాక్సు ఉండేది. అలాగ కాకపోతే 4 పైసలు ఉండేది. పెసలు, మినుములు పైనమొదటి కొనుగోలు దశలో రూపాయికి 3 పైసలు ఉండేది. ఈ అమెండుమెంటు

వల్ల పప్పు ధాన్యాలు, పల్సెస్, పాల్సు పప్పు నిమిత్తం ఒకే సరుకుగా పరిగణించ బడ్డాయి. అందుకే ఈ అమెండుమెంటును యిక్కడ తీసుకొని రావడం జరిగింది. పప్పు ధాన్యాలమీద టాక్సు రేటు 3% ఉంటే లాస్ చాలా హెచ్చుగా ఉంటుంది. దానిని భర్తీ చేయడానికి పల్సెస్‌మీద 3 నుంచి 4%కు పెంచడం జరిగింది. పాయింటు అఫ్ లెవ్విలో మార్పు లేదు. మనకు వచ్చే నష్టాల్ని భర్తీ చేయడానికి ఒకదాని నుంచి ఇంకొక దానికి మార్పు చేశాను. మొత్తం విలువలో దాని దర పెరుగుతుందనే పరిస్థితి ఏమి లేదు. అట్లాగే వీట్‌కు సంబంధించి ఒక శాతం ఎక్కువ చేశాము. గోధమలు ఇతర రాష్ట్రాలనుంచి దిగుమతి అవుతు న్నాయి. మన రాష్ట్రంలో ఎక్కువ పంట లేదు. కాబట్టి మొదటి కొనుగోలు దశలో మార్పు లేదు. కొంత నష్టాన్ని భర్తీ చేయడానికి 3% నుంచి 4% కు పెంచాము. దానినను సరించి గోధుమనుంచి వచ్చే మైదా పిండినైనా ఇప్పుడున్నటు వంటి 4%నుంచి 5%కు పెంచబడింది. ఈ విధంగా మార్పులు చేయడం జరిగింది. అంతకంటె ఎక్కువ ఏమి చేయలేదు. ఫుడ్ గ్రెయిన్సుయొక్క ధరలు పెరగ కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొనడం జరుగుతుంది.

శ్రీ వంకా సత్యనారాయణ:—అధ్యక్షా, నేను ఒక సూచన చేశాను. ఈ ప్రొసీజరు వల్ల రేట్లు పెరగడానికి ఎక్కువ అవకాశం ఉంది. ఫుడ్ కార్పొ రేషనువారు, సివిల్ సప్లయిస్ కార్పొరేషనువారు సరిగా డబ్బు ఇవ్వడం లేదనేది మన ఎక్స్‌పీరియన్సును బట్టి తెలుస్తున్నది. ఎగగొట్టి వేస్తున్నారు. టాక్సేషను సేల్సులో శ్రీ రంగారెడ్డిగారు చాలా మేధావులు. అందుచేత ఒక్క పైస టాక్సు పెంచడంవల్ల ఎన్ని కోట్ల రూపాయల ఆదాయం పెరుగు తుందో మంత్రిగారు చెప్పాలి. ఈ పన్నువల్ల షావుకార్లు రేట్లు పెంచుతారు. దానితో రేట్లు పెరగడానికి అవకాశం ఉంది. పన్ను వేసేప్పుడు పకడ్‌బందీగా వేయాలి. మొత్తం 4 పైసలు చొప్పున ఒకే చోట వేయండి. మిల్లర్ మీద వేయండి. రిఫండు రావలసి ఉంటే మిల్లరుఫుడ్ కార్పొరేషనునుంచి తెచ్చుకుంటాడు. లేకపోతే ధాన్యంమీద వేయండి. దాని వల్ల కంబర్‌సమ్ ప్రొసీజరు తగ్గుతుంది. కాబట్టి ఒక పాయింటుమీద టాక్సు వేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఆర్డినెన్సు వచ్చేప్పటికి రైస్‌మీద, పాడీమీద టాక్సు పే చేయడం జరిగింది. ఈ ఆర్డినెన్సు వచ్చిన తరువాత మళ్ళీ అదనంగా 4 పైసలు వేసారు. అది కంస్యూమర్ మీద పడిపోతుంది. అందుచేత ఆవిష యంలో కూడా మంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీ సి. వి. కె. రావు:—అధ్యక్షా, ఇది చాలా తొందర తొందరగాతీసుకొని వచ్చిన వ్యవహారం. డిపార్టుమెంటు లెవెల్‌లో డ్రాఫ్టు చేసినవారికి ఆ ఒరిజినల్ ప్రొవిజన్సు తెలిసి ఉంటే తెలిసీ వుండవచ్చు. వాటి వివరణ ఏమీ ఇందులో లేనే లేదు. అంతకుముందు వున్నటువంటి సేల్సు టాక్సు ఏమిటి? ఆ వివరాలు లేవు. నష్టం వచ్చిందని ముందు చెప్పారు. వచ్చేటటువంటి నష్టాన్ని భర్తీ చేయడానికి ఈ శాసనాన్ని తీసుకొని వచ్చామని, తరువాత మంత్రిగారు చెప్పారు. 9.10 a.m.

ఆరెండింటికీ కాంట్రాడిక్షన్ వుంది. ఈ నష్టాన్ని భర్తీ చేయడానికి తీసుకొని వచ్చాము అంటే ఎంత నష్టం వచ్చింది, ఎంతవరకు భర్తీ అయిందో చెప్పాలి. ఇది తీసుకొని రావడంవల్ల సంపూర్ణంగా భర్తీ అయిందా? ఈ సేల్సు టాక్సు వాస్తవంగా వసూలు అయ్యేది, ఎగవేసేది కూడా, ఈ టాక్సు వేయడంవల్ల ఎంత వస్తుంది అనే వివరాలు చెబితే బాగుంటుంది. కనీసం ఇంత డబ్బు వస్తుందని చెప్పాలికదా. సెంట్రల్ యాక్టు ఇతర రాష్ట్రాలకు కూడా వర్తిస్తుంది. అక్కడ వారు ఏమి చర్యలు తీసుకున్నరు? ఆ వివరాలు చెప్పాలి.

శ్రీ పి. రంగారెడ్డి:—అధ్యక్షా, శ్రీ వంకా సత్యనారాయణగారు చెప్పి నటువంటి విషయాన్ని నేను ఇంతకుముందే మనవిచేసాను. దానిని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో క్లారిఫికేషన్సు ఇస్యూ చేయడం, అట్లాగే ఫుడ్ కార్పొ రేషనుతో డిస్కస్ చేయడం జరుగుతున్నాయి. కనుక వారు ఇచ్చే రిబేట్సు విషయంలో కష్టాలు లేకుండా పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాము. శ్రీ సి. వి. కె. రావుగారు చెప్పినటువంటిది కమ్యూనికేషన్ ఫర్ ది ఆంధ్ర ప్రదేశ్ థర్డ్ అమెండుమెంటు బిల్ అని చెప్పి వారికి సర్క్యులేట్ చేసాము. దానిలో క్లియర్‌గా వుంది. ఎక్కడ ఏమార్పు తీసుకొని వచ్చామో వుంది. టోటల్ లాస్ ఎక్కువగా ఉంటుందని మనవి చేశాను. ఒక ట్రేడ్‌కు సంబంధించి స్పష్టంగా ఇన్ని రూపాయలు, ఇన్ని పావలాలు అని చెప్పడం కష్టం. వీటివల్ల వచ్చేటటు వంటి నష్టం దాదాపు 7, 8 కోట్ల రూపాయలవరకు వుంటుంది. ఇప్పుడు ఈ మార్పువల్ల దానిని పెద్దగా పూడ్చే పరిస్థితి లేదు. కొద్దిగా దానిని పూడ్చే పరిస్థితి కలుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి (గురజాల):—రూపాయలు, పావలలో చెప్పడంకష్టం అంటున్నారు. ఇంత టాక్సు పెంచితే ఇంత ఆదాయం వస్తుందనే వివరాలు లేకుండా ఎలాగ వేస్తారు?

శ్రీ పి. రంగారెడ్డి:—7, 8 కోట్ల రూపాయలు నష్టం వస్తుంది. ఈమార్పు వల్ల 1, 2 కోట్ల రూపాయలు పూడితే పూడవచ్చు. ఉదాహరణకు వేరుశనగ పంట బాగా పండితే ఎక్కువ ఆదాయం రావచ్చు. ఆ పంట పోతే తగ్గవచ్చు. దీనివల్ల ఫుడ్ గ్రెయిన్సుయొక్క ప్రయిసెస్ పెరుగుతాయనే భయము, ఆందోళన వుండవలసిన అవసరం లేదు. అది ప్రభుత్వం చూస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరిబాయి:—మెయిజ్ అండ్ వీట్‌పైన వేసిన ఒక పైసా టాక్సును కూడా తీసివేస్తే బాగుంటుంది.

Mr. Speaker:—The question is:-

"That this House disapproves the Ordinance called the Andhra Pradesh General Sales Tax (Second Amendment) Ordinance, 1976 premulgated by the Governor on 8th September, 1976".

The motion was negatived.

Mr. Speaker:—The question is:

"That the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill 1976 be taken into consideration".

The motion was adopted and the Bill was considered.

Sri C.V.K. Rao:—Sir, I beg to move:

"wherever in the Bill tax is proposed from 2 paise and above in the Rupee. reduce that by one paise."

Mr.Speaker:- Motion moved.
The question is:

"wherever in the Bill Tax is proposed from 2 paise and above in the Rupee, reduce that by one paise".

The motion was negatived. 9.20 a.m.

Mr. Speaker:—The question is:

"Clause 2 to 5 do stand part of the Bill".

The motion was adopted and Clauses 2 to 5 were added to the Bill.

Mr.Speaker:—The question is:

"Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

The motion was adopted. Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri P.Ranga Reddy:—Sir, I beg to move:

"The Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1976 be passed".

Mr. Speaker:—Motion moved.

The question is:

"The Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1976 be passed."

The motion was adopted and the Bill was passed.

## STATUTORY RESOLUTION

### Disapproving the Andhra Pradesh Entertainments Tax (Second Amendment) Ordinance, 1976.

Sri C.V.K. Rao:—Sir, I beg to move:

"That this House disapproves the Ordinance called the

Andhra Pradesh Entertainments Tax (Second Amendment) Ordinance, 1976 promulgated by the Governor on 3rd October, 1976."

Mr. Speaker:—Motion moved.

## GOVERNMENT BILL

### The Andhra Pradesh Entertainments Tax (Second Amendment) Bill, 1976.

Sri P. Ranga Reddy:—Sir, I beg to move:-

"That the Andhra Pradesh Entertainments Tax (Second Amendment) Bill, 1976 be taken into consideration".

Mr. Speaker:—Motion moved.

Sri C.V.K. Rao:—Sir, I object again to the manner in which the Ordinance is promulgated. On a principle of democratic practice, I take very serious objection to this. The Government, it seems, have adopted a dictotorial attitude. It is a sane method in which it is done. There is no need for a Legislature. Only a legislature has to legislate. But here by doing in this way, there will be many implications involved in it. I hope the Government would honour the people's representatives. Whenever we have got any legislation to be passed. It should first come before the house and then get it passed. This is the decent democratic practice. Do you think, if it is delayed, some harm would have been done to the country and the interests of the people would be effected? What is the harm to the people, had the Governor not promulgated this ordinadce? What is the loss even to the State Government if this ordinance is not promulgated? There are no grounds to justfying your action. The Government speaks that you are supreme, all powerful but they need not take into account an elected legislature. It is just a rubber stamp business. If that is so, the issue is a very serious matter and it cannot be tolerated. The Andhra Pradesh Eentertainments Tax (Second Amendment) Ordinance 1976 was promulgated on 3rd October, 1976. This is September. During this period, has the Government Managed to get any entertainment tax by this ordinance, I do not think so. Therefore the tactical methods should be stopped.

The principles of taxation, is very funny. They have adopted two methods. (1) For the levy and payment of entertainments tax in the local areas with a population not exceeding 25,000 at certain percentages ranging from 13 percent to 14½ percent on the gross collection

capacity per show and (2) also to pro ide that in lieu of the tax payable as aforesaid, the propietor of any entertainment may, at his option, enter into an agreement with the prescribed authority to compound the Tax payable for any year for a fixed term at certain percentages ranging from eight to twelve. The tax system is a funny one. I have not come across such a system of taxation. If such a situation is there, you would have consulted any text book on principles of taxation which would have guided you propeaiy. You as taxing authority, have to discuss the mature to arrive at an amount that has to be collected from the tax payer. Even if the levy of the tax is not agreeable to the tax payer, you are asking your officials enter into an agreement. It is very funny state of affairs Therefore, I have suggtsted an amendment. The tax payer should not be involved in that unknown factor and let matters be discussed by your taxing authorities with the tax-payers and then arrive at a rational amount that has to be collected.

I hope the Minister would be nice enough to see the point which I have driven in his mind.

శ్రీ పి. రంగారెడ్డి:—అధ్యక్షా మనము యీ సవరణలు ఎందుకు తీసుకు వచ్చామో ఆబ్జక్టివ్స్ అండ్ రీజన్సులో చెప్పడము జరిగింది. ఇందులో ముఖ్యము యినటువంటి విషయము 25,000 అంతకు లోపుగా ఎక్కడెక్కడయితే థియేటర్సు ఉన్నవో వాటికి మాత్రమే వర్తింపచేయడమనేది ప్రధానమయిన విషయము. అంటే చిన్న చిన్న పట్టణాలలో అంతకంటే తక్కువగా జనాభా ఉన్నచోట ఎక్కువ టూరింగు టాకీసులు ఉన్నటువంటి చోట అక్కడ రావలసినటువంటి వినోదపు పన్ను రావడము లేదు అనేది స్పష్టముగా తెలుస్తున్నది. కాబట్టి ఆ పన్నును రాబట్టడానికి గాను సిబ్బందిని పెంచి వసూలు చేయడానికి ప్రయత్నించినా 25,000 జనాభా పైన ఉన్నటువంటి 50 వేల జనాభా దామాషాను పెరిగినా ఆ పెరిగిన ప్రకారము ఆ థియేటర్సులో వసూలు అయ్యే వినోదపు పన్ను పెరగలేదు. ఎక్కడో మారుమూలలో ఈ టూరింగు టాకీసులు ఉన్నవి. ఈ టాకీసులు సాధిస్తున్న టాక్సు ఎవేజన్‌ను అరికట్టడము చాలా కష్టముగా ఉంది. ఇట్లా టాక్సు ఎవేజన్ చేస్తున్నవారు అన్ని రకాల వారు ఉన్నారు. మన సిబ్బంది విషయంలో కూడా అందరూ సత్యహారిశ్చంద్రులని చెప్పలేము. కాబట్టి యీ టాక్సు ఎవేజన్ వల్ల పోగొట్టుకుంటున్న డబ్బు నష్టమును భర్తీ చేసుకోవడమే ప్రభుత్వ ఆశయము. 25,000 జనాభా గల పట్టణాలలో గల థియేటర్సు ఎసోసియేషన్ వారు అందరూ కూడా తమకు ఏదో హారాస్‌మెంట్ జరుగుతోంది అని అట్లా తమను హారాస్‌మెంటు చేయడము కంటే ఏదో ఒక విధానము ప్రకారము అంగీకారము కుదుర్చుకోవడము మంచిదని వారు చెప్పినవ మూలముగా ఈ సవరణలను తీసుకురావడము జరిగింది. ఆ పద్ధతిని ఈ స్లాబ్ సిస్టం నిర్ణయించడం జరిగింది. ఇదివరకు రాకుండా 9.30 a.m.

ఎంత పోతున్నదనే విషయంపై స్థూలంగా ఒక ఎసెస్మెంటు చేశాము. ఆ ఎసెస్మెంటు ప్రకారం మనకు రావలసింది పోకుండా చూడడం జరుగుతోంది. 25 వేల లోపల వున్న థియేటర్ల నుంచి ఇదివరకు సంవత్సరానికి వస్తున్న దానికంటే మరొక 40 లక్షలు అదనంగా వినోదపు పన్ను లభిస్తుంది. టూరింగ్ టాకీసునుంచి సెమీ పర్మనెంటు థియేటర్ల నుంచి ఇది లభిస్తుంది. తప్పకుండా లభిస్తుందని ఎట్లా చెప్పగలుగుతున్నారని మీరు అడగవచ్చును. ఇందులో ఉండే స్లాబ్ సిస్టం ప్రకారం తప్పనిసరిగా ఎగ్రిమెంటుకు వస్తారు. ఇందులో మనం చెప్పిన పర్సంటేజి ప్రకారం వారు ఒప్పుకున్నప్పుడు మొత్తం థియేటర్లలో గ్రాస్ కలెక్షన్ ఎంత, రోజుకు ఎన్ని ఆటలు వేయాలి ఇవన్నీ ఉన్నాయి. గత సంవత్సరంలో వేసిన ఆటలు లెక్క తీసుకొని ఎంత శాతం పెరుగుతుందో తీసుకొని వారి అంగీకారంతో అందులో పర్సంటేజి నిర్ణయించడం జరిగింది. నాకున్న లెక్కల ప్రకారం 80 శాతం థియేటర్ల వారు స్లాబ్ సిస్టంకు ఎగ్రిమెంటు అయినారు. వారు ఇప్పటికె అప్టు అయినారు స్లాబ్ సిస్టంకు. మిగతా 20 శాతం వారు కొన్ని ఇబ్బందులు చెబుతున్నారు. తప్పనిసరిగా ఎన్ని ఆటలు వేస్తామనేది ఎగ్రిమెంటు చేసుకోవడం జరుగుతుంది. వేసే ఆటలను బట్టి ఇంత ఆదాయం వస్తుందని చెప్పగలుగుతాము. దీనిని బట్టి చూసినప్పుడు 40 లక్షలు పైగా అదనంగా ఆదాయం వస్తుంది. ఇవి 90 శాతం గ్రామీణ ప్రాంతాలలో ఉన్నాయి కనుక ఎక్కువగా పంచాయతీలకు కొద్దిగా మునిసిపాలిటీలకు చెందే ఆదాయం ఇది. మనకు ఇదివరకు రాకుండా పోతున్న ఈ ఆదాయాన్ని అదనంగా వచ్చేటట్లు దీనిని తీసుకురావడం జరిగింది. వారికి ఇబ్బంది కలిగించాలని కాదు. ఎగ్జిబిటర్ల ఎసోసియేషను వారిని సంప్రదించి వారి సమ్మతితోనే దీనిని తీసుకురావడం జరిగింది. ఈ ఆర్డినెన్సును అక్టోబరు 4 వ తేదీన ప్రమల్గేటు చేస్తే ఇప్పటికి 80 శాతం ఎగ్రిమెంటు అయినారు. మిగతా వారు కొన్ని ఇబ్బందుల వల్ల ఇంకా చేరకపోయినా భవిష్యత్తులో వారు కూడా వస్తారు ఉభయులకు ఉన్న యిబ్బందులు తొలగించడానికి మనకు ఎక్కువ ఆదాయం రావడానికి దీనివల్ల సాధ్యమవుతుంది. వీరిపై పర్యవేక్షణ చేసేవారికి 25 శాతం పైన ఉన్న వాటిపై ఉపయోగించి వారినుంచి ఇంకా ఎక్కువ ఆదాయం రాబట్టడానికి వీలవుతుంది. అన్ని విధాల మనకు ఉపయోగకరం కనుక ఈ విధంగా దీనిని తీసుకు రావడం జరిగింది.

శ్రీ సి. వి కె. రావు:—ఆఫ్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్ మంత్రి గారు ఇచ్చిన ఫైనాన్షియల్ మెమొరాండాలో 11 లక్షలు ఆదాయం వస్తుందని చెప్పారు తప్ప ఖర్చు విషయమై ఏమీ చెప్పలేదు. ఇపుడు తమ వివరణలో 40 లక్షల రూపాయలు వస్తుందని చెప్పారు. ఈ రకంగా రెండు రకాల ఫిగర్స్ ఆదాయంగా మాకు చెప్పారు. ఇది సభ వారిని చిన్న చూపు చూడడం. తమ దృష్టికి మన ప్రొసీజరు సంబంధించి రూలు 93 ని తీసుకువస్తాను "Every Bill involving expenditure shall be accompained by a financial morandmeum which shall invite particular attention to the clauses involviug expenditnre and shall also give an estimate of the recurring and non-recurring expenditure involved in case the Bill is passed into law,

దాని ప్రకారం ఫైనాన్షియల్ మెమొరాండాలో ఆదాయం గురించి చెప్పవచ్చును కాని అందుకయ్యే ఖర్చు కూడా తప్పకుండా చెప్పవలసి ఉంది. దీనిక్రింద రికరింగు నాన్ రికరింగ్ ఎంత అవుతుందో చెప్పాలి. అందువల్ల మంత్రి గారిని ఈ బిల్లును ఉపసంహరించుకుని సరైన ఫిగర్స్‌తో ఫైనాన్షియల్ మెమొరాండాను ఇచ్చి తిరిగి సభ ముందుకు తేవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. రంగారెడ్డి:—దీని క్రింద ఏమి ఖర్చు కాదు. ఏమైనా తగ్గితే తగ్గ వచ్చును కూడా.

శ్రీ సి. వి. కె. రావు: అదనంగా స్టాఫ్ వేస్తారు కదా. దానికి ఖర్చు అవుతుంది కదా. ఫైనాన్షియల్ మెమొరాండా అంటే వారికి తెలియకపోయి ఉండాలి కదా మమ్మల్ని లోకువ కట్టి ఉండాలి. ఖర్చు లేదని ఇప్పుడు తప్పుకో దానికి చూస్తున్నారు. ఇది చాలా సీరియస్ ఇంప్లికేషన్ ఉన్న విషయం. ఒక్క పైసా దీనిక్రింద ఖర్చు ఐనప్పటికి కంటెంప్టు ఆఫ్ ది హౌస్‌క్రింద వస్తుంది. మంత్రి గారు కొంత టైం తీసుకుని ఐనా సరైనా ఫిగర్స్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. రంగారెడ్డి:—నేను చెప్పిన మాటను గౌరవ సభ్యులు అర్థమే చేసు కోము అని చెప్పడం నా దురదృష్టం అనుకుంటాను. అదనంగా ఖర్చు ఒక్క పైస కూడా దీనిక్రింద ఉండదని మరల చెబుతున్నాను.

Sri C. V. K. Rao:—I have already raised the point, Sir. మంత్రి గారు సరిగా అర్థం చేసుకుంటున్నట్టు లేదు. Why is financial memorandom submitted They submitted the financial memorandum. What is the purport of it If there is no expenditure, no financial memorandum need be submitted. They are forgetting the provisions. I will pass on this book, to the hon. Finance Minister. Let him study it. Kindly give some time to the Finance Minister, so that he may think over, if there is expenditure involved or not.

శ్రీ పి. రంగారెడ్డి:—అధ్యక్షా, నేను చెప్పాను. దీనిని వసూలు చేయ డంలో అదనంగా ఏమీ ఖర్చు లేదు. 11 లక్షలు అదనపు ఆదాయం అని చూపించి మరల నా జవాబులో 40 లక్షలు పైగా ఆదాయం వస్తుంది అని నేను చెప్పాను అనే ఒక పాయింటు వారు రైజు చేసినారు. ఇది వరకు షో టాక్సు అనేది ఉండేది. 25 వేల జనాభాకు లోపుగా ఉన్న చోట ఉన్న థియేటర్‌లో ఒక షో వేసినట్లయితే షో టాక్సుగా షో కి రెండు రూపాయలు చెల్లించి వలసి ఉండేది ఇదివరకు. ఇప్పుడు ఆ షోటాక్సు కూడా ఇందులోనే వస్తుంది. ఇది వరకు అట్లా వచ్చే షో టాక్సు పంచాయతీలకు ఇచ్చే 90 శాతములో చేరి ఉండలేదు. అది ప్రభుత్వానికి చెందుతూ ఉన్నది. ఇప్పుడు ఇది కూడా అందులో చేర్చ బడుతుంది. ఇందులో చేర్చ బడడం వల్ల ఆ మొత్తము కూడా 90 శాతము పంచాయతీలకు ఎపోర్షన్ చేసేదానికి అవుతుంది. కనుక 11 లక్షలు వారికి అదనంగా ఇవ్వడం జరుగుతుంది అనే మాట ఇందులో ఉన్నది. ఆదాయమే సంవత్సరానికి రు 11 లక్షలు వస్తుంది. 9-40 a.m.

అన్న మాట కాదు. లక్షలు కాదు. 50 లక్షల కు పైగా ఆదాయం వస్తుంది. కాని ఇదివరకు ప్రభుత్వానికే చెందుతూ ఉన్న షో టాక్సు ఇందులో కలిసి 90 శాతము పంచాయతీలకు ఇవ్వడం జరుగుతుంది కనుక దీని ప్రకారం కూడా 11 లక్షలు పంచాయతీలకు ఇవ్వడం జరుగుతుంది.

Mr Speaker :- The point raised by Mr. C.V.K. Rao is with reference to Rule No. 93, which says;

"Every Bill involving expenditure shall be accompanied by a financial memorandum which shall invite particular attention to the clauses involving expenditure and shall also give an estimate of the recurring and non-recurring expenditure involved in case the Bill is passed into law." I do not think in this Financial Memorandum

శ్రీ జె. వెంగళరావు:— ఇప్పుడు దీ ట్లో అదనపు ఖర్చు ఏమీ లేదు కనుక చూపించ లేదు.

Mr. Speaker:- You must make th t statement.

(శ్రీ) జె. వెంగళరావు:—అక్కడ ఎక్స్పెండిచర్ ఉంది అని చెప్పలేదు కనుక అదే అర్థము వస్తుంది. No extra expenditure is involved in this case.

Mr. Speaker:—The statement that 'No extra expedniture is involved "is not there. The fact that you give a financial memorandum means that you must make a statement that there is no expenditure and you can say that there is no financial memorand m giv n because there is no expenditure. I am not able to und r tnd, nless the Minister is able to expla n.

(శ్రీ) పి. రంగారెడ్డి: అధ్యక్షా, మీరు చెప్పింది వాస్తవమే. ఖర్చు వల్ల ప్రభుత్వానికి డబ్బు పోతున్నది లేదు ఇదివరకు షో టాక్సుకి వచ్చిన రెండు రూపాయలు ప్రభుత్వానికి ఉంటున్నది. ఇప్పుడు ఈ షో టాక్సు కూడా అందులో చేర్చి దాంట్లో 99 శాతము వారికి ఇస్తున్నాము. కనుక 11 లక్షలు అదనంగా వారికి ఇవ్వడం జరుగుతున్నది. అది మీరు ఖర్చు క్రింద తీసుకుంటే ప్రభుత్వ ధనం పోతోంది అన్న దాని క్రింద తీసుకుంటే అది కరెక్టు విషయం. దీనిని సుస్పష్టం చేసే దానికే ఈ ఫైనాన్షియల్ మెమోరాండం ఈ బిల్లుకి చేర్చడం జరిగింది. కాని ప్రభుత్వానికి అదనపు ఖర్చు అయ్యే మాట లేదని మనవి చేస్తున్నాను.

Mr. Speaker:—You are making an oral statement But in your financial memorandum it is not there. Please read the financial memorandum.

Sri P. Ranga Reddy:—It reads like this:—"According to clause (iii) of section 4-A of the Act, a tax at the rate of rupees two for every show shall be levied on entertainments held in the jurisdiction of a

local authority whose population does not exceed 25,000 and touring cinemas in all places. The entire revenue derived under this section is being retained by Government and not apportioned under section 13 of the Act. This clause is being deleted and the element of this tax has been taken into account while fixing rates under new section 4-C and determining the fixed sum under new section 5. Thus, this amount derived will also be apportioned under section 13 follows:

(i) Three percent to the State Government;

(ii.) Ninety percent to the local authorities;

(iii.) Seven percent for the purpose of promoting the cinematographic films and arts.

The additional amount, that will be apportioned, is estimated at Rs. 11 lakhs per annum." దీనికొరకు ఈ ఫైనాన్షియల్ మెమోరాండం ఇక్కడ చేర్చడం జరిగింది. కాని అదనం అయిన ఖర్చు వల్ల ఈ టాక్సు కలెక్టు చేసేదానికి ఇంకా ఎక్కువ ఖర్చు పెట్టే ప్రశ్న ఇందులో లేదు.

Mr. Speaker:—That part of the statement is not there.

శ్రీ జె. వెంగళరావు: టెక్నికల్‌గా ఇప్పుడు రు. 11 లక్షలు ఖర్చు కనుక గవర్నమెంటు నుంచి పంచాయతీకి చూపించారు కనుక మెమోలో ఇది కోట్ చేయడం జరిగింది. ఎక్స్‌ట్రా ఎక్స్‌పెండిచర్ లేదు. రు. 11 లక్షలు కూడా వాళ్లకు ఇస్తున్నాము కనుక ఎక్స్‌పెండిచర్ క్రింద చూపించారు.

మిస్టర్ స్పీకర్:—మీరు చెప్పింది ఇప్పుడు అర్థము అవుతోంది. మెమోరాండంలో ఏ రకంగా వుండవలె ? That is, according to the rule, I think you have not satisfied the requirement of the rule by making a statement that by virtue of these things neither there is recurring expenditure or any other expenditure.

Sri P. Ranga Reddy:—I will take note of your direction.

Mr. Speaker:—The rule says: " .. an estimate of the recurring and non-recurring expenditure involved in case the Bill is passed into law."

Sri A. Sreeramulu:—You have made a very correct observation, Sir, because in the financial memorandum the recurring and non-recurring expenditure should be mentioned. If there is no expenditure, one sentence can be written that there is no expenditure involved in this Bill. That particular compliance of this rule is not there. So, we suggest that the cosideration of the Bill be postponed, until the technical point is fulfilled.

శ్రీ జె. వెంగళరావు :—బడ్జెట్‌లో రు. 11 లక్షలు ఎక్స్‌పెండిచర్ క్రింద వస్తుంది. పంచాయతీకి ఇచ్చేస్తున్నాము కనుక 11 లక్షలు ఎక్స్‌పెండిచర్ క్రింద వస్తుంది. అందుకోసం దీనిని ఎక్స్‌పెండిచర్‌లో సూచించడం జరిగింది.

Sri C.V.K. Rao:—It cannot be argued both ways.

Sri A. Sreeramulu ;—It is a meticulous and far-fetched interpretation given that Rs. 11 lakhs are the expenditure. I would say that it should be related to the particular clause in the Bill. What is the clause in the Bill? It is better and more gentlemanly on the part of the Treasury Benches to accept the particular thing. After all, to error is human. Let us not be dogmatic.

శ్రీ జె. వెంగళరావు:—మేము ఇట్లాంటి వాటిని ప్రిస్టేజి క్రింద తీసుకోము. మా దగ్గర వున్న గొప్పదనం అదే. తప్పంటే తప్పు వుందని ఒప్పకుంటాము. మొండి తనంగా వాదించే అలవాటు మాకు లేదు.

శ్రీ ఏ. శ్రీరాములు :—అందుకనే మేము అడుగుతున్నాము. మీకు మొండితనంగా వాదించే అలవాటు లేదు కాబట్టి హుందా తనము వుంది కాబట్టి, ఏదో చిన్న చిన్న పొరబాట్లు జరుగుతూ వుంటాయి. రూల్స్ చూడకుండా జరగవచ్చు లేక పోతే ఎవరో ఆఫీసర్స్ వ్రాసి పెట్టి ఉంటే మీకు బిల్లు ప్రవేశపెట్టి ఉండవచ్చు. దానికి మేము ఏమీ అనడం లేదు. హుందాతనం చూపించండి. ఎందుకు అనవసరంగా దీనిని పట్టుకు పీకులాడటం. హుందాతనంగా చిన్న పొరబాటు జరిగింది అంటే వదిలి పోతుంది. ఆ పొరబాటు రెక్టిఫై చేసుకొని నో ఎడిషనల్ ఎక్స్‌పెండిచర్ ఈజ్ ఇన్వాల్వ్‌డ్ ఆన్ ఎకౌంట్ ఆఫ్ దిస్ బిల్ అని ఒకటి సర్క్యులేట్ చేస్తే సరిపోతుంది.

Mr. Speaker :—I think so. There is some error, I think.

Sri A. Sreeramulu :—I am sure the hon. Chief Minister will rise to the occasion. It will be magnanimous on the part of the Government to accept the mistake.

శ్రీ జె. వెంగళరావు :—దీంట్లో ఏమి తప్పు ఉందో నాకు అర్థం కావడం లేదు. దీంట్లో మేము అక్కేజన్‌కి రైజ్ కావలసినంత ప్రమాదం లేదు. ఇది ప్రిస్టేజిగా తీసుకోవలసిన అవసరం లేదు. మామూలుగా అక్కడ రు. 11 లక్షలు పంచాయతీకి వెడుతుంది. అది ఎక్స్‌పెండిచర్ క్రింద చూపించాము. అంతకన్నా దీనిలో తప్పు ఎక్కడా లేదు.

శ్రీ సి. వి. కె. రావు :—ఇప్పటికీ కూడా ఇందులో లోపము ఉంది అంటాను. ఎందుచేత అంటే ఎక్స్‌పెండిచర్ లేదు అన్నది కూడా సరి అయినది కాదు. కనుక డొంక తిరుగుడు అవలంబించకండి. There is an error that took place. Let the hon. Speaker decide. Let the Bill be postponed for consideration. Let them bring it in a proper form so that the responsibility may be realised.

Mr. Speaker :—It is a matter for consideration of the House, ¡The statement now made is that there is no expenditure involved. I hink it is an error, subject to what the hon. Finance Minister is going o satisfy me later. For the presnt, I am of opinion, that there is an trror and this is an error which can be, for the present, accepted and egnored by the Assembly and we can proceed. There is no need to ipostpone consideration of the Bill. If it is a question involving expenditure, it is a different matter; but there is no expenditure involved.

శ్రీ యమ్. నాగిరెడ్డి (గురజాల):— అధ్యక్షా, ప్రభుత్వ ఆదాయమును 9-50 a.m.
సక్రమముగా రాబట్టుకొనడానికి, సినిమా ప్రొప్రయిటర్స్ ఒక రకముగా కమర్షియల్ టాక్స్ డిపార్టుమెంటు బాధలనుంచి విముక్తి కావడానికి రెండు రకాలుగాను ఈ బిల్లు చాల ఆమోద యోగ్యమైనదనే చెప్పదలచుకొన్నాను. ఇంతకు ముందు వున్న పరిస్థితులు రెండు రకాలుగా వుండేవి. టికెట్స్ అమ్మకాన్ని సక్రమముగా చూపించకుండా ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్స్‌ని ఎగకొడుతూ, పంచాయతీలకు వచ్చే అదాయమును కుదింపుచేసే పద్ధతిలో సినిమా ప్రొప్రయిటర్స్ చేస్తూ వుండేవారు. అది చేయడానికి అవకాశము కల్గించేది ఎవరు? వారిమీద పెత్తనము చేసే కమర్షియల్ టాక్స్ డిపార్టుమెంటు వారు. డిపార్టుమెంటువారి నెలసరి మామూలు వస్తూ వుంటే దొంగ టికెట్స్ ముద్రవేసి యిచ్చే పద్ధతి వుండేది. ఈరకమైన ఇవేజన్ జరుగుతున్నట్లు రంగారెడ్డిగారు ఈ శాఖను స్వీకరించిన తరువాత ఇక్కడ శాసన సభలో వారికి మేము చెప్పడము, వారు ఈ ఆదాయమును రాబట్టాలనే ఉద్దేశ్యముతో స్పెషల్ స్క్వాడ్స్‌ని వేయడం జరిగింది. దొరికిన చోట్ల కాంపౌండ్ వేయడం, దొరకని చోట్ల సినీమా ప్రొప్రయిటర్లను యిబ్బందులకు గురి చేసిన సందర్భాలు వున్నాయి. పంచాయతీలకు ఆదాయము వస్తూ వుంది. ప్రొప్రయిటర్స్ హెరాస్‌మెంట్‌కి గురిఅవుతూవుండేవారు. మద్రాసులో మాదిరి స్లాబ్ సిస్టమ్‌ని మన రాష్ట్రములో కూడా ప్రవేశపెట్టాలని గత బడ్జెటు సమావేశములో కోరినపుడు మంత్రిగారు సానుభూతితో ఆలోచిస్తామని చెప్పడం, ఈ సమావేశములో ఆరకమైన బిల్లును తీసుకువచ్చినందువల్ల పంచాయతీల ఆదాయము పెరగడానికి, రెండువవైపున సినిమా ప్రొప్రయిటర్లకు బెడద లేకుండా పోయింది. గిట్టుబాటు వుంటేనే సినిమా హాలు కడతాడు. స్లాబ్ రేటు ప్రకారము కట్టి సినిమాలు ఆడించడానికి అవకాశాలు వున్నాయి. ఈ బిల్లును నేను పూర్తిగా బలపరుస్తున్నాను. ఇక దేశములో కల్చరల్ యాక్టివిటీస్ పెరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో కూడా విజ్ఞాన కార్యక్రమాలు కావాలనే ఆకాంక్ష ప్రజలలో పెరుగుతున్నది. దీనికి ప్రభుత్వం కూడా అనేక రకాల సహాయము చేయవలసివుంటుంది. కొన్నింటిని కంట్రోల్ చేయవలసివుంటుంది. పట్టణ ప్రాంతాలలోనే చాల ఖరీదుతో కూడా సినిమా హాల్స్‌ని కడుతున్నారు. వీటిని ఎందుకు కంట్రోల్ చేయటం? అన్‌ప్రొడక్టివ్ స్కీముమీద రు.50 లక్షలు ఖర్చు పెట్టి సినిమాహాలు కడుతూ వుంటే ఇంత డబ్బు ఎక్కడనుంచి వచ్చినదనేది ప్రభుత్వము అడగడములేదు. ఈ ఆదాయము ఎట్లా వచ్చినదో తెలియదు. బ్లాక్‌మనీని మనము కంట్రోల్ చేస్తున్నా

నుని ఎంత చెప్పినప్పటికి సినిమా హాల్స్ పేరుతో ఖర్చు అవుతూ వుంటే అది ఒక రకంగా వేస్ట్ అని మనవిచేస్తున్నాను. గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి సెమీ పెర్మనెంటు హాల్స్ అని ఒక స్కీము పెట్టారు. 50 వేల రూపాయలకు మించి ఖర్చు చేయకూడదు అనే నిబంధన పెట్టి అన్ని ప్రాంతాలలోను ఈ ఎంటర్ టెయిన్ మెంటు పెరగటానికి ప్రభుత్వం చేయాలి తప్ప లక్షల రూపాయలు పట్టణాలలో ఖర్చు చేయనిస్తే అది దుర్వినియోగం చేయడం తప్ప మరొకటి కాదని మనవిచేస్తున్నాను. బ్లాక్ మనీని వైట్ మనీ చేయడం తప్ప మరొకటి కాదు. ఏ సినిమా హాలు నిర్మాణానికి ఇంతకంటె ఎక్కువ ఖర్చు చేయకూడదనేది పెట్టవలసిన అవసరం వుంది. పల్లెలకు కూడా విస్తృతపరచవలసిన అవసరం వుంది. దానికి తగిన అప్పు సౌకర్యాలను కల్గించాలి. క్లాజు 4 లో ఇట్లా వుంది.

"It shall be open to the prescribed authority to vary the fixed sum payable by the proprietor under sub-section (i) during the subsistence of the agreement entered into under this section at any time, if there is an increase in the gross collection capacity per show in respect of the place of entertainment by virtue of an upward revision of the rate of payments for admission.. "సినిమాహాలు కెపాసిటీ పెంచినారన్నా, రేట్స్ పెంచినారన్నా అప్ వర్డ్ రివిజన్ చేయడానికి ప్రభుత్వానికి అవకాశము వుందన్నారు. మంచిదే. ఒకవేళ కెపాసిటీ కాని, రేట్స్ కాని తగ్గించినపుడు కూడా డౌన్ వర్డ్ రివిజన్ కి అవకాశము లేదు, డౌన్ వర్డ్ రివిజన్ కి దరఖాస్తు పెట్టినపుడు అటువంటి అవకాశము వుండాలి. Under clause (c), ".... forthwith such increase in the gross collection capacity per show...." డౌన్ వర్డ్ రివిజన్ కి కూడా అవకాశము వుండడము మంచిది. పంచాయతీలకు కమర్షియల్ టాక్స్ డిపార్టుమెంటు నుంచి అనేక యిబ్బందులు జరుగుతున్నవి. మంత్రి రంగారెడ్డిగారికి ఒక డి.ఓ. లెటరు కూడా వ్రాశాను. లాండ్ రెవెన్యూ సెస్ నుంచి పంచాయతీలకు వచ్చే భాగమును తహసీల్దారు స్టేటుమెంటు తయారు చేసి పంచాయతీలకు ఆకౌంట్స్ కి క్రెడిట్ చేస్తాడు. స్టాంప్ డ్యూటీ మీద వేసే సర్చార్జి కూడా రిజిస్ట్రేషన్ డిపార్టమెంటు వారు జరిగిన ట్రాన్సాక్షన్స్ ని బట్టి పంచాయతీలకు ట్రెజరీస్ లో అడ్జస్ట్ చేస్తారు. పంచాయతీవారు వెళ్లవలసిన అవసరం లేదు. నెలకొకసారో, మూడునెలలకొకసారో అడ్జస్ట్ చేస్తారు.

కాని ఇక్కడ ఎంటర్ టెయిన్ మెంట్ టాక్స్ కి సంబంధించి స్టేటుమెంటు తయారుచేసి కమర్షియల్ టాక్స్ డిపార్టుమెంటువారు పంచాయతీలకు పంపిస్తారు. ఆ బిల్లును చూసి అసిస్టెంటు కమర్షియల్ టాక్స్ ఆఫీసరు ప్రొసిడింగ్స్ యిస్తారు. బిల్లు, ప్రొసీడింగ్స్ సబ్ ట్రెజరీకి పెడితే అప్పుడు పంచాయతీలకు అడ్జస్ట్ చేస్తారు. ఇంత ప్రొసీజరు లేకుండా సింప్లిఫై చేయవలసిన అవసరము వుంది. కమర్షియల్ టాక్స్ డిపార్టుమెంటులో ఉద్యోగానికి 50,000 రూపాయలు యిచ్చేవారు కూడ ఉన్నారు.

అందుకని ఎందుకి పెట్టాలి? లాండ్ రెవిన్యూ సెస్‌ను డైరక్టుగా ఎడ్జస్ట్ చేస్తున్నారు కదా స్టాంప్ డ్యూటీ ఆన్ సర్చార్జును డైరక్టుగా ఎడ్జస్ట్ చేస్తున్నారు కదా ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్స్‌ను కూడా అది పంచాయితికి వచ్చే కనుక డైరక్టుగా కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ పంచాయితికి క్రెడిట్ చేస్తే సరిపోతుంది కదా పంచాయితి ఆఫీసువారు వారి చుట్టు తిరిగే పని ఉండదు. డబ్బు ఇన్‌వాల్వ్‌మెంట్ ఏమీ లేనప్పుడు ఇలా చేస్తే ఇబ్బంది ఏమి వుంది?

ఇక స్లాబ్ రేట్ వేశారు. దాచేపల్లిలో నడికూడెంలో సినిమాహాలు వుంది. దానికి రోజుకు 15 రూపాయల చొప్పున కట్టాలని అన్నారు. 90 పర్సెంటు పంచాయితికి వస్తుంది. 10 పర్సెంటు గవర్నమెంటుకు పోతుంది. ఆ డబ్బు కట్టి ప్రొసీడ్స్ [illegible]కు తెచ్చుకోవాలి Why not you direct the Cinema Proprietors to remit 90 % to the entertainment tax to the credit of Panchayats and 10 to the credit of the Commercial Tax Department? దీనిలో నష్టం ఏమీ లేదు కదా కమర్షియల్ టాక్స్ ఆఫీసువారు పంచాయితికి ఎంత వస్తుందో అంత డబ్బు డైరక్టుగా పంచాయితికి ఎడ్జస్ట్ చేస్తే బాగుంటుంది. నేను దీని గురించి డి. వో. లెటర్ వివరంగా వ్రాశాను, అటు లోకల్ బాడీస్‌కు, ఇటు గవర్నమెంటుకు, అటు ప్రొప్రైటర్సుకు, ఇటు కమర్షియల్ డిపార్టుమెంటుకు అనుకూలంగా వుంది కనుక ఈ బిల్లును బలపరుస్తూ నేను చేసిన సూచనలను దృష్టిలో వుంచుకొని సవరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పాగా పుల్లారెడ్డి (గద్వాల):— అధ్యక్షా, ఈ ఆర్డినెన్సును ఏ పరిస్థితులలో తీసుకురావలసి వచ్చిందో ఎవరి వల్ల తీసుకు రావలసి వచ్చిందో ఆ వివరాలు మంత్రిగారు తెలియజేశారు. వాటితో ఏకీభవిస్తున్నాను. ప్రవేశ పెట్టిన బిల్లు ఆమోదయోగ్యంగా వుంది. అయితే నేను రెండు మూడు సూచనలు చేయదలచుకున్నాను. రు. 25 వేల కంటే ఎక్కువ జనాభాగల చోట్లున్న సినిమాహాల్సుకు ఇప్పుడున్న ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్స్ రూల్స్ వర్తిస్తాయి. కాంప్లిమెంటరీ టికెట్స్ విషయంలో రు. 25 వేల కంటే తక్కువ జనాభాగల చోట ఒక సినిమాహాలువుంటే ఆ హాలులో రోజుకు నాలుగు ప్రదర్శనలు వున్నా ఒక్కొక్క క్లాసుకు 5 పాసులు చొప్పున ఇవ్వాలని, అంతకు మించి కాంప్లిమెంటరీలు ఇవ్వకూడదని వుంది. అంటే నాలుగు క్లాసులు వుంటాయనుకుంటే రోజుకు 20 పాసులకు మించి ఇవ్వకూడదు అంటే నాలుగు ఆటలను విభజించడం కష్టం అవుతుంది. ప్రొప్రైటర్‌కు ఇబ్బంది కలుగుతుంది. సామాన్యంగా కాంప్లిమెంటరీలు హయ్యర్ క్లాస్‌కే వుంటాయి. కనుక ఈ కన్సెషన్‌ను రిలాక్స్ చేసి ప్రతి క్లాసుకు 5 కాంప్లిమెంటరీలు అనకుండా 20 పాసెస్ పర్ డె పర్ ఎనీ క్లాస్ అని పెడితే బాగుంటుంది. కనుక నేను 20 పాసెస్ పర్ డె ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ క్లాస్ అని నేనొక సవరణ సూచిస్తున్నాను. ఇది ఆమోదించినా ప్రభుత్వ ఉద్దేశానికి నష్టం ఉండదు కనుక దీనిని పరిశీలించాలని కోరుతున్నాను. అప్‌వర్డ్ రివిజన్ ఆఫ్ రేట్స్, పేమెంట్ ఆఫ్ ఎడ్మిషన్ విషయంలో థియేటర్ ఎకామడేషన్ మారినప్పుడు ఎడ్మిషన్ రేట్స్‌లో అప్‌వర్డ్ రివిజన్

చేయాలన్నారు. తెలంగాణాలో నాకు అనుభవం వుంది. ఇక్కడ కలెక్టరు 9 స్క్వేర్ మీటర్స్ నేల అయితే 30 మంది కూర్చోవాల, కుర్చీ గాని బెంచి గాని అయితే 20 మందికి ఎలా చేయాలని ఫిక్స్ చేశారు. ఒకవేళ ఎకామడేషన్ ఎక్కువ అయినప్పుడు రేట్స్ ఎక్కువ వుంటే చేయవచ్చు గాని ఒక్కొక్క సమయంలో ఎకామడేషన్ తక్కువ అయి రేట్స్ తగ్గించవలసివచ్చినప్పుడు కలెక్టరుకు తక్కువ చేసే అవకాశం కూడా వుండాలి. అందువల్ల అప్‌వర్డ్ రివిజన్ అనే పదాన్ని తీసేసి రివిజన్ అంటే సరిపోతుంది. ప్రభుత్వం న్యాయసమ్మతంగా ఏది చేయాదలచుకొన్నా చేయటానికి అవకాశం వుంటుందని మనవిచేస్తున్నాను. రూల్స్‌లో స్లాబ్ సిస్టమ్ అప్లు చేసేవారికి ఒక టేబుల్ ఇచ్చారు. 700షోలు వేస్తే 884 షోస్‌కు పే చేయాలని, 300 షోస్ వేస్తే 520 షోస్‌కు పే చేయాలని అన్నారు. పదమూడు మంది పద్నాలుగున్నర పర్సంట్ అని దానిని దీనికి సమానంగా డబ్బు వచ్చేటట్లు లెక్క వేసి బిల్లులో పెట్టారు. 5 వేలు పది వేలు, జనాభా వుండే చోట్ల టూరింగు సినిమా హాల్స్ వుంటాయి. అక్కడ రెగ్యులర్ ఎకామడేషన్ వుండదు. చిన్నచిన్న తడికెలు కట్టి సినిమాలు ప్రదర్శిస్తూవుంటారు. పెద్ద గ్రామాలలో కూడా నార్మల్‌గా ఎక్కడా మాటనీలు వెయ్యరు. సామాన్యముగా దినమునకు రెండు షోస్ చొప్పున వేస్తే సంవత్సరమునకు 730 షోలు అవుతాయి. అంతకన్నా ఎక్కువ వేయడానికి అవకాశము ఉండదు. ఎందుకంటే పగలు ఎండలో షోస్ వేయడానికి వీలు ఉండదు. అటువంటి సమయములో మొత్తము షోస్ వర్కు అవుట్ చేస్తే 730 షోలు నార్మల్‌గా వేయగలిగితే 884 షోలు వెయ్యాలన్నది సక్రమముగా కనపడదు. అదీకాక కలెక్టర్లు లైసెన్సులు యిచ్చేటపుడు అందులో క్లియర్‌గా మెన్షన్ చేయడను జరుగుతోంది. Permitted to screen only in nights - Permited to Screen shows nights but not in days ..అన్నపుడు నైట్స్‌లో తప్ప డేలో స్క్రీన్ చేయడానికి వీలు ఉండదు. టెంపరరీ సినిమా హాలులో పగలు షోలు వేయడానికి అవకాశము ఉండదు. అటువంటపుడు రాత్రివేళలలో మాత్రమే షోలు వెయ్యాలని కలెక్టరు పర్మిషన్ యిచ్చినపుడు 884 షోలు వేయడం అసమంజసముగా కనపడుతుంది. ఇది రూల్సులో ప్రొవైడ్ చేయబడింది. కనుక యీ విషయంలో డిపార్టుమెంటు వారి హరాస్‌మెంటు తగ్గించేటందుకు యీ విషయం మంత్రిగారు ఆలోచన చెయ్యాలి. న్యాయ సమ్మతమయిన యీ విషయంలో మంత్రిగారు అంగీకరిస్తే ఎవరూ ఏవిధమయిన యిబ్బందులు పడరు. అట్లా ఎమెండు చేయమని మంత్రిగారిని కోరుతున్నాను. ఇంకొకటి, ఏమిటంటే కెపాసిటీ అఫ్ ది థియేటర్ విషయంఉంది. ఒక థియేటరుకు యీ కెపాసిటీని 700, 800, 1000 అని ఫిక్స్ చేయడము జరిగింది. అంతకన్నా అ థియేటరులో ఎక్కువమంది ప్రేక్షకులు పట్టరు. ఒకవేళ ఎక్కువ టిక్కట్లుయిస్తె ఓవర్‌లోడ్ చేస్తే ఎప్పుడైనా ఫస్టు డే స్పెషల్‌గా, పండుగల సమయంలో ప్రత్యేక సమయములలో ఎపుడయినా ఓవర్‌లోడ్ చేస్తే వాటిని తనిఖీ చేయడానికి కమర్షియల్ టాక్సు ఇన్‌స్పెక్టర్సు ఇన్‌స్పెక్టు చేయడము

జరుగుతుంది. అందువల్ల అటువంటప్పుడు కూడా ఇబ్బంది ఉండదు. కాని యిటువంటి విషయాలలో తగాదా వచ్చినప్పుడు కమర్షియల్ ఆఫీసర్స్, ఇన్‌స్పెక్టర్సుతోటి గల యిబ్బందుల పురస్కరించుకొని చిన్నచిన్న ఎగ్జిబిటర్స్‌తో కలసి మంత్రిగారు సమావేశము జరిపి అంగీకరించిన విషయములు యివి. అయితే యింతవరకు సినీ ఆటోగ్రఫీ రెగ్యులేషన్ రూల్సు 1970 లో పవర్స్ యీవిధంగా యివ్వడము జరిగింది. 1970 లో ఉన్న రూల్సు యిపుడు వున్నవి. Power for the Inspection of the Cinemas against the overloading the capacities granted under section B Form should be vested in the Officers of the Revenue Department not below the rank of the Tahsildar and the Police Officers not below the rank అనగా ఈ పవర్సును రెవెన్యూ డిపార్టుమెంటు లేక పోలీసు డిపార్టుమెంటుకు యివ్వడము మంచిదని నేను మనవి చేస్తున్నాను. ఇంకొక విషయము ఏమిటంటే యీ ఫిక్స్ చేసిన మొత్తము ఏదయితే ఉన్నదో సెకెండ్ స్లాబ్ ప్రకారము 14 శాతము ప్రకారము యిచ్చినప్పటికి మాగ్జిమమ్ షోలు 1000 కి అటో యిటో సమానం అవుతుంది. దానిలో యిబ్బంది ఏమీ ఉండదు. అయితే యిబ్బంది ఉండేది యెక్కడ అంటే ప్రభుత్వానికి దీనివల్ల యింతవరకు టాక్సేషన్ అంటే ఎంటర్‌టైన్‌మెంటు టాక్సు ఏడిషనల్ టాక్సు యీ విధముగా వెయ్యడము మూలముగా ఎక్స్‌పెండీచర్ చాలా ఎక్కువగా ఉండేది. ఇన్‌కం కూడా ఫ్లక్చుయేషన్‌లో ఉండేది. కాని యిప్పుడు ప్రభుత్వానికి ఫిక్స్‌డ్ ఇన్‌కం ఇంత అని స్టెబిలైజ్ అయిపోయింది. ఇందువల్ల యీ చట్టము సక్రమంగా ఉంది. ఇందులో వున్న కొన్ని యిబ్బందులు చిన్న విషయాలలో వుంటే వాటిని ఏవిధముగా మార్పులు తీసుకురావాలో ఆలోచన చేసి తీసుకురాగలరని మంత్రిగారిని కోరుతూ విరమిస్తున్నాను.

Smt. J. Eswari Bai (Yellareddy) — This is a bill to replace the ordinance. The measure is good but there is opposition from the Distributors and the distributors have already represented the case.
ఆ ఎగ్జిబిటర్సు దీనిని అపోజ్ చేస్తు రిప్రజెంటు చేసారు. దానిమీద ఎంతవరకు ఆలోచించారో మంత్రిగారు చెప్పాలి.

శ్రీ పి. రంగారెడ్డి:—ఎవరు దీనిని అపోజ్ చేశారు?

శ్రీ పి. శ్రీరామమూర్తి (నగరికటకం):—అధ్యక్షా, ఆర్థిక శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన యీ బిల్లును నేను బలపరుస్తున్నాను. అయితే యీ టాక్సుల ఎవేజన్ విషయయంలో గవర్నమెంటుకు సినిమాహాలుల ప్రొప్రయిటర్స్ కొన్ని ప్రాంతాలలో అంతగా టాక్సు రాకుండా చేయడము వల్ల యీ స్లాబ్ సిస్టమ్ పెట్టి ప్రభుత్వానికి రావలసిన డబ్బును రాబట్టడానికి ప్రయత్నము చేస్తున్నారు. కాని యిట్లా రాబట్టడములో థియేటరు యజమానులను డిపార్టుమెంటు వారు కొంత హెరాస్‌మెంటు చేయడము జరుగుతోంది. అయితే మంత్రిగారు యీ విషయంలో కొన్ని స్లాబ్స్ పెట్టి చూపించారు. 25,000 జనాభా గల ప్రాంతంలోని 2 కిలో

మీటర్సు దూరంగా ఉన్న థియేటర్సుకు మాత్రమే యీ స్లాబ్ వర్తిస్తుంది. అయితే యీ విషయంలో నేను ఒక ఉదాహరణ చెబుతున్నాను. మేజర్ పంచాయితీలు 25,000 ల కంటే జనాభా ఎక్కువ కలిగినవి 23, 24 వరకుఉండవచ్చును. కాని దానికి అర కిలోమీటరు దూరములో వేరే పంచాయతీఏరియాలో సినిమాలు రన్ చేస్తు ఉన్నపుడు 8 శాతము కట్టవలసివస్తుంది. 2-ఎ లోని స్లాబ్ సిస్టము ప్రకారముగా కనీసను 3 కిలోమీటర్లు దూరములో ఉన్నటువంటి వాటికి యీ రూల్సు వర్తించాలి. అట్లా చేయడానికి వీలు కాని పక్షములో ఒకే గ్రామములో ఉన్నపుడు అవి కలెక్షన్స్ అనుభవిస్తు న్నపుడు ఏది అయితే 25,000 జనాభా గ్రామాలు ఉన్నవో లిమిటు పెట్టి మూడు కిలోమీటర్లు దూరమని చెబితే బాగుంటుందని నేను ఒక ఎమెండుమెంటు యిచ్చినాను. ఈ స్లాబ్ సిస్టమ్ విషయంలో ఒకే ఉన్న థియేటర్సుకు కూడా 11, 12 పెర్సంట్ స్లాబ్ సిస్టమ్ పెడుతున్నపుడు ఒకడు ఆ ప్రకారముగాను రెండవవాడు 8 శాతము చొప్పున టాక్సులు కట్టవలసి వస్తున్నది. కాబట్టి మంత్రిగారు యీ విషయమును పరిశీలించి నా ఎమెండుమెంటును అంగీకరిస్తారని అనుకుంటున్నాను. ఆ తరువాత Entertainments held within the jurisdiction of any local authority whose population is so and so ఈ విషయంలో మంత్రిగారు ఒక టేబిల్ యిచ్చారు. కొన్ని జిల్లాలలో ఏమి జరుగుతోంది అంటే ఒక రెవిన్యూ విలేజ్ ఉంటుంది. ఆ రెవిన్యూ విలేజ్‌లో 4, 5 పంచాయతీలు వుండాలి. ఆ పంచాయతీలు ఎక్కువ తక్కువ ఉండవచ్చును. ఈ శ్లాబ్‌ను రెవిన్యూ జిల్లాలకే కాకుండా గ్రామ పంచాయ లకు కూడా వర్తింపజేయాలి. అట్లా స్పెసిఫిక్ డైరెక్షన్స్ యివ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఈ రెవిన్యూ విలేజెస్ జురిస్‌డిక్షన్ తీసుకొని 20,000 వచ్చింది కాబట్టి 14 శాతము ప్రకారము టాక్సులు కట్టాలని థియోటరు యజమానులను డిమాండు చేస్తున్నారు. కాబట్టి జనాభా లిమిట్ విషయంలో స్పెసిఫిక్ డైరెక్షన్స్ యివ్వాలని కోరుతున్నాను. ఇపుడు 4--బి లో ఒకటి యిచ్చారు.

(4) (b) where a proprietor fails to pay any instalment on the due date, such instalment shall be recoverable with interest calculated at one rupee per every hundred rupees or part thereof per month or part there of from the said date. థియేటరువారు కట్టవలసిన టాక్సులు ఒక నెలలో కట్టడు. అట్లా కట్టకపోతే ఆ నెలలో టాక్సులు కట్టలేదు కాబట్టి వారిమీద పెనాలిటీ వసూలు చేసేవారు. కాని యిపుడు పెనాలిటీ కాకుండా ఒక రూపాయి ఇంటరెస్టు చొప్పున వసూలు చేస్తున్నాము. అంటే సంవత్సరము వరకు కూడా ఏ థియేటరులో యజమాని కూడా టాక్సులు చెల్లించే అవకాశము వుండదు. కాని మినిమమ్ పీరియడ్ ఒక నెల పదిహేను రోజులు పెట్టి 2 దఫాలుగా కూడా కట్టకపోయినపుడు మీమీద ఇటువంటి చర్య తీసుకుంటాము, యింత ఫెనాలిటీ వేస్తున్నాము అనే పరిస్థితి యిందులో చూపించకపోతే సంవత్సరాల తరబడి యీ పన్నులు వసూలు కావు.

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూరు):-- అధ్యక్షా, ఈ శాఖకు గౌరవనీయ
10.20 a.m. మంత్రిగారు అధిపతి అయిన తరవాత చాలా మార్పులు తెచ్చారు. ఆమార్పులలో

యిది కూడా చాలా పెద్ద మార్పు అని చెప్పాలి, మొత్తం మీద పట్టణవాసులకే గాకుండా గ్రామ పంచాయతీలకు కూడా సినిమాలు అందుబాటులో వుండేట్లుచేసి యితర రాష్ట్రాలలో ఏ రకంగా అయితే చాలా ఎక్కువగా సినిమాలు వుండి ప్రజలకు ఎంటర్‌టేన్‌మెంటుగా వుపయోగ పడుతున్నాయో అలాగే మన రాష్ట్రములో చేయాలనే ఉద్దేశము వారికి కూడ వుండి థియేటర్సు నిర్మాణం చేసే దానికి అప్పులు యిచ్చే విషయం ఆలోచించి యింతకు ముందు కొన్ని స్టెప్స్ తీసుకున్నారు, 25 వేల పాపులేషను కంటే లోపు ఉన్న గ్రామాలలో సినిమా షోస్ మీద కంపల్సరీగా ఒక్కొక్క షోకు యింత డబ్బు కావాలని నిర్ణయించి ఆ ఆ కెపాసిటినిబట్టి సీట్సు యొక్క గ్రాస్ యొక్క దృష్టిలో పెట్టుకొని, వారు వేసిన ప్రకారం టాక్స్ చెల్లించవలసి వుంటుంది, అంటే వారి వుద్దేశం, బహుశః దొంగ టికెట్సు అమ్మడానికి వీలు అవుతుంది, యినస్పెక్టర్సు పరిశీలించడం కష్టం అవుతుంది, వారి కష్టాలు తగ్గించాలని, నష్టాలు తగ్గించాలని, యిలా చేసి వుండ వచ్చు. చిన్న చిన్న గ్రామాల్లో 5 వేల పాపులేషను వున్న గ్రామాల్లో గ్రాస్ కలక్షన్ మీద విధించి తీసుకోవాలి అన్నప్పుడు ఆ థియెటర్ యజమాని నష్టపడక తప్పదు ముందుకు వచ్చారని మీరు అంటుంటే, వారు ఏదో రకమైన బ్లాక్ మార్కెటు నడిపితె తప్ప నడవదు, ఉదాహరణకు మా ప్రాంతములో వున్న సినిమాలలో 50 పర్సెంటు కూడా ఒక షోకు వెళ్ళేవారు లేనప్పుడు కెపాసిటినిబట్టి ఆ గ్రాస్ కలక్షన్‌నుబట్టి నిర్ణయించిన డబ్బు యివ్వగలుగుతాడా? ఎలా సినిమా నడిపించగలుగుతాడు అనేది ఆలోచించాలి. ఈ విధంగా షో టాక్స్ వసూలు చేస్తున్నారు, యిక్కడే షో చూసేవారు తక్కువ వున్నారు, సినిమాలు నడుస్తున్నాయి అయితే యీ నిర్ణయం తీసుకున్న తరువాత టికెట్సు విలువ పెంచి వుండాలి అప్పుడే సాధ్యం. కాబట్టి యింతకుముందు వున్న ఏ క్లాస్‌కు ఏ రేట్సు పెట్టారో ఆ రేట్సు పెంచకుండా మీరు చెబుతున్నట్లు కడుతామని చెప్పేవారు వుంటే మాకు అభ్యంతరము లేదు. గ్రామాలలో వుండే అయిదారు పర్సెంటు డబ్బు గలిగిన వారు సినిమాలకు వెళ్ళడానికి అవకాశం వుంటుంది, మిగతావారు కార్మికులు కర్షకులు, సినిమాలు చూడాలనే మోజుతో వెళ్ళితే వారి మీద భారం పడితే బాగుండదు. చిన్నవారి పైన పన్ను వేయ కూడదని ప్రత్యేకంగా పన్ను వేస్తున్నారు, యీ ఆర్డినెన్స్ తెచ్చినా టికట్సు రేట్సు పెంచకుండా చూడాలని మంత్రి గారిని కోరుతున్నాను, అది ప్రభుత్వం బాధ్యత. పోతే 90 పర్సెంటు ఆఫ్ ది యిన్కం గ్రామ పంచాయితీలకు రావాలి. గ్రామాలలో వున్న సినిమాలు బ్లాకు మార్కెటు చేస్తున్నాయా, ఎలా నడుస్తున్నాయి అనే అజ్మాయిషి గ్రామ పంచాయతీలు చూడడానికి లేనందువల్ల అవి చేయడం లేదు. సినిమా టికెట్సు దొంగతనంగా అమ్ముకుంటే పట్టుకోడానికి వారికి అధికారం యిస్తే తమ ఆదాయమునుపోగొట్టుకోడానికి సిద్ధం కావు, యినస్పెక్టర్స్ చూడాలంటే కష్టం. భవిష్యత్తులో ఎక్కువ రేట్సు పెంచకుండా చూడాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Sri C.V.K. Rao.—On my amendment I would like to put fourth my view point. I have given notice.

Mr. Speaker.—When you move the amendment you can speak.

శ్రీ పి. రంగారెడ్డి:—అధ్యక్షమహాశయా, మాట్లాడినటువంటి గౌరవ సభ్యులు తెచ్చినటువంటి మార్పును అమోదిస్తూ, హర్షిస్తూ తమ అభిప్రాయాలను వెలిభుచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ మార్పులు తెచ్చేదానికి ముందుగా ఎగ్జిబిటర్సు ఎసోసియేషనుతో సంప్రదించి, యిదివరకు మదరాసులో అమలులో పెట్టినపుడు వున్న సాధకబాధకాలను తెలుసుకోవడమే గాకుండా, 25 వేల లోపు వుండే జనాభాగల చిన్న చిన్న టౌన్సులో టూరింగు టాకీసులలో జరుగుతున్నటువంటి ఎవేజనును కనుగొన్నాము. ఎలా తెలుసుకున్నారు అనవచ్చు. ఒక గ్రామజనాభాను తీసుకొని అక్కడ పిక్చరు ఆడితే వచ్చే కలక్షన్సును, దాని ప్రక్క గ్రామ లో ఆడితే వచ్చే కలక్షన్సును యిన్ని రోజులు ఆడితే యిన్ని రూపాయలు వస్తాయనేది చూచినప్పుడు యింత ఎవేజన్ వుంటున్నది అనేది తెలుసుకోవడం జరిగింది. ఆ విధంగా కనుగొనడానికి ప్రయత్నం చేసీ దాని మీద ఎవేజను ఎంత ఉంది అని తెలుసుకున్న తరువాత హెచ్చుగా గాకుండా తక్కువ గాకుండా స్థూలంగా రూపొందించడం ఒరిగింది. నాగిరెడ్డిగారు లగ్జరీ థియేటర్సు విషయం చెప్పారు, ప్రభుత్వం యొక్క ఆశయం, 25 వేల లోపు జనాభా వుండే స్థలములో, పేదవర్గాలవారు చూచేదానికి వీలుగా తక్కువ ఖర్చుతో మూడు, నాలుగు లక్షలు మించకుండా థీయేటరు తయారు అవడానికి వీలుగా ఫిలిం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ మూడు లక్షల వరకు అప్పుగా యిచ్చేదానికి అవకాశం కల్పించడం జరిగింది. కనుక ప్రభుత్వ ఆశయం తక్కువ ఖరీదులో కట్టాలని, హెచ్చు ఖర్చుతో కట్టినవి నెల్లూరు పట్టణములో వున్నవి, వారు బ్లాకు మని పెట్టి కడుతున్నారని నాగిరెడ్డి గారు చెప్పారు, అది గత చరిత్ర. నిజమే ఆ విధంగా కట్టారు, 20 లక్షలు ఖర్చు పెట్టి కట్టి వెల్త్ టాక్స్ కొరకు పది లక్షల కంటే తక్కువ చూపించినవారు వున్నారు. ఇప్పుడు వాటిని తిరుగ ఎవాల్యూయేట్ చేస్తున్నాం. ఆ విధంగా ఎవరైనా వెల్త్ టాక్స్ ఎవేజన్ చేస్తే సరిదిద్దడానికి ప్రయత్నం జరుగుతుంది. అందుచేత భవిష్యత్తులో లగ్జరీ థియేటర్సు కట్టేవారు ఆలోచించుకొని ముందుకు పోతారనే అభిప్రాయాన్ని వెలబుచ్చుతున్నాను పంచాయితీలకు రావలసిన 90 శాతం ట్రాన్స్‌ఫరు చేసేదానిలో కొంత ఆలస్యం జరుగుతున్నదని వారు వుత్తరం వ్రాశారు, దానిని పరిశీలన చేస్తున్నాం దానిలో కావలసిన మార్పులు తీసుకువస్తున్నాం. సంవత్సరానికి యింత ఆదాయం మీకు వస్తుందని మొదటనే తెలియజేస్తున్నాం. ఒక గ్రామ పంచాయితీలో ఒక థియే-
10.30 a.m. టరు వుంటే యీ సంవత్సరము యీ థియేటరు వల్ల మీకు యింత ఆదాయం తప్పకుండా వస్తుందని యీ రోజు చెప్పినప్పుడు గ్రామ పంచాయితి తమ స్వంత రీసోర్సెస్‌తోనే గాకుండా యీ రీసోర్సెస్‌తో ప్లాను వేసుకొని అభివృద్ధి చేసుకోడానికి తోడ్పడుతుంది. కనుక ఆ విధంగా పంచాయితీలకు ప్రత్యేకంగా ఎంతో మేలు చేస్తున్నాం, వారు కోరుకున్నప్పుడు పద్ధతిని సులభతరం చేసి వీలైతే 90 పర్సెంటు డైరెక్టుగా వే చేయడానికి అభ్యంతరం లేదు, కొంత కష్టంగా వుంది, క్వార్టర్లీగా

అటోమెటిక్‌గా ట్రాన్స్‌ఫరు చేసేదానికి ప్రయత్నం చేస్తామని చెబుతున్నాను. భుల్లారెడ్డి గారు యీ మార్పుకు హార్దాన్ని వెలిబుచ్చుటూ కొన్ని సూచనలు చేశారు, ప్రత్యేకంగా వారు కాంప్లిమెంటరీ టెక్కెట్సు విషయం చెప్పారు. ఇంతవరకు ఎవరు వెళ్లినా టికెటు వుండేది, ప్రొప్రయిటరు ఎవరినైనా పూరకనే పంపినా స్వంత ధనముతో టికెటు తీసుకొని ఖర్చు పెట్టారు, వి. ఐ. పీస్ కాని ప్రొప్రయిటరు యొక్క స్వంత కుటుంబీకులుగాని టికెట్టులేకుండా కూర్చున్నట్లయితే, కూర్చున్నవారు తప్పు చేసినవారు అవుతారు. యజమాని తప్పు చేసినవాడు అవుతాడు, అందుచేత కొంత మందికి టిక్కెట్టు యిచ్చి కూర్చోబెట్టిన కొంత అయినా ప్రొప్రయిటరుకు కాంప్లిమెంటరీ యివ్వండి అనడం జరిగింది, 5 లక్షలు ఖర్చు పెట్టుకొని తన భార్యను తీసుకువెళ్ళాలన్నా టికెటు కొనుక్కొని తీసుకువెళ్లే పరిస్థితి యిదివరకు వున్న దానిలో వుండేది, అది కాస్త విడ్డూరంగా కన్పించింది. ప్రత్యేకంగా యిప్పుడు సడలింపు చేయడానికి కారణం అయింది అయితే వి ఐ పీ స్‌ను దృష్టిలో పెట్టుకొని, అఫిషియల్స్‌కు తప్పకుండా అవకాశం కల్పించాలని అందుకని కాంప్లిమెంటరీ వుండాలని తీసుకు వచ్చిన మార్పు కాదు యిది ఈ కాంప్లిమెంటరీ టికెట్సు ప్రొప్రయిటరుయొక్క ఫామిలీ మెంబర్సుకు సన్నిహిత బంధువులకు అవకాశం కల్పించే దానికి వుండాలని చేయడం జరిగింది. రోజుకు ఒక్కొక్క క్లాసుకు 5 టికెట్సు వుండేట్లు చేయడం అయింది. ప్రొప్రయిటరుగారు తమ కుటుంబముతో కూర్చుంటే రిజర్వ్‌డ్ క్లాసులో కూర్చుంటాడు. అన్ని క్లాసులకు కాంప్లిమెంటరీ దేనికి యిస్తున్నారు అనే చర్చ వచ్చినప్పుడు, గేట్ మెన్ వుంటారు, వారు కూడా తమ భార్యాపిల్లలతో వచ్చినప్పుడు టికెట్సు కొనుక్కొని పోవాలంటే కాస్త విడ్డూరంగానే కన్పించింది. అలాంటి స్టాఫ్‌కు సౌలభ్యం కన్పించాలనే దృష్టితో అన్ని క్లాసుల్లో రోజుకు 5 టికెట్సు కొరకు యీ కాంప్లిమెంటరీ సిస్టంఅమలులో పెట్టడం జరిగింది.

శ్రీ విజయ శిఖామణి (తిరుపతి) :—మంత్రివర్యులు మాట్లాడుతూ ఓన్లీ థియెటర్సులో పని చేసే వారికి మాత్రమే అన్నారు. అఫిషియల్స్ సంఖ్య ఎక్కువగా వుంటున్నది. అది దృష్టిలోకి తీసుకోవాలి.

శ్రీ పి. రంగారెడ్డి:—అఫిషియల్స్ అంటే చెప్పాను. వి఼఼పీస్‌లో నన్ను మీరు లెక్క వేసుకున్నా కాంప్లిమెంటరీ వుండదు. తప్పనిసరిగా కూర్చోబెట్టాలన్నప్పుడు ప్రొప్రయిటరు టికెటు కొని యివ్వవచ్చు. 5 టికెట్సు పరిమితి ఎందుకు పెట్టారనేది చెబుతున్నాను. విస్తారంగా కాంప్లిమెంటరీ టికెట్సు యివ్వడం మంచిదిగాదు. వారికి నష్టం వస్తుంది, క్రమేణ కాంప్లిమెంటరీ సిస్టం తగ్గించాలి. కనుక ప్రస్తుతానికి 5 టికెట్సు పర్ క్లాస్ పర్ డే యివ్వడం జరిగింది. దీనిని అమలులో పెట్టేట్లు చూద్దాం. అనుభవరీత్యా పరిశీలన చేద్దాం, వారు చెప్పినట్లు ఒకే క్లాసుకు ఫుండుకు యివ్వకూడదు అంటే దాని వల్ల ప్రభుత్వానికి ఎంత నష్టం వస్తుందో తమకు తెలుసు. ఇప్పుడు కాంప్లిమెంటరీ టికెట్సు పెట్టాం, తరువాత మార్పులు

కావలసివస్తే చూచుకోవచ్చు. నాగిరెడ్డిగారు పుల్లరెడ్డిగారు చెప్పినట్లు ఆప్‌వర్డ్ రివిజన్ చేసినట్లయితే దాని ప్రకారం రివైజ్ చేసేది వుంది, తగ్గించండి అనే ప్రొవిజన్ లేదు అన్నారు యిందులో న్యాయం కన్పిస్తున్నది. మా అనుభవములో రివైజ్ చేసే రేట్సు కాస్త పెంచండి అనేవారు 90 పర్సెంటు వున్నారు, తగ్గించండి అని చెప్పేవారు 5 పర్సెంటు కంటే ఎక్కువ లేరు, యీ స్లాబ్ సిస్టం వచ్చినా నా తగ్గించుమనే పరిస్థితి ఎందుకు రావాలి? ఎందుకు పెంచుతారు అనే ప్రశ్నించవచ్చు. సినిమాలు నిర్వహించేవారు, ఎలక్ట్రిసిటి చార్జీలు, కార్బన్ రేట్సు మరి ప్రత్యేకంగా పెద్ద పట్టణాలలో అనుదినం ఖర్చులు పెరగడం వల్ల కొంత పెంచాలన్నారు, పెంచం అనేది రూల్ అవుట్ చేయకుండా రంగదాసుగారు చెప్పినట్లు క్లాస్ ఫోర్, క్లాస్ థ్రీ రేట్సు పెంచారన్నప్పుడు అదనంగా ఏమైనా సౌకర్యాలు కల్పించాలా అనేది దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుంది, రిజర్వ్ క్లాస్, ఫస్ట్ క్లాసు, సెకండుక్లాస్‌వరకు పెంచితే, భాగ్యవంతులు కొంత ఎక్కువ యిస్తే ప్రభుత్వానికి అదనంగా ఆదాయం వస్తుంది, రంగదాసుగారు చెప్పినట్లుగా పేదవర్గాల వారికి యీ రేట్సు పెంచకుండా చూస్తామని మనవి చేస్తున్నాను. శ్రీరామమూర్తిగారు కొన్ని విషయాలు చెప్పారు, అందులో కొంత న్యాయం కన్పిస్తున్నది. 25 వేల లోపు జనాభా వుండే గ్రామానికి ప్రక్కన రెండు కిలో మీటర్ల దూరములో 25 పైన జనాభా వుండే గ్రామం వున్నప్పుడు ఒకే సిస్టం అమలు అవుతుందని, దాని వల్ల ఒక పంచాయతికి ఎక్కువ స్లాబ్, మరొక పంచాయతికి తక్కువ స్లాబ్ అవుతుందన్నారు, ఆ ఎనామలీ వుంది, యీ సంవత్సరము ఎగ్జిబిటర్ సౌలభ్యం కొరకు చేస్తున్నాం, మన ఆదాయం తగ్గకుండా చేయాలనే దృక్పథము
10.40 a.m. తో చేయడం జరిగింది. భవిష్యత్తులో ఏ విధంగా వుంటుందో చూద్దాము. అట్లాగే ఇంకా అనేకమైనవి ఈ సీటింగు కెపాసిటీ, కొన్ని ఇబ్బందులు చెప్పారు. అసలు ఈ స్లాబు సిస్టంను అంటే ఒక సంవత్సరం ఎగ్రిమెంటు చేసుకొనే సిస్టంనకు 25 వేల జనాభా లోపు ఉన్నటువంటి థియేటర్సు దాదాపు 80 శాతంవరకు ఆప్టు అయినట్లుగా మాకు వచ్చినటువంటి ఇన్ఫర్మేషను. ఇంకొక 20 శాతం ఆప్టు కాలేదు. వారు ఫస్టు స్లాబు సిస్టం అంటే ఎన్ని షోస్ వేస్తే అన్ని షోస్‌కు మాత్రం కట్టేటువంటిది అంటే 13–13½ శాతం 14–14½ శాతం వచ్చేటువంటి దానికి ఆప్టు అయ్యారు. అందుచేత అటువంటి వారు దానికి ఆప్టు కావడానికి వారికి ఆ ప్రదేశాలలో ఉన్నటువంటి పరిస్థితులనుబట్టి ఆప్టు అయ్యారు. సీటింగు 9 స్క్వేర్ మీటర్సులో ఎంతమంది కూర్చోవాలి అనేది ఉండేదానికన్న అదనంగా కూర్చునేటటువంటిది ఇంతవరకు ఎటువంటి ఇబ్బంది లేదు. కనుక అందులో వేసిఉంటే అటువంటిది పరిశీలన చేసి వారికి ఉన్నటువంటి ఎవైనా ఇబ్బందులు ఉంటే పరిశీలన చేసి వాటిని కూడా తొలగించి వారు కూడా ఈ స్లాబులోకి రావాలని ఇష్టం ఉంటే వారుకూడా రావడానికి కొంత సౌలభ్యం కలిగించడానికి ప్రయత్నం చేస్తాము. ఇదికొత్తగా అమలులో పెట్టడం. స్థూలంగా ఎగ్జిబిటర్సు చాలామంది దానిని హర్షించి ఆమోదించారు. దీని అనుభవాన్నిబట్టి చూసుకొని దీనిలో ఏమైనా ఇబ్బందులు

కష్టాలు ఉంటే రూల్సు మార్పు చేసినందువల్ల వాటిని తొలగించే వీలుంటే వాటిని తప్పకుండా కన్సిడర్ చేస్తాను. ప్రభుత్వాన్ని పురస్కరించుకొని ఎమెండుమెంట్సు అవసరమైతే అవి తీసుకురావడానికి కూడా వెనుకాడనని మనవి చేస్తూ ఈ ఎమెండుమెంట్సు సభ వారు ఆమోదించాలని మీద్వారా కోరుతున్నాను.

Mr. Speaker:—The Statutory Resolution is before the House.

The question is :

"That this House disapproves the Ordinance called the Andhra Pradesh Entertainments Tax (Second Amendment) Ordinance, 1976 promulgated by the Governor on 3rd October, 1976".

The resolution was negatived.

Mr. Speaker:—The question is :

"That the Andhra Pradesh Entertainments Tax (Second Amendment) Bill, 1976 be taken into consideration".

The motion was adopted.

Mr. Speaker :—Now I shall put clauses to vote.

The question is:

"That clause 2 do stand part of the Bill" The motion was adopted and Clause 2 was added to the Bill.

Sri C. V. K. Rao : —Sir, I beg to move :

"In Clause 3 delate new section 4–C"

Mr. Speaker : —Amendment moved.

(శ్రీ) సి.వి.కె. రావు (కాకినాడ):—నేను ఇచ్చిన సవరణ 3వ క్లాజులో 4సి.అది డిలీట్ చేయమని కోరుతున్నాను. 4వ క్లాజులో అది అలాగే ఉంటుంది. కాబట్టి ఈ ఎంటర్టైన్మెంటు టాక్సు 5వేలు అంతకు జనాభా ఉన్నటువంటి చోట్ల. అక్కడి థియేటర్సు పైన 13 శాతం కలక్షను మీద అని. 5వేలు 10 వేలు మధ్యని 13న్నర శాతం ఉంటుంది. 10వేలు 15వేలు మధ్య 14శాతం 15 వేలు 20వేలు మధ్య 14న్నర శాతం. ఇదే క్లాజు 4లో దీని స్థానంలో ఒక ఎగ్రిమెంటుకు రావచ్చునని చెబుతున్నారు. 5వేలు జనాభా ఉంటున్నచోట 8శాతం ఉండాలి అంటున్నారు. ఇది చాలా పెక్యూలియర్గా ఉంది. ఇక్కడ 13శాతం ఉన్నప్పుడు ఇక్కడ 8శాతం ఉండవచ్చును. అదేరీతిగా జనాభాబట్టి 13న్నర శాతం ఉన్నచోట అక్కడ 9శాతం ఉండవచ్చును. 14శాతం ఉన్నచోట 11శాతం. 14న్నర శాతం ఉన్నచోట 12 శాతం, చాలా పెక్యూలియర్గా ఉన్నది. మంత్రిగారు చెప్పవచ్చును అక్కడ క్లాజు 4లో ఈ డబ్బు కాకుండా అదనంగా వచ్చె డబ్బు ప్రతి షోకు ఇన్ని రూపాయల చొప్పున మొత్తం సంవత్సరంలో ఎన్ని షోలు ఉంటాయో అంత డబ్బు వస్తుంది కదానని, 'కనుక ఈ శాతం ఆ శాతం కలిపి అదే వస్తుంది

ఇక. ఏమి వస్తుంది, ఎంత వస్తుంది? నా పాయింటు ఏమంటే ఈ సెక్షన్ క్రింద ఎక్కడ ఎక్కువ వస్తుందా ఆ సెక్షన్ క్రింద అక్కడ ఎక్కువ వస్తుందా స్పష్ట చేయాలి. అయితే ఇది ఎందుకు తీసుకు వచ్చారు? జేరసారాలకు తీసుకు వచ్చారు. మన ప్రభుత్వం ఎక్కువ డబ్బులు వచ్చే విధానంలో కూడా పని చేస్తున్నది. ఇంతే కాకుండా వ్యర్తులకు కూడా నాలుగు డబ్బులు ఎలా గిట్టుబాటు అవుతాయో అని చూస్తున్నారు. ఇప్పుడు ఏదైనా 13శాతం 14శాతం జనాభా ఉన్నటువంటి థియేటరు ఎక్కువ డబ్బు ఇవ్వవలసి వచ్చినట్లయితే అల్టర్నేటివ్ అరేంజిమెంటు ఉన్నది. కాబట్టి ఏశాతం చొప్పున సంవత్సరానికి ఇవ్వవలసిన డబ్బు తక్కువ వచ్చినట్లయితే అక్కడ ప్రభుత్వ ప్రతినిధి థియేటరు యజమాని లావాదేవీయై ఒక ఎగ్రిమెంటుకు వస్తారు. కనుక ఇద్దరు కలిసి ఎగ్రిమెంటు వచ్చిదానికి చెల్లింపు ఉంటుంది. ఎక్కడ ఇటువంటి ఆలోచన పుట్టింది నాకు అర్థంకావడం లేదు. కాని ఇది అవునా కాదా అని నేను అనుకుంటున్నాను. ఒక చోట ఒక సిస్టం వన్ను విధించేప్పుడు వేరేచోటఇంకో సిస్టం మారడానికి అవకాశం ఉన్నది. టేక్సు వేయరు. టేక్సు అథారిటి ఉన్నప్పుడు అక్కడ అవినీతి, లంచగొండితనం తలెత్తుతాయి. అసలు సేల్సుటాక్సు డిపార్టుమెంటు ప్రభుత్వానికి ఆదాయం కలుగజేసేది. దానిమీద అపవాదు ఉన్నది కదా? ఎటువంటి పరిస్థితులలో ప్రభుత్వం మీద మెదటే ఉన్న అపవాదు ఎక్కువ అవుతుంది. ఈ ఉద్యోగాలలో ప్రవేశించే వారి మీద ఈ అపవాదు వచ్చేట్లు ఉన్నది. అందువల్ల ఇది డిలేటు చేయండి. దీనివల్ల ఆదాయం ఎక్కువ వస్తుంది అనుకుంటే ఇదిఉంచండి. నేను నిజంగా 2వ సవరణ టేక్సు వేయరుకు అనుకూలంగా ఉంటుందని అనుకుంటున్నాను. సవరణ అంగీకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. రంగారెడ్డి:—ఇప్పుడు రెండు స్లాబుల సిస్టం ఇవ్వడం జరిగింది. ఈ రెండవ స్లాబు సిస్టం వారికి ఎక్కువ సౌకర్యం కలుగుతుంది. అనేదాంట్లో ఎటువంటి సందేహం లేదు. అందుచేత ఎక్కువమంది ఈ సంవత్సరం ఇన్ని షోలు వేస్తాము, ఈ స్లాబు రేటు ఇస్తాము అని ఒక ఎగ్రిమెంటుకు రావాలి, అనేటువంటిదే ప్రభుత్వం కోరిక, ఎవరైనా మేము రాము అంటే వారికి ఒక ఆప్షన్ ఇవ్వడం జరిగింది. అందువల్ల ఇందులో నిర్బంధం ఏమీ లేదు. వారికి ఇష్టమైన స్లాబు మొదటిది గాని రెండవది గాని తీసుకోవచ్చు. ఇందులో కంపల్షన్ అన్నది ఉంటే ఇదివరకు మద్రాసు రాష్ట్రంలో కూడా కంపల్షన్ అనిఉన్నప్పుడు లీగల్‌గా కొన్ని ఇబ్బందులు రావడం జరిగింది, అందువల్ల కంపల్షన్ అనేది తీసేసి వారికి ఆప్షన్ ఇవ్వడం జరుగుతున్నది. అందువల్ల దానిని ఇప్పుడు డిలీటు చేసినట్లయితే లీగల్‌గా ఇబ్బంది కలుగజేస్తుంది. కనుక దానివల్ల ఎవరికి ఇబ్బంది లేదు, ఆ యజమాని తనకు ఇష్టం వచ్చిన దానిని ఎన్నుకోవచ్చు.

Mr. Speaker:—The question is:—

"In clause 3 delate new section 4-C"

The amendment was negatived.

శ్రీ వి. శ్రీరామమూర్తి:—మంత్రిగారు రిప్లయి యిస్తూ సజెషన్ బాగా

ఉన్నదని అంగీకరించారు. అటువంటప్పుడు అఫిషియల్ అమెండ్ మెంట్ పెట్టి టట్లయితే నేను విత్ డ్రా చేసుకుంటాను. అది మంచిది అయినప్పుడు వారు అమెండు మెంట్ తీసుకురావచ్చు గదా?

శ్రీ పి. రంగారెడ్డి: —వారు చెప్పిన దానిలో విలువైనది యున్నదని అంగీకరించాను. అనుభవరీత్యా ఎట్లా ఉన్నదనేది తేలుతుంది. ఈ సంవత్సరానికి ఎగ్జిబిటర్స్‌తో నెగోషియేషన్స్ చేసినాము. గనుక ఈ పద్ధతినే వెడదాము. ఈ సంవత్సరం లోపల యిందులో నష్టాలు వచ్చి మార్పు చేసిన దానివల్ల ఆదాయం వచ్చే దానికి ఆస్కారం ఉన్నది అంటే ఆ విధంగా మార్పు తెచ్చినప్పుడు ఎగ్జిబిటర్స్‌కు కష్టం కలుగుతుందని అనేటట్లయితే నేను ఆ మార్పుకు అమెండు మెంటు తీసుకువస్తాను. వారిని విత్ డ్రా చేసుకోమని కోరుతున్నాను.

Sri P. Sriramamurthy:—In view of the clarification given by the Minister for finance, I do not move my amendment.

**Mr.** Speaker The question is: —

Clause 3 do stand part of the Bill.

The motion was adopted and Claused 3 was added to the Bill.

Mr. Speaker: —The question is:..

"Clauses 4 to 10 do stand part of the Bill." The motion was adopted and clauses 4 to 10 were added to the Bill.

Mr. Speaker:— The Question is

Clause 1, Enacting Formula and long Title do stand part of the Bill.

The motion was adopted. Clause 1, Enacting Formula and long Title were added to the Bill.

Sri P. Ranga Reddy:—I Beg to move:—

"The Andhra Pradesh Entertainments Tax (Second Amendment) Bill, 1976 be passed."

Mr. Speaker:—Motion moved.

The question is:—

"The Andhra Pradesh Entertainments Tax (Second Amendment) Bill, 1976 be passed.

The motion was adopted and the Bill was passed.

## STATUTORY RESOLUTION.

Disapproving The A. P. Muttah, Jattu, Hamal and Other Manual Workers (Regulation of Employment and Welfare) Ordinance, 1976.

Sri C. V.K. Rao: Sir, I beg to move:—

That this House disapproves the Ordinance called the

Andhra Pradesh Muttah, Jattu, Hamal and other Manual Workers (Regulation of Employment and welfare) Ordinance, 1976 promulgated by the Governor on 23rd August, 1976."

Mr. Speaker —Motion moved.

శ్రీ సి. వి. కె. రావు:—అధ్యక్షా, రక్షణ లేనటువంటి కార్మికులకు కొన్ని సదుపాయాలు కలుగజేయడానికి ఉద్దేశింపబడినటువంటి శాసనము. అయితే యిది ఆర్డినెన్స్ క్రింద రావడానికి ఎందుకు అభ్యంతరం చెబుతున్నాను అంటే ఈ హౌస్‌కు యివ్వవలసిన ప్రాముఖ్యత యివ్వకుండా అదిఎగ్జిక్యూటివ్‌గా ప్రజల నెత్తి మీద రుద్దడం జరిగింది.కనుకఅది ఆర్డినెన్స్ రూపంలో రావడానికి అభ్యంతరం చెప్పుతున్నాను. ఒకవేళ ప్రాముఖ్యత తగ్గినా ప్రజలకు మేలు చేస్తున్నాము అనేటట్లయితే అమలులోకి వచ్చే విషయాలు తీసుకోండి. అన్ని స్కీమ్స్‌లో కూడినటువంటివే. ఇది అగస్ట్ 23వ తేదీన తీసుకువచ్చి పెట్టారు. అప్పటికే ఉద్దేశ్యం ఉండేటట్లయితే జూలైలో మనం సమావేశం అయినాము. అప్పుడు తీసుకువచ్చి పెట్టవలసింది. అది చేయలేదు. ఇమీడియేట్‌గా ఈ వెల్‌ఫేర్ స్కీమ్స్ ఏమిటి? ఏ విధమైన రక్షణ లేనటువంటి ముఠా కూలీలు, జట్టు, యితర కార్మికులకు ఏమేమి చేస్తున్నామని చెపుతున్నారో 23 వ తేదీ ఆర్డినెన్స్ వచ్చినప్పటినుంచి యిప్పటి వరకు ఏమి చేయలేదు. ఒకవేళ చేసినట్లయితే మాకు తెలియదు. చెప్పమని కోరుతున్నాను. ఇందులో అడ్వయిజరీ బోర్డ్ అని పెట్టారు. కావలసిన వారిని నలుగురిని సర్దుకోడానికి చేశారు. అందుకే ఈ ఆర్డినెన్స్ ఉద్దేశింపబడింది. లెజిస్లేచర్‌ను సైడ్ ట్రాక్ చేయవద్దని చెబుతున్నాను.

## GOVERNMENT BILL.

**The Andhra Pradesh Muttah, Jattu, Hamal and other Manul Workers Regulation of Employment and Welfare) Bill, 1976.**

Sri T. Anjaiah :—Sir, I beg to move :—

"That the Andhra Pradesh Muttah, Jattu, Hamal and other Manual Workers (Regulation of Employment and Welfare) Bill, 1976 be taken into consideration."

Mr. Speaker.. —Motion moved.

శ్రీ టి. అంజయ్య :—నేను మాట్లాడక ముందే అన్ని విషయాలు సి. వి. కె. రావుగారు చెప్పారు. 1962 నుంచి ఒక సర్వే రిపోర్టు కొరకు మన లేబర్ డిపార్టుమెంటు నుంచి నిర్ణయించారు. అటు తరువాత 1965 లోపల బిల్లు తీసుకు రావాలని ప్రయత్నం చేశారు. 1972లో అసెంబ్లిలో యింట్రడ్యూస్ చేయాలని ప్రయత్నం చేశాము. ప్రెసిడెంటు రూల్ అయిన తరువాత ఆ బిల్లు పెండింగ్‌లో పెట్టారు. సెంట్రల్ ప్రభుత్వం వారు యిందులో కొన్ని మార్పులు తీసుకు

రావాలని, రైల్వేలో ఉన్న హమాలీస్‌ను డిలిట్ చేసి మీరే ఈ బిల్లును యింట్రడ్యూస్ చేయాలని చెప్పారు. 20 పాయింట్సు లోపల కార్మికుల పార్టిసిపేషన్ యిన్ ది మేనేజిమెంట్, మినిమమ్ వేజెస్ యివన్నీ ఉన్నాయి. హమాలీస్‌కు యింతవరకు సెక్యూరిటీ ఫర్ ది జాబ్ గాని, వర్కింగ్ అవర్స్ గాని, గ్రాట్యుయిటీ గాని, ప్రావిడెంట్ ఫండ్ అని గాని, మెడికల్ ఫెసిలిటీస్ అని గాని ఏమి లేవు. ఈ ఆర్డినెన్స్ తీసుకువచ్చిన ఉద్దేశ్యం కూడా అందరకు తెలిసినదే. కొద్ది రోజుల నుంచి కార్మికులు ఏవరైనా మాట్లాడినప్పుడు చాలమంది తొందరలోనే ఈ బిల్లు పెడితే బాగా ఉంటుందని చెప్పారు, ఇ దులో రెండు ముఖ్యమైన విషయాలు ఉన్నాయి. అడ్వయిజరి కమిటి, రీజినల్ బోర్డ్సు వేయాలని నిర్ణయించాము. బోర్డు అనేది ఎక్జిక్యూటివ్ అథారిటి. అడ్వయిజరి కమిటి బోర్డుకు కోఆర్డినేషన్, ఏరియా ఆపరేషన్ గురించి వారు రికమెండ్ చేయవచ్చు. But these Hamals are the exploited workers in the country. There are already Acts governing the service conditions of Shops, Agriculture and Industrial Workers. But these Hamals were neglected for so many years. మంచి ఉద్దేశ్యముతోనే ఈ ఆర్డినెన్స్ తీసుకువచ్చాము, కార్మికులు ఏ యాక్టు లోను రావడం లేదు, 14 సంవత్సరాల నుంచి ప్రయత్నం వడుస్తున్నది, ఈ యాక్ట్సు తేవాలని, తొందరగా తెస్తే మంచిగా ఉంటుందనే ఉద్దేశ్యముతో ఆర్డినెన్స్ తెచ్చాము, సభ్యులు మాట్లాడిన తరువాత అన్ని విషయాలు చెపుతాను,

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, ఈ బిల్లు అన్‌ఆర్గనైజ్డ్ లేబరు, 11.00 a.m.
రక్షణ లేని లేబరుకు సంబంధించినది. ఇందులోని షెడ్యూలులో రక్షణ లేని లేబరును నిర్వచించారు. అందువల్ల ఈ బిల్లు ట్రేడు యూనియన్ల రూపంలో కాని మరొక విధంగా కాని రక్షణ లేని లేబరుకు ఉపయోగపడుతుందని మనం అంగీకరించవచ్చును. ఇప్పుడు అమలులో ఉన్న శాసనాలు వారికి ఏ విధంగా వర్తింపు చేయాలనే దానిపై చర్చ తీసుకోడానికి ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది. ఉద్దేశం మంచిదైనంతమాత్రంచేత స్వర్గానికి వెళ్లిపోతామంటే కాదు. ఒకప్పుడు మంచి ఉద్దేశం నరకానికి కూడా దారి తీస్తుంది. ఈ బిల్లులో వెదికి చూస్తే ఇందులో అనుకున్న ఆశయాలు అమలు చేయడానికి అవసరమైన ఏడ్మినిస్ట్రేటివ్ మెషినరీ కనపడడం లేదు. లేబరును చిల్లర మల్లర నెపాలపై ఉద్యోగం నుంచి తొలగించి నరక కూపంలో తోర్రియడానికి వీలులేకుండా చేసిన శాసనాలు కొన్ని ఉన్నాయి. వాటి అమలుకు ఒక డిపార్టుమెంటు ఉంది—లేబరు డిపార్టుమెంటు. ఉన్న శాసనాలను అమలు చేయడానికే లేబరు డిపార్టుమెంటు ఇప్పుడు తగినంత పటిష్టంగా లేదు. అటువంటిది ఈ కొత్త శాసనం క్రింద రక్షణ లేని లేబరుకంతకు రక్షణ కల్పించాలంటే అందుకు తగిన మెషినరీ లేదు. ఏ రూపంలో ప్రభుత్వం దీనిని పటిష్టం చేస్తారో ప్రభుత్వం ఆలోచించవలసి ఉంది. దీని క్రింద కొన్ని స్కీములు తయారు చేయడానికి ఒక బోర్డు—ఐ హోప్ ఇటీజ్ నాట్ ఏ బ్లాక్ బోర్డు—సలహాలు ఇవ్వడానికి ఒక ఏడ్వయిజరీ కమిటీని వేసారు. డ్యూటీలు ప్రిస్క్రైబ్ చేసారు. బాగానే ఉంది. నేను కాదనను. కానీ ఇంటర్నేషనల్ లేబరు ఆర్గనైజేషను

చెప్పిన మూలసూత్రాలను ఆధారం చేసుకొని ఇతర రాష్ట్రాలలో ఉన్న లేబరు శాసనాలను విచారించి ఒక సమగ్రమైన రిపోర్టు సభ్యులకు అందచేసి నట్లయితే సభ్యుల సహకారం పూర్తిగా రావడానికి అవకాశం వుంటుంది. కాజువల్ లేబరులో రకరకాలంటారు. పొలిటీషియన్స్ లేబరు లీడర్స్ క్రింద తయారై లేబరును పీడించే దుస్థితి అన్ని స్థాయిలలోను వచ్చింది. యజమాని, వాని క్రింద కంట్రాక్టరు, సబ్ కంట్రాక్టరు, తదుపరి పొలిటికలు లీడరు ఈ రకంగా ఉంది. మంచి వాళ్లు లేరని నేను అనను. వందలాది కార్మికులు పట్టణాలలో రేవులలో అణిగిపోతున్నారు. వారి సంరక్షణ చాలా అవసరమైనది. వీటి విషయంలో ప్రతిపక్షం వారి సహకారం ఎప్పుడూ వుంటుంది. సందేహించవలసిన అవసరం లేదు. రేవు కార్మికుల విషయంలో సెంట్రలు చట్టం ఒకటి వుంది. కాకినాడ, మచిలిపట్నం వంటి ఇంటర్మీడియట్, మైనర్ రేవులలో పని చేసే కార్మికులు ఉంటారు. డాక్ వర్కర్స్ రెగ్యులేషన్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ చట్టం క్రింద వారికి కొన్ని సదుపాయాలు చేయాలి. కేంద్ర ప్రభుత్వం క్రింద ఉన్న రేవుల విషయంలో వారు చర్య తీసుకోవాలి. ఇంటర్మీడియట్, మైనర్ రేవులలో చాలా అక్రమాలు జరుగుతున్నాయి. మధ్య దళారీలు వారి రక్తమాంసాలు తింటున్నారు. కాళ్లు చేతులు పోయినా ఏటువంటి రక్షణ లేకుండా ఉంటున్నది. అక్కడ ఉండే లేబరు ఆఫీసర్లు నిస్సహాయులుగా ఉన్నారు. బిల్లు ఉద్దేశం మంచిదే కాని దీనిని అమలు చేయడానికి కావలసిన సంపూర్ణమైన శక్తిని మంత్రి గారు ఉపయోగిస్తారని ఆశిస్తు సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. రామశర్మ (దేవరకొండ):—అధ్యక్షా, చాలా కాలానికి ముటా, జట్టు హమాలీ మొదలైన కార్మికుల సంక్షేమానికి బిల్లును ప్రభుత్వం తీసుకు వచ్చింది. ఇందుకు కార్మికశాఖా మాత్యులను అభినందిస్తున్నాను. ఈ చట్టం 14 సంవత్సరాలుగా ఆలోచనలో ఉండి నేటికి వచ్చింది. ఎలాంటి చట్టం లేకుండా కష్టాలకు గురి అయే కార్మికులకు చట్టరీత్యా సంక్షేమం కలిగించే ప్రయత్నం చేస్తున్నందుకు సంతోషించవలసిన విషయం.

(డిప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శాసన సభ సమావేశంలో లేని సందర్భంలో ఆర్డినెన్సును తెచ్చారు. శ్రేయోభిలాషి అయిన సి.వి.కె. రావు గారు దీనికి అడ్డు చెప్పడం సమంజస మైనది కాదని నా అభిప్రాయం.

శ్రీ సి.వి.కె. రావు:—బిల్లు తెచ్చే ముందు ఆర్డినెన్సు ఎప్పుడూ తేవా అంటారా?

శ్రీ బి. రామశర్మ:—దాని స్పిరిట్‌ను దృష్టిలో పెట్టుకోవలసి ఉంటుంది. ఇటువంటి సందర్భాలలో తెచ్చిన ఆర్డినెన్సును వ్యతిరేకించ వలసిన అవసరం లేదు. హమాలీలు చాలా అధ్వాన్నమైన పరిస్థితులలో ఉంటున్నారు. మార్కెటు ఉన్న

ప్రతి ప్రాంతంలోను గోడౌన్లు ఉన్న చోట్ల వారు పని చేస్తూంటారు. బస్తాలు మోస్తున్నప్పటికి వారికి సరిపోయే వేతనం లభించడం లేదు. బస్తాకు 15 పైసలు మాత్రమే ఇస్తారు. ఎక్కువ కాలాలంటే వారిని పనిలోకి తీసుకోకుండా ఉండే పరిస్థితులున్నాయి. యూనియను పెట్టుకుంటే అందువల్ల తొలగించిన ఘటనలు ఉన్నాయి. వారు అనేక బాధలకు గురి అవుతున్నారు. ఈ చట్టాన్ని చాలా 11.10 a.m.
రోజుల తరువాత అయినా తీసుకు వచ్చినందుకు చాలా సంతోషం. దీనిని పగడ్ బందీగా అమలు జరపాలి. వాళ్లకు యూనియన్‌లు పెట్టుకునే హక్కు, వారి సమస్యల కొరకు పోరాడే హక్కు దీని ద్వారా కల్పించడం అవసరం. వారి సమస్యలను చూడడానికి సలహా సంఘాలను ఏర్పాటు చేస్తామని బిల్లులో రూపొందించారు. ఆ సలహా సంఘాలు తాలూకా స్థాయిలో, మార్కెట్ ఉన్న ప్రతి ప్రాంతంలో ఉండి పని చేయవలసిన అవసరం ఎంతైనా ఉంటుంది. అట్లాగే రీజినల్ బోర్డులలో కార్మికుల యొక్క ప్రాతినిధ్యాన్ని రూపొందించి వారి ఇబ్బందు లేమిటి అనేది తెలుసుకొని వాటిని సక్రమంగా పరిష్కరించే పద్ధతిలో ఉండడం బాగుంటుంది. వారికి ఇచ్చే రేట్లు అనేక చోట్ల అనేక పద్ధతులలో ఉన్నాయి. ఒకే పద్ధతిలో మాత్రం లేవు. ఒక చోట 10 పైసలు, ఒక చోట 15 పైసలు ఒక చోట 20 పైసలు ఈ రకంగా ఇస్తున్నారు. ఫుడ్ కార్పొరేషన్‌కి రైతులు గాని షావుకార్లు గాని తీసుకువస్తే వారి దగ్గర 25 పైసలు, ఫుడ్ కార్పొరేషన్ వాళ్లు 15 పైసలు మొత్తం 40 పైసలు మాత్రమే ఇస్తున్నారు. కాని మిగతా చోట్ల ఆ రకంగా ఇవ్వడం లేదు. 15 బస్తాలు నెట్టుకు వెయ్యడం అంటే చాలా ఎత్తుకు తీసుకువెళ్లి వెయ్యాలి. అటువంటి వాటికి వాళ్ల రేట్లు పెంచవలసిన అవసరం ఉంటుంది. ఆ విధంగా రేట్లను పెంచడం ద్వారా వాళ్ల ఇబ్బందులను, వాళ్లు పడుతున్న బాధలను దూరము చేయడానికి అవకాశం ఉంటుంది. దీనితో బాటు వారికి ఇతర పరిశ్రమలలో పనిచేసే సదుపాయాల మాదిరిగా అన్ని సదుపాయాలను సక్రమంగా కలిగించాలి. ఈ చట్టాన్ని కాగితాలమీద కాకుండా దీనిని సక్రమంగా అమలు జరిపించడానికి మంత్రిగారు పూనుకుంటారని, దీనిని సక్రమంగా పగడ్బందీగా జరిపించడానికి కృషి చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి:—ఈ బిల్లును ప్రవేశపెడుతూ మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆఫ్ ఆబ్జక్ట్స్ అండ్ రీజన్స్‌లో స్పష్టంగా ఉంది. "The Government, therefore, constituted a Three-man Committee in 1962 to conduct a survey into the working conditions of such workers and to suggest measures for their welfare including the conditions of their work The said Committee made its recommendations in regard to the redressal of the grievances ot this class of workers and suggested the undertaking of suitable legislation for the purpose. The National Commission on Labour, on the experience of the enforcement of the Maharashtra Mathadi, Hamal and other Manual Workers (Regulation of Employment and Welfare) Act, 1969 commended to other States the passing of similar legislation."

అంటే ఈ కార్మికులు ఈ పనిచేస్తున్నటువంటి చోట్ల వాళ్ళు ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారో, వాళ్ళ సమస్యలు ఎంత తీవ్రంగా ఉన్నాయో అప్పటికే జరిగిన ఆందోళననుసరించి 1962 వ సంవత్సరములో శ్రీమేన్ కమిటీని వేశారు. ఇప్పటికి 14 ఏళ్ళు అయి పోయింది. 1969 వ సంవత్సరంలో వాళ్ళ యొక్క బాగోగులను చక్క బరచడానికి మహారాష్ట్రలో ఒక చట్టాన్ని తీసుకొని వచ్చినారు. ఈ నాటికి మన ప్రభుత్వం అంజయ్య గారి హయాములో కొంచము కళ్ళు తెరచి కేంద్ర ప్రభుత్వము కూడా మహారాష్ట్ర పేటర్న్‌లో దానికి చేయాలి అని అన్న తరువాత మన లేబరు డిపార్టుమెంటు, మన కార్మిక మంత్రిగారు కొంచెము శ్రద్ధ తీసుకొని 15 ఏళ్ళ తరువాత ఈ చట్టం తీసుకువస్తే, అసలు ఇప్పటికే ఆలస్యము అయిందని మనం అంతా ఆందోళన చెందుతూ ఉంటే అది ఇప్పుడే ఎందుకు తెచ్చారు ఇంకా 4, 5 నెలలు ఆగిక అని అనేవాళ్ళు ఉన్నారు అంటే దానిని గురించి ఆలోచించాలి. అసలు ప్రభుత్వమే ఒక కమిటీని వేసిన తరువాత ఒక చట్టము తీసుకురావడానికి 15 ఏళ్ళు నిర్లక్ష్యం చేసింది కార్మికులకు ఇప్పటికీ చాలా ద్రోహం జరిగిందన్న విషయాన్ని మనం గమనం లోనికి తీసుకోవాలి. ఇప్పటికైనా ఇది అంజయ్య గారు తెస్తున్నారు. సంతోషించ వలసిందే. అయితే ఇందులో కూడా స్పష్టంగా లేని విషయాలు కొన్ని ఉన్నాయి హమాలీలుగా జట్టుగా ముఠాగా పని చేసే ఈ కార్మికులు ఎన్ని ఇబ్బందులకు గురి అవుతున్నారో మేము ఈ మధ్య పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీలో వెళ్ళి కొన్ని చూడడానికి వెళ్లాము. అక్కడ మేము తెలుసుకున్నది ఏమంటే ఎవరికీ పని గ్యారంటీ లేదు. ఎవరికీ కనీస వేతనం లేదు. ఎవరికీ ఇంటి వసతి లేదు. ఎవరికీ మెడికల్ సౌకర్యం లేదు. ఎవరికీ గ్రాట్యుటీ లేదు. ఎవరికీ ప్రావిడెంట్ ఫండు లేదు. ఎవరికీ లీవ్సు లేవు. అక్కడ ఏ ఇనుప వస్తువైనా తగిలి ఏమైనా ఏక్సిడెంటు జరిగినా సెట్టు కట్టేటప్పుడు సెట్టు జారి పడిపోయి చచ్చిపోయినా గాని దిక్కూ మొక్కూ లేదు. వర్కుమెన్ కాంపెన్‌సేషన్ లేదు. ఏక్టు లేదు. మెటర్నిటీ బెనిఫిట్ లేదు. గత 50, 60 సంవత్సరాలలో ట్రేడ్ యూనియన్ మూవ్‌మెంట్స్ ద్వారా లక్షలాది కార్మికులు పోరాడి కొన్ని హక్కులు చట్టాల రూపంలో సాధించుకున్నా ఏ ఒక్కటీ కూడాను వాళ్ళకి అనువర్తింప చేయడం లేదు. అందువల్ల ఈ నాడు ఆంధ్ర దేశంలో ఏ కార్మికుడు అయినా కనీస వేతనాలు గాని కనీస వెల్‌ఫేర్ గాని లేకుండా ఉన్నారా అంటే వాళ్ళు ఈ హమాలీలు, ముఠాలు, జట్టులు వాళ్లేనని ఈ ప్రభుత్వం స్పష్టంగా గుర్తించలేదు. ఈ చట్టంలో కూడా, వాళ్ళకు హక్కులు అన్నీ అనువర్తించాలి. అనువర్తించేట్లు చూడడానికి ఎడ్వయిజరీ కమిటీలు బోర్డులు వేస్తున్నాము అన్నారు సంతోషం. ఇప్పటికీ కూడా ఈ చట్టములో లేదని నేను భావిస్తున్నది ఏమిటంటే వాళ్ళకు మినిమమ్ వేజస్ ఎంత కావాలి, ఏ కేటగిరి వర్కర్‌కి ఎంత మినిమమ్ వేజ్ కావాలి అనేది ఏమైనా ఉన్నదా? మంత్రిగారు మినిమమ్ వేజస్ కమిటీ

నిర్ణయిస్తుందని చెప్పవచ్చు. ఈ ఇబ్బందులు ఉన్నాయని 62 లోనే సెంట్రల్ గవర్న మెంటు స్టేటు గవర్నమెంటు త్రీమేన్ కమిటీని వేస్తే కనీసం చట్టమే ఇప్పుడు, 15 ఏళ్ళ తరువాత వస్తూ ఉంటే ఇంక వాళ్ళకు మినిమమ్ వేజస్ ఎప్పుడు నిర్ణయిస్తారు వాళ్ళకు రాబోయేది ఏమిటి? ఫుడ్ కార్పొరేషన్ ఫైనాన్సియల్ కార్పొరేషను మొదలైన గవర్నమెంటు సెక్టారులో ఉన్న గోడౌన్సుని మేము బెజవాడ, నర్స రావుపేట, కాకినాడలలో మేము పి. యు. సి. తరఫున వెళ్ళి పరిశీలించినాము. అక్కడ కార్మికుడు ప్రొద్దుట 6 గంటలకు వచ్చి రాత్రి 10 గంటల దాకా అక్కడే పడుకోవాలి. పని ఉంటుందో లేదో తెలియదు. పని ఉంటే మినిమమ్ వేజస్ ఇస్తారా? వాళ్ళు అందరూ కంట్రాక్టర్లను ఏర్పాటు చేసుకున్నారు. కంట్రాక్టర్లకు ఏమి పని ఇస్తారు. అందులో ఏ మోతాదు ఎంత వర్కర్సుకి వాళ్ళు ఇస్తారు అని మేము ఎక్కడ అడిగినా వాళ్ళు చెప్పేది ఏమిటంటే లారీ ట్రాన్స్‌పోర్టు, వర్కర్స్ వేజస్ కలిపి వాళ్ళకు కంట్రాక్టు ఇస్తారని లారీ ట్రాన్సుపోర్టు క్రింద చాలా అయింది కనుక కూలీలకు ఇచ్చేది 25 పైసలే అని కంట్రాక్టర్ అంటాడని. ఎవరికీ కూడా 3,4 రూపాయల వేతనం రావడం లేదు. మరి వాళ్ళకి పీస్ రేటు నిర్ణయిస్తారా ఎట్లా నిర్ణయిస్తారు? వర్కు లోడును బట్టి నిర్ణయిస్తారా? లేక ఇన్ని రోజులు మినిమమ్ వేజస్ అని నిర్ణయిస్తారా? అది తెలియదు. 15 ఏళ్ళు తరువాత సైనా ఈ బిల్లును తెస్తున్నందుకు నేను అంజయ్యగారిని అభినందిస్తున్నాను. కాని కనీస వేతనాలను గురించి ఇందులో ఏమీ ప్రొవిజన్సు లేవు. కనీస వేతనాలు నిర్ణయించడానికి ఈ ప్రభుత్వము ఏమి చేయబోతోంది? ఏమి ప్రొసీజర్‌ను అనుసరించబోతోంది అనేది మనం గమనంలోనికి తీసుకోవాలి. కొన్ని కమిటీలు బోర్డులు ఏర్పాటు చేస్తున్నాము అన్నారు. రెండు మూడు పరిశ్రమలకు కలిపి గాని, 2,3 చోట్లకు కలిపి గాని ఏర్పాటు చేస్తున్నాము అని అన్నారు. ఆ బోర్డులకు కూడా కొన్ని పట్టణాలు నిర్ణయించారు. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ వేగముగా జరుగుతున్న ఈ రోజులలో సర్కారు జిల్లాలు అన్నిటికీ కలిపి విశాఖపట్టణానికి కూడా మూలనున్న బెజవాడ బోర్డే అంటే ఇప్పుడు ఉన్న లేబరు డిపార్టుమెంటు చూడగలుగుతుందా? వాళ్ళు చేయగలుగుతారా? కాబట్టి ఈ కలిపే సెంటర్స్‌లో విశాఖపట్టణం ఏరియా కలపవలసిన అవసరం ఉంది. అది కూడా డెవలప్ అవుతున్న ప్రాంతం కాబట్టి అక్కడ కూడా ఒక బోర్డు పెట్టడానికి ఒక సెంటర్‌గా చేయవలసిన అవసరం ఉందని నేను మనవి చేస్తున్నాను. క్లాత్ 11-20 a.m.
మార్కెట్స్, టింబర్‌కి సంబంధించినవి, సాల్టు పేన్స్, ఫిషింగ్ ఇండస్ట్రీ ఇవన్నీ షెడ్యూల్‌లో చేర్చారు. ఐరన్ అండ్ స్టీల్ కూడ చేర్చారు. ఇక్కడున్న హమాలీలు సరుకులు వచ్చినపుడు లోడింగ్ అన్‌లోడింగ్ చేస్తూ వుంటారు. వీరికి మినిమమ్ వేజస్ ఏ బేసిస్ పైన తయారు చేయబోతున్నారు? ఎన్ని గంటల పని చూపించాలి? ఎన్ని గంటలు పని చూపిస్తే ఏ రకమైన వేజ్ యిస్తారు? వీరికి మినిమమ్ వేజస్ గ్యారంటీ రావడానికి తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం వున్నది. దానికి ఏ పద్ధతి అనుసరిస్తున్నారో బిల్లులో లేదు. ఏ మెథడ్ నిటీ తీసి,

ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుయిటీ వీటన్నిటి అమలుకు అడ్వైయిజరీ కమిటీలు వేస్తాము అన్నారు. అవి సరిగా అమలు అయ్యేదానికి ఏమి చర్యలు తీసుకుంటారో కార్మిక శాఖా మంత్రిగారు వివరించారు. ఈ బిల్లుని తీసుకొని రావడములో కొంత ఆలస్యమైనప్పటికీ ఇప్పుడు తీసుకొనివచ్చినందుకు దీనిని హృదయపూర్వకముగా బలపరుస్తున్నాను. ఇంకా కొన్ని సవరణలు తెచ్చి కనీస వసతులు కల్గించడానికి ప్రభుత్వము కృషి చేయవలసిన అవసరము వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ అనంత వెంకటరెడ్డి (అనంతపురం):—ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. హమాలీలు గాని ముఠాజట్టుగాని ఎక్కువగా పట్టణాలలోనే నివసిస్తూ వుంటారనేది అందరికీ తెలిసినదే. వీరు చాలా పేదవారు. ఎక్కడా పని దొరకని వారే హమాలీలు గాను ముఠాజట్లుగాను వస్తూ వుంటారు. వీరికి ఒక ఆర్గనైజేషన్ లేదు. వీరు యాంటీ సోషల్ యెలిమెంట్స్‌తో చేరే ప్రమాదము కూడా వస్తూ వుంటుంది. ఏ ఆందోళన జరిగినా వీరిని ఉపయోగించుకుంటూ ఉంటారు. ఇటువంటి వారి సంక్షేమానికి, వారి ఆర్థిక పరిస్థితి బాగు పరచడానికి ఒక చట్టము పరిధిలోకి తీసుకువస్తున్నారు. దానివల్ల వారు చక్కబడతారు. ఏమైనా ఈ బిల్లును తెచ్చినందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను.

శ్రీ సి. హెచ్. పరశురామానాయుడు (పార్వతీపురం):—అధ్యక్షా, ఈ శాసనము చాల ముఖ్యమైనది. చాలా ప్రధానమైనది. ప్రభుత్వము తలపెట్టిన సాంఘిక సంక్షేమ కార్యక్రమాలన్నింటిలో దీనికి నేను ఎక్కువ ప్రాముఖ్యము యిస్తాను. వారి జీవితమంతా సంఘ సేవ కొరకు అంకితము చేసిన కార్మికులకు ప్రభుత్వము సౌకర్యము చేసింది. నిరాధారమైన కార్మికులకు ఆధారము కలుగ చేయడానికి శాసనం చేయడమనేది చాల సంతోషించదగిన విషయము. నా సాంఘిక, రాజకీయ జీవితములో 1934లో మొదటిసారిగా విశాఖపట్టణములో లేబర్ ఆర్గనైజేషన్ ఈ కార్మికుల విషయములో చేశాను. డాక్ వర్కర్స్ యూనియన్, హార్బర్ అండ్ పోర్ట్ వర్కర్స్ యూనియన్‌లను నిర్మాణము చేయడములో మిత్రులు చంద్ర రాజేశ్వరరావుగారు నాకు జూనియర్. మేమందరము కలిసి ఆ కార్యక్రమాన్ని నెరవేర్చాం. వీరికి వున్న రక్షణ అంతా వీరి శరీర శ్రమే. దుస్థితిలో వున్న కార్మికులకు సేవ చేసే భాగ్యము కలిగినందుకు నాకు ఎంతో సంతోషముగా వుంది. ఇప్పటికైనా మంత్రి అంజయ్యగారు నిండైన మనస్సుతో చేసినందుకు వారిని అభినందిస్తున్నాను. వీరు దిక్కు లేనివారు. ప్రొద్దునే వస్తారు. అదే పని చేస్తారు. ఇంటికి పోతారు. ఆ ప్రక్కన డాక్ వర్కర్స్, హార్బర్ అండ్ పోర్టు వర్కర్స్ పని చేస్తు వుంటారు. వారికి జీతము, జాబ్ సెక్యూరిటీ, లీవ్, గ్రాట్యుయిటీ, మెడికల్ ఎయిడ్ ఎన్ని సౌకర్యాలు? ప్రభుత్వోద్యోగి అన్పించుకొనేవారికి, ఇండస్ట్రియల్ ఉద్యోగి అన్పించుకొనేవారికి ఎన్నో సౌకర్యాలు ఇస్తున్నపుడు అంతకంటె ఎక్కువ శ్రమతో సేవ చేస్తున్న వారికి సౌకర్యాలు కలుగచేయవలసిన బాధ్యత ప్రభుత్వము

మీద వుందని మనవిచేస్తున్నాను. మనము వేసే రోడ్లను వీరే వేస్తారు. మనము కట్టే ప్రాజెక్టులలో వీరే పని చేస్తారు. అందువల్ల ప్రభుత్వోద్యోగులకు యిచ్చే సౌకర్యాలు వీరికి కూడ ఎందుకు యివ్వ కూడదు? బోర్డును నిర్మాణము చేసి వారు చేసే వృత్తి, స్థలమును బట్టి సౌకర్యములు కలుగచేయవలసిన అవసరం వుంటుంది. అట్లా చేయకపోతే మంత్రిగారు తన విధిలో లోపము చేస్తున్నారనే చెప్పవలసివుంటుంది. ఒక కార్మికుడు పని చేస్తుంటే కాలు విరిగి పోతే అతనిని ఇంటికి తీసుకువచ్చి దిగపెట్టే దిక్కు లేదు. వారే యింటికి వెళ్లారు. హాస్పిటల్‌కి వెడితే కాలు తీసివేయాలన్నారు. అతను ఒప్పుకొనలేదు. కట్టుకడితే బాగు అయినదనుకోండి. తిరిగి పనిలో చేరాడు. అటువంటివారికి ఏమి రక్షణ యిచ్చారు అని అడుగుతున్నాను. ఈమధ్య ఒక తాపి పనివాడు ఒక ఇల్లు కట్టటానికి వచ్చి అక్కడున్న విద్యుత్‌తీగతగిలి చనిపోయాడు. వాడి దిక్కు చూసేవారు లేకపోయారు. సంఘానికి ఎన్నో విధాల సహాయపడుతున్న ఇటువంటి వారి దిక్కేమిటని అడుగుతున్నాను. ఇటు వంటివారి పట్ల ఇప్పటికైనా ప్రభుత్వం శ్రద్ధ వహించి ఇటువంటి బిల్లు తీసుకు వస్తున్నందుకు నేను మంత్రిగారిని అభినందిస్తున్నాను. బోర్డులు పెట్టారు కాని యాక్టు పొడిగా కన్పిస్తున్నది. దీనిలో పదార్థం తక్కువగా వుంది. ప్రిసైక్బు, గోయింగ్ టు బి ప్రిసైక్బు అనటం జరుగుతున్నది. ఆలోచనలో స్పష్టీకరణ వుండాలి. ఎంతకాలం స్పష్టీకరణ లేకుండా వుంచుతారు? ఇప్పటికే ఎన్నో సంవత్సరాలు ఆలస్యం చేశారు. ఇప్పటికైనా స్పష్టీకరణ చేసి తొందరగా అమలు చేయాలని కోరుతున్నాను. పార్వతీపురంలో ఒక బస్సు ప్రొప్రైటర్‌కు నాలుగు బస్సులు వున్నాయి. 40 మంది పనిచేస్తున్నారు. ఈమధ్య ఓనరుకు కోపము వచ్చి అయిదుమందిని పనిలోంచి తీసేశాడు. వారికి దిక్కేమిటి అని అడుగుతున్నాను. అక్కడ అటెండెన్స్ వుండదు. ఒక రిజిస్టరు వుండదు. గవర్నమెంటు, కమీషనర్ హెల్ప్‌లెస్ కండిషన్‌లో వుంటున్నారు. నాకు అన్యాయం జరిగింది కనుక బస్సు నడపనివ్వను అని ఆ సర్కార్ అంటే మీసా క్రింద అరెస్టు చేస్తారు. కలెక్టరు చెప్పినా నేను వినను అని ప్రొప్రైటర్ అన్నా ఏమీ చేయలేని పరిస్థితి వుంది. అంజయ్యగారిని మీరు చేసేది ఏమీ బాగా లేదు అని నేను అంటే నన్ను అరెస్టు చేయటానికి మీసా పనికివస్తున్నది. అంజయ్యగారి మనస్సు మంచిదే కాని వారు హెల్ప్‌లెస్ కండిషన్‌లో వున్నారు అట్టడుగున వున్న కార్మికునకు పెన్షన్ వుండాలికదా. ఆఫీసులో పనిచేసే బంట్రోతుకు పెన్షన్, గ్రాట్యుటీ, ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యాలు వున్నపుడు పగలల్లా బస్తాలు మోసే కూలీలకు ఏమీ లేకపోవడం అన్యాయం కనుక వారి విషయంలో ఇప్పటికైనా శ్రద్ధ తీసుకున్నందుకు సంతోషం. దీనిని కట్టుదిట్టంగా అమలు చేసి లేబర్‌కు రక్షణ కలుగ చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను. 11-30 a.m.

Sri A. Sriramulu(Eluru):— Mr. Deputy Speaker Sir, I welcome this Bill since it is intended to the protection of the defenceless section of our working people. Mr. Anjaiah our Labour Minister deserves

to be complimented for having brought this Bill. With the recent amendment to our constitution, Legislature has become supreme. Our word is going to be the law and our law cannot be questioned by anybody. That is the supreme power that we have acquired. If our law is to be examined and if it has to be declared invalid, we say that the verdict must be by two-thirds of the Judges sitting in a particular Bench. When we have stipulated a condition that only two-thirds of the Judges on the Bench can declare our law invalid, should we not voluntarily impost a condition that this House should pass a Bill with two-thirds majority. Kindly look at this House Sir. 30 or 40 Members alone are sitting here and we are going to pass this Bill.

This Bill consists of 30 clauses and some of the provisions are repugnant to the Provisions of the Central Act and the whole procedure has been enumerated in some of the clauses of this Bill. The Minister ought to have given us notes on clauses. He should have enlightened this House. We have imposed restriction on the Judiciary and we have almost given a good bye to the doctrine of Judiciaryreview. It is therefore' imperative that we should ourselves exercise a sort of respect and restraint. Such a thing does not seem to happen.

This Bill of 30 clauses is with us and it will be passed within 45 minutes and day-after-tomorrow, either on account of faulty language or incoherence between one clause and the other clause and if the Judiciary strikes down, we should immediately mount an attack on Judiciary saying that Judiciary is encroaching upon our right. It is better, we have a introspection, whether we are devoting our attention to every clause of the Bill that we are passing. Are we simply doing business here? A House which is making law will have to be provided with adequate time. It is unfortunate and most regretable that a Bill of 30 Clauses is now forced upon us to be passed within 45 minutes. I hope the Government would try to observe its responsibilities having acquired the bureacratic and dictatorial powers when every law is passed. I fully support this Bill and I request the Labour Minister to see that this is immediately implemented.

About Ordinances, one wonders whether the Governor's powers have been properly utilised. There need not be any objection to it. My friend Mr. C.V.K. Rao's objection is with regard to the principle. The Legislature should not be ignored though the Government has got extraordinory power to make law. This is a Bill of 30 Clauses and therefore a Session of the Assembly might have been summoned. More and more the Government will have to place reliance on the Assembly

rather than on the extraordinory powers of the Governor. The immediate and the imperative need and it is better the House makes it instead of allowing the bureaucracy to do something and put it in the House. Once again, with these observations, I commend this Bill.

శ్రీ టి. అంజయ్య:- అధ్యక్షా, ఈ బిల్లుపై చాలామంది సభ్యులు చక్కని సలహాలు ఇచ్చారు. అమాల్ సంబంధించిన వెల్ ఫేర్ స్కీములు మినిమమ్ వేజెస్ కాని, మెడికల్ సౌకర్యాలు కాని, ఇటువంటివన్నీ, యాక్టులో కాని, రూల్సులో కాని ప్రొవైడ్ చేయాలని మా ఉద్దేశం. అసలు చాలామంది సభ్యులు బోర్డు ఎడ్వయిజరీ కమిటీ అనే రెండు రెండు సపరేటు ఫంక్షన్స ఉన్నా కాని బోర్డుకు ఉన్న చైర్ మెన్ డిప్యూటీ కమిషనర్ లెవెల్ లో ఒక ఆఫీసరును వేసి ఎంప్లాయిస్, ఎంప్లాయర్స ఈక్వల్ లెవెల్ లో ఉండాలని అభిప్రాయము ఉంది. ఇనిస్పెక్టర్సు పెట్టాలని యీ బోర్డు ఉద్దేశ్యము. ఈ యాక్టులో స్కీమ్సు మేము ప్రభుత్వము తరఫున చెయ్యాలని యీ ఎడ్వయిజరీ కమిటీలో అసంబ్లీ మెంబర్సును, స్టేటు యూనియన్ నాయకులను, ఎంప్లాయీస్ రిప్రజెంటేటివ్స్ను పెట్టాలని ఉన్నది. కాని శ్రీరాములుగారు ఒక విషయం చెప్పారు. కోర్టులు గురించి నేను ఏమీ మాట్లాడదలచ లేదు. సంస్థ యజమానులు పోయి స్టేఆర్డర్సు తెస్తున్నారు. మాకు ఈ విషయంలో చాలా యిబ్బంది కలుగుతోంది. మేము కోర్టులన్నిటాకు చెయ్యాలని మా ఉద్దేశ్యము కాదు. మేము మంచి ఉద్దేశ్యముతోనే ఉన్నాము. కనీసము వేతనాలు విషయంలో మేము యాక్టు పాస్ చేసినపుడు వారు స్టే ఆర్డర్సు తెస్తున్నారు. మేము కోర్టులమీద ఏమీ రిమార్క్స చేయదలచుకోలేదు. కాని మేము ఏ యాక్టు తీసుకువచ్చినా-అసలు మాకు లేబర్ విషయంలో యాక్టులు కావడమే కష్టము. Because it is with the concurrence of the Central Act. We cannot pass unless they approve all these Acts,. అయితే షాప్స యాక్టులు కూడ యిపుడు ఎన్నో కాబోతున్నవి. అందుగురించి యీ బిల్లు కాకముందే ఎడ్వయిజరీ కమిటీలో డిస్కస్ చేయడము జరిగింది. 14 సంవత్సరములనుంచి యీ బిల్లును తీసుకురావాలని ఉద్దేశ్యము ఉండి కూడా సెంట్రల్ గవర్నమెంటు పర్మిషన్ యిచ్చినా ఎన్నో సంవత్సరముల తరువాత యీ బిల్లు తీసుకున్నాము. మేము యీ లేబర్ యాక్టులను కూడా త్వరలో తీసుకురావాలనే ఉద్దేశ్యము మాకు ఉన్నది. అందువల్ల యీ హౌస్ను, యిక్కడ మెంబర్స్ను ఇగ్నోర్ చేసే ఉద్దేశ్యము మాకు లేదు. ఎన్ని రిట్సు కోర్టులో పడిఉన్నవో చెప్పలేము. చిన్న చిన్న విషయాలలో కూడా యీ ఫ్యాక్టరీల యజమానులు కోర్టులకు పోతున్నారు. కార్మికుల యూనియన్స్కు డబ్బు ఉండదు. మేము యిచ్చే లీగల్ ఎయిడ్ చాలా తక్కువ. యజమానులు పెద్దపెద్ద లాయర్సును పెట్టుకుంటున్నారు. అందువల్ల అటువంటి వాటినన్నింటినీ అధిగమించాలని చూస్తున్నాము. మేము మార్కెటింగు మినిస్టరుగారిని అడిగినపుడు దాదాపు 5 వందు మార్కెటులు షాపులు ఉన్నవి. రెండు లక్షల మంది దాకా కార్మికులు ఉన్నారు అన్నారు. 11-40 a.m.

అయితే మూడు లక్షలు అంతకంటే ఎక్కువ కార్మికులు ఉండవచ్చును. అయితే యీ కార్మికులకు ఏవిధమైన సౌకర్యాలు లేవు. వాళ్లు ఏ విధముగాను కూడా లబ్ధి పొందడము లేదు. ఈ షాపుల యజమానులు కంట్రాక్టరులను ఎంగేజ్ చేసు కొని ఎక్కువ లాభాలు వాళ్లు తీసుకొని తక్కువ జీతాలు యీ కార్మికులకు యిస్తు న్నారు. చాలా మంది సభ్యులు కూడా యీ విషయం చెప్పారు. మాకు చాలా సంతోషముగా ఉంది. అందువల్ల యీ బిల్లు యింప్లిమెంటేషన్ విషయం గురించి ప్రభుత్వము తరఫునుంచి నేను హామీ యిస్తున్నాను. మాకు స్టాఫ్ తక్కువ యిచ్చినారు. మా స్టాఫును పెంచే విషయంలో ఆలోచన చేస్తున్నాము. ఈ బిల్లును పాస్ చేయమని కోరుతున్నాను.

Mr. Deputy Speaker:—The question is:

"That this House disapproves the Ordinance called the A.P. Muttah, Jattu, Hamal and other Manual Workers (Regulation of Employment and welfare) Ordinance, 1976 promulgated by the Governor on 23rd August, 1976".

The Motion was negatived.

Mr. Deputy Speaker:—The question is:

"The Andhra Pradesh Muttah, Jattu, Hamal and other Manual Workers (Regulation of Employment and Welfare Bill, 1976. be taken into consideration",

The Motion was adopted and the Bill was considered.

CLAUSES (2 to 30)

Mr. Deputy Speaker:—The question is:

"That Clauses 2 to 30 do stand part of the Bill".

The Motion was adopted and Clauses 2 to 30 were added to the Bill.

SCHEDULE

Sri C.V.K. Rao:—I would like to seek a clarification. ఇప్పుడు ఆ ఎమెండుమెంటు ఇంటర్ మీడియ మాత్రమే. మైనర్ పోర్టుస్‌లో లోడింగ్ అన్‌లోడింగ్ చేసే కార్మికులకుకూడా యిందులో చేర్చడము మంచిది. మంత్రి గారు డాక్ వర్కర్సు యాక్టు 1948 లో వస్తుంది అని సెంట్రల్ యాక్టు గురించి వాళ్లకు ఆ యాక్టు కవర్ చేస్తున్నది అన్నారు. ఆ యాక్టు కవర్ చేసినా అక్కడా కూడా అథారిటీస్ రెండు ఉన్నాయి. సెంట్రల్ గవర్నమెంటు, స్టేటు గవర్నమెంటు ఉన్నాయి. కనుక యీ బిల్లు వచ్చేముందు 1948 లోనే స్వాతం త్ర్యము వచ్చిన మరుసటి సంవత్సరమే కొద్దోగొప్పో స్కీమ్సు ఎవాల్వ్ చెయ్యడము జరిగింది. దాని ఇంప్లిమెంటేషన్ బాధ్యత స్టేటుగవర్నమెంటుమీద పడింది. ఈ

కార్మికులకు తగినటువంటి వెల్ ఫేర్ స్కీములు అక్కడ : ముద్రమునకు సరుకులు తీసుకువెళ్లే వారి—కార్మికులకు తగినటువంటి వెల్ ఫేర్ స్కీములు లేవు. ఏమయినా స్కీములు ఉండినట్లయితే ఇమిడియట్ గా యిమిడియట్ గా ఇంప్లిమెంటు చేస్తారా? ఆ యాక్టు ప్రకారము సెక్షను 4 ప్రకారము స్టేటు గవర్నమెంటు బాధ్యత ఉన్నది. లేకపోయినట్లయితే తక్షణమే సెంట్రల్ గవర్నమెంటు క్రింద కొన్ని ప్రొవిజన్స్ ఉంటాయి. దానిని ఇంప్రూవ్ చేయడానికి స్టేటు గవర్నమెంటు రూల్సు చెయ్యవలిగి ఉంటాయి దానిక్రింద చేస్తారు. అట్లా చేసే యీ అమెండుమెంటును నేను మూవ్ చేయవలసిన అవసరము లేదు. కనుక యీ విషయంలో మంత్రిగారు క్లారిఫయి చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. అంజయ్య:—రావుగారు చెప్పినట్లు సంట్రల్ యాక్టు స్కీము విషయంలో అక్కడ నేను కూడా మాట్లాడినాను. ఇక్కడ లేబర్ కమిషనర్ తో మాట్లాడినాను. దీని విషయంలో చర్చలు జరిగినాయి. లేబర్ జూరిస్ డిక్షన్ లేకున్నా మా యాక్టులో దీని ఇంప్లిమెంటేషన్ విషయంలో యిబ్బందులు ఉంటే లీగల్ గా సెక్రెటరీ గారితో మాట్లాడినాను. ఏదయినా లీగల్ గా యిబ్బంది లేకపోయినా, కేంద్ర ప్రభుత్వానికి యిబ్బంది లేకపోయినా దీని యింప్లిమెంటేషన్ విషయంలో కృషి చేయడానికి నేను సిద్ధముగా ఉన్నాను.

Sri C.V.K. Rao:—Sir, In view of the clarification given by the Minister, I am not moving my amendment which I had given to clause (1).

Mr. Deputy Speaker:—The question is:

"That Schedule do stand part of the Bill."

The Motion was adopted and Schedule was added to the Bill.

Clause 1, Enacting Formula And Long Title

Mr. Deputy Speaker:—The question is:

"That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

The Motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri T. Anjaiah:—Sir, I beg to move.

"The Andhra Pradesh Muttah, Jattu, Hamal and other Manual Workers (Regulation of Employment and Welfare) Bill, 1976 be passed."

Mr. Deputy Speaker:—Motion moved.

(Pause)

The question is:

"The Andhra Pradesh Muttah, Jattu, Hamal and Other Manual Workers (Regulation of Employment and Welfare) Bill, 1976 be passed."

The Motion was adopted and the Bill was passed.

## STATUTORY RESOLUTION

### Disapproving The Andhra Pradesh Shops and Establishments (Amendment) Ordinance, 1976-

Sri C.V.K. Rao:—Sir, I beg to move:

"That this House disapproves the Ordinance called the Andhra Pradesh Shops and Establishments (Amendment) Ordinance, 1976 promulgated by the Governor on 3rd September, 1976."

Mr. Dy.Speaker:—Statutory Resolution moved.

## GOVERNMENT BILL

### The Andhra Pradesh Shops and Establishments (Amendment) Bills, 1976.

Sri T. Anjaiah: —Sir, I beg to move:

"That the Andhra Pradesh Shops and Establishments (Amendment) Bill, 1976 be taken into consideration."

Mr. Deputy Speaker:—Motion moved.

శ్రీ సి.వి.కె. రావు:—ఉపాధ్యక్షా, 3-9-1976న ఈ ఆర్డినెన్సు తీసుకొని వచ్చారు. గత అసెంబ్లీ సమావేశం జూలై నెలాఖరుకు పూర్తి అయింది. అప్పుడే ఇది ప్రివేశ పెట్టబడి ఉంటే కదా. సదరు నిబంధనలు సబబైనవి కావనియు, అవి భారత రాజ్యాంగములోని 14వ పరిచ్చేదమును ఉల్లంఘించుచున్నవనియు తీర్పు చెప్పుచు ఆంధ్రప్రదేశ్ హైకోర్టుయొక్క డివిజను బెంచి అట్టి నిబంధనలను కొట్టి వేసినది. ఇది ఎప్పుడు జరిగిందో నాకు తెలియదు. అప్పటికే ఈ జడ్జిమెంటు వస్తే ఆ జడ్జిమెంటుయొక్క కాపీలను సభ్యులకు అందజేయవలసి ఉంది. సదుద్దేశంతోనే ఈ షాప్సు అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్సు అమెండుమెంటు బిల్‌ను తీసుకొని వచ్చారు. అది మంచి ఉద్దేశమే. చాలా షాపులలో నియమాలను ధిక్కరించి 6 మాసాలు పని చేసిన తరువాత వారిని ఉద్యోగమునుంచి తొలగించి మరల వేసుకొని ఫ్రెష్ ఎప్పాయింటుమెంటు క్రింద చూపిస్తూ గ్రాట్యుటీ ఇవ్వడం లేదు.

వారిని దిక్కులేనివారిగా చేస్తున్నారు. అటువంటి సందర్భంలో ఈ అమెండు మెంటు తీసుకొని వచ్చారు. మంచిదే. అయితే 5 సంవత్సరాలు కంటిన్యువస్ సర్వీసు ఉండాలని అన్నారు. ఇక్కడ హై కోర్టు కొట్టివేసినప్పుడు మీరు సుప్రీం కోర్టుకు ఎందుకు వెళ్ళలేదు? మీరు ఫుల్ బెంచికి వెళ్ళలేదు? మీరు ఫుల్ బెంచికి వెళ్లా... దీని ... దేవిలలో ఎందుకు సెంట్రల్ యాక్టును చూడలేదు? మీరు లేబరుకు సదుపాయం కలుగజేయాలనుకున్నారు, బాగానే ఉంది. 6 మాసాలు పని చేసిన తరువాత వారిని తొలగించి మరల వేసుకుంటూ ఉంటే మీరు ఆ వర్కర్సుకు ఏమి రక్షణ కలుగజేస్తున్నారు? వారిని ఓరిగి ఇంకొకచోట రిహాబిలిటేట్ కలుగజేయడానికి అవకాశం లేదా? కోర్టులు అంటే వారు లోకువ చేయలేదు. వణకుతున్నారు. ప్రజలకు అనుకూలమైన విధానం ఉంటే కోర్టే కాదు ముష్టి వాడు చెప్పినా వినాలి. ఒకసారి గవర్నరుముందు పెట్టి ఇది చేస్తున్నాము అనే దాని కంటె ముందు చర్చిసే బాగుండేది. మీరు ముందే సవ్యంగా చేసిఉంటే దానిని తోసిపుచ్చడానికి అవకాశం ఉండేది కాదు. కోర్టు తోసి పుచ్చింది అన్నప్పుడు దాని స్థానంలో ఎంటువంటి సదుపాయం కల్పిస్తారో చెప్పాలి. కోర్టు జడ్జిమెంటు ఇచ్చిందని చెప్పి ఈ అర్డినెన్సు తీసుకొని రావడం సవ్యంగా లేదు కనుక మంత్రిగారు ఆ వివరణలు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి:—అధ్యక్షా, ఈ అమెండుమెంటు చిన్నదే అయినా కార్మికులకు పెద్ద నష్టం కలుగజేసేది అయింది. ఈ అమెండుమెంటువల్ల చిక్కు సమస్య ఉదయిస్తున్నది. క్లాజు 2లో "(ii) In sub-section 3, for the expression "a gratuity amounting to fifteen days average wages for each year of continuous employment caliculated in the manner provided in the explanation to sub-section (1) ," the expression " a gratuity as provided in sub-section (1),' shall be submitted." ఇక్కడకు వచ్చేప్పటికి ఏమంటున్నారంటే 5 సంవత్సరములకు తక్కువ కాని కాల పరిమితివరకు అవిరతముగా ఉద్యోగములో ఉన్న ఉద్యోగికి సంబంధించి, 15 దినముల సగటు వేతనముల మేరకు గ్రాట్యుటి అంటున్నారు. అసలు షాపుల్లో 5, 6 మాసాలు పని చేసిన తరువాత ఆ వర్కరును తొలగించి వేయడం మళ్లీ పెట్టు కోవడం జరుగుతున్నది. 5 సంవత్సరముల కంటిన్యుయస్ సర్వీసు లేకుండా రిట్రెంచిమెంటు చేస్తున్నారు. అందుచేత 5 సంవత్సరాల కంటిన్యువస్ సర్వీసు అనేదానికన్న బ్రేక్ వచ్చినాసరే 5 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసే గ్రాట్యుయిటీ రావాలనిపెట్టాలి. లేకపోతే ఇప్పుడున్నటు వంటి మేరకు కూడా గ్రాట్యుయిటీ వచ్చే పరిస్థితి లేదు. లేకపోతే ఈ బిల్లు పాస్ అయిన తరువాత ఏ వర్కరును 5 సంవత్సరాలకు మించి సర్వీసులో ఉంచకుండా బ్రేక్ చేస్తారనే విషయాన్ని మంత్రిగారు ఆలోచించాలి. అందుచేత దీనిని లేబరు డిపార్టుమెంటు ఆలోచించి 5 సంవత్సరాలు కంటిన్యువస్ సర్వీసు అనేదానికి బదులు బ్రేక్ ఉన్నా

మొత్తం సర్వీసు లెక్క వేసి 5 సంవత్సరాలు ఉంటే గ్రాట్యుయిటీ ఇవ్వాలనే సవరణ తీసుకొని రావాలి. షాప్సు అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్సులో ఉన్న వర్కర్సుకు గ్యారంటీ ఆఫ్ వర్కు, గ్యారంటీ ఆఫ్ సర్వీసు ఉండే పరిస్థితిని కలుగజేయాలి. అక్కడ సెలవుల రోజులలో కూడా పని చేయి చే పరిస్థితులున్నాయి. వాటన్నింటిని గ్యారంటీ చేస్తూ చేయాలి. ఇదివరకు ఉన్నటువంటి కన్సల్టేటివ్ కమిటీలకు బదులు మినిమం వేజెస్ కమిటీలను వేసారు. ఆ కమిటీలలో వీరి పరిస్థితులను స్టడీ చేసి వాటిని మెరుగు పరచడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. అంజయ్య:- అధ్యక్షా, ఇప్పుడు తీసుకొని వచ్చినటువంటి అమెండుమెంటు చాలా ముఖ్యమైనటువంటిది. మన రాష్ట్రంలో దాదాపు ఒక లక్ష 50 వేల షాపులు ఉన్నాయి. వాటిలో 20 లక్షల వరకు వర్కర్సు ఉన్నారు. 1972, గ్రాట్యుటీ చెల్లింపు చట్టములో అయిదు సంవత్సరముల నుండి పది సంవత్సరముల వరకు ఉండునట్లు కనీస కాలపరిమితి నిర్ణయించబడగా, రాజీనామా సందర్భములో సహితము గ్రాట్యుటీ పొందుటకు కనీసము 6 మాసముల నిరంతరాయమైన సర్వీసు ఉండవలెనని, 1966, ఆంధ్ర ప్రదేశ దుకాణములు, సంస్థల చట్టములోని 40వ విభాగపు /3/వ ఉప విభాగము యొక్క నిబంధనలు నిర్ణయించినవి. సదరు నిబంధనలు సబబైనవి కావనియు, అవి భారత రాజ్యాంగములోని 14వ పరిచ్ఛేదమును ఉల్లంఘించుచున్నవనియు తీర్పు చెప్పుచు ఆంధ్ర ప్రదేశ హైకోర్టుయొక్క డివిజను బెంచి అట్టి నిబంధనలను కొట్టివేసినది. అందుచే ఇప్పుడు ఈ అమెండు
12 00 Noon మెంటు తీసుకొని వస్తున్నాము. జడ్జెస్ మంచి ఏక్టును కూడా కొట్టేసారు. వాళ్ళను ఛాలెంజి చేయడం లేదు. వాళ్ళు ఏ ఉద్దేశం ఉన్నా కాని కోర్టుల లోపల వర్కర్సుకు ఉన్న డిమాండ్సును క్రిమినల్ ప్రొసీజరుగా ఆలోచించుకొని టూమచ్ లీగల్‌గా పోయి, దిస్ ఈజ్ రిలేటింగు టు ఓన్లీ ప్రొడక్షన్ అండ్ సర్వీసెస్, దానివి వాళ్లు ఆలోచించుకుంటే బాగుంటుంది. కానీ దీన్ని వాళ్లు లీగల్‌గా తీసుకువచ్చి కార్మికులకు వచ్చే సౌకర్యాలను కొట్టేసినప్పుడు మేము బాధపడుతున్నాం. లేకుంటే ఇన్‌డిసిప్లిన్‌గా ఉన్నారు, వాళ్లు ఏమన్నా చేస్తున్నారు అన్నప్పుడు ఫ్రయ్ ఆర్ రిఫరింగ్ టు ఇండివిడ్యుయల్ ట్రిబ్యునల్సు. బట్ ది ఏక్ట్ ఈజ్ ఓన్లీ బెనిఫిటింగ్ వర్కర్సు. అందుగురించి వాళ్లు అప్పుడప్పుడు కోర్టులలో ఈ సెక్షన్ ఒక విధంగా అర్థం చేసుకొని హైకోర్టులో కొట్టేసారు. అప్పుడు చాలామంది కార్మికులు ఆందోళన చేసారు. చాలామంది సెంట్రల్ గవర్నమెంటుతోటి అక్కడ ఖాదిల్కర్ గారు మంత్రిగా ఉన్నప్పుడు, ఇక్కడ రఘునాథరెడ్డిగారితో చెప్పారు. మా లేబర్ కమీషనర్‌గారు, సెక్రటరీగారు ఢిల్లీ ప్రభుత్వంతో మాట్లాడిన తర్వాత దానిని ఒప్పుకున్నారు. అందుగురించే మా ఉద్దేశ్యం ఏమంటే చాలామందికి ఈ ఏమెండుమెంటు నుంచి కవర్ అవుతున్నది. అందువల్ల దీనిని పాస్ చేస్తారని ఆశిస్తున్నాను.

Mr. Deputy Speaker: —The question is:

"That this House disapproves the Ordinance called the Andhra Pradesh Shops and Establishments (Amendment) Ordinance, 1976 promulgated by the Governor on 3rd Septemer, 1976 "

The Motion was negatived.

Mr. Deputy Speaker :—The question is:

"That the Andhra Pradesh Shops and Establishments (Amendment) Bill, 1976 be taken into consideration"

The Motion was adopted.

Mr. Deputy Speaker:—The question is:

"The Clause 2 and 3 do stand part of the Bill."

The motion was adopted and Clauses 2 and 3 were added to the Bill.

Mr. Deputy Speaker:—The question is:

"That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

The motion was adopted and Clause 1, Enacting Formula and long Title were added to the Bill.

Sri T. Anjaiah:— Sir, I beg to move:

"That the Andhra Pradesh Shops and Establishments (Amendment) Bill, 1976 be passed."

Mr. Deputy Speaker:— Motion moved.

(Pause)

The question is:

"That the Andhra Pradesh Shops and Establishments (Amendment) Bill, 1976 be passed."

The motion was adopted, and the Bill was passed.

## STATUTORY RESOLUTION

### Disapproving the Hyderabad Municipal Corporations (Amendment) Amending Ordinance, 1976

Sri C.V.K. Rao:—Sir, I beg to move:

"That this House disapproves the Ordinance called the Hyderabad Municipal Corporations (Amendment) Amending Ordinance, 1976 promulgated by the Governor on 2nd September, 1976."

Mr. Deputy Speaker:— Statutory Resolution moved.

## GOVERNMENT BILL

### The Hyderabad Municipal Corporations (Amendment) Amending Bill, 1976,

Sri Challa Subbarayudu:— Sir, I beg to move

"That the Hyderabad Municipal Corporations (Amendment) Amending Bill, 1976, be taken into consideration."

Mr. Deputy Speaker :—Motion moved.

Mr. Deputy Speaker:—Mr. Syed Hasan will move his amendment to Clause 2 of the Bill.

Sri Syed Hasan:—Sir, I beg to move:

In Clause 2 for the words extend beyond the 30th September, 1977. substitute the following:—

"Extend not beyond six months from the date of its passing by the State Legislature."

Mr. Deputy Speaker:—Amendment moved.

Sri C.V.K Rao.—Mr. Speaker Sir, this Ordinance is issued to postpone elections. Time and again in the Press as well as on the floor of the House, the Government committed and assured the House that the elections for the Hyderabad Municipal Corporation will be conducted and time and again they have been postponing. It is a very unfortunate state of affairs. For every thing , they would like to take shelter under what is called "Emergency". I hope the Government will not resort to this measure any more and when you once make any assurance on the floor of the House, it is proper for the Government that they have got to implement it. If the Minister who is responsible to this House on this particular thing cannot implement it, what is that we have to do? He has got to respect and honour the House. It is an unfortunate that if this sort of postponment of elections would be there, the people will lose confidence in the Government. It is a State Capital and the entire State Administration is set up here and you must see that a democratic organisation exists here, whatever may be the difficulties or defects of the organisation,

We have to respect the local body administration. There should be a Local Body Administration and elections should be held. If there are any defects, you should be in a position to cure.

With these few words, I thank you very much for giving the Opportunity.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ (ఖమ్మం):—అధ్యక్షా, ఈ బిల్లు హైదరాబాదు కార్పొరేషన్‌కు సంబంధించినటువంటిది. స్పెషల్ ఆఫీసరు పరిపాలన కొనసాగించడానికి ఆర్డినెన్సు స్థానే తీసుకువచ్చిన బిల్లు. 1970కి పూర్వం కార్పొరేషన్‌లో ఉన్నటువంటి వ్యవహారాలు, అక్కడ ఉన్న అవకతవకలు దృష్టిలో పెట్టుకొని లోకనాథం ఒక రిపోర్ట్ ఇవ్వడం, దానిమీద కార్పొరేషన్ రద్దు చేయడం, తర్వాత స్పెషల్ ఆఫీసరు పరిపాలన ఇప్పటివరకు జరగడం జరిగింది. ఆనాడు ఆ రిపోర్టులో ఇన్ని అంశాలు నిజంగా దానిని బాగుచేయడానికి బదులు ఇంకా దానిని పెండింగులో ఉంచి స్పెషల్ ఆఫీసరు పరిపాలన జరిపించడం అంటే ఈ నగరంలో ఉన్న లక్షలాది ప్రజలకు ఏమి న్యాయం కలుగజేస్తున్నది అర్థం కావడంలేదు. దేశంలో పెద్ద పెద్ద ఎలక్షన్స్ జరపలేకపోయినా మంత్రిగారు చెప్పిన ఉద్దేశ్యం చూసినా ప్రజలలోకి పోవడానికి ధైర్యం లేదు అనిపిస్తుంది. నిజంగా ఈ ఎన్నికలు జరపకుండా ఎందుకు ఆపాలో, ఎందుకు తాత్సారం చేస్తున్నారో అర్థం కాకుండా ఉంది. ఈ 6 సంవత్సరాల కాలంలో నిజంగా చూస్తుంటే ఆనాటి పరిస్థితులకు బాధ్యత చల్లా సుబ్బారాయుడుగారు తీసుకొన్నారు. వారు కూడా ఇది ఎట్లా నిర్వహించాలి, దీని అజమాయిషీ ఎలా ఉంచుకోవాలి అని భగీరథ ప్రయత్నంలో ఉన్నట్లు అర్థం అవుతోంది. ఈ నగరాన్ని తీర్చి దిద్దడానికి తీసుకున్న చొరవలు, ఆంతర్యాలు అనేక పర్యాయాలు వారు చెబుతున్న మాటలలో అర్థం అవుతున్నాయి. ఇటీవలి కాలంలో కొన్ని విచిత్రమైన పరిణామాలు జరుగుతున్నాయి. మన ప్రధాన మంత్రి పేదవారికి జీవనోపాధి కలగడానికి 20 సూత్రాల పథకం ప్రవేశ పెట్టారు. లక్షలాది పేదవారు ఏదో రకమైన వృత్తులు అలవాటు చేసుకొని బ్రతుకుతున్నారు. వారి బ్రతుకులని బజారుపాలు చేయడానికి ఉద్దేశ్యం ఇందులో ఉంది. ఒక చిన్న విషయం ఆలోచిద్దాము. చెట్లు నాటే కార్యక్రమం ఒకటి వచ్చింది. దేశవ్యాప్తంగా వచ్చింది. మన నగరంలో కూడా వచ్చింది. దీనిపైన 12 లక్షల రూపాయలు దాకా ఖర్చు పెట్టడం జరిగింది. అతివృష్టి అనావృష్టికి వేసిన మొక్కలన్నీ ఎండిపోయాయి. ముందు దానిని ఇటుకలతో కట్టారు. తర్వాత వైరుతో కట్టారు. వీటికి నీళ్లుపోసి చూసే దిక్కు లేదు. నగర పరిపాలన ఇది. ఇది మంచి పరిస్థితి కాదు. హుసేన్ సాగరులో తుంగ తీసే కార్యక్రమం ఉంది. ముందు దీనిని వాటర్ వర్క్సు భరిస్తారు అన్నారు. తర్వాత మునిసిపాలిటి భరించాలి అన్నారు. దీనిని అడగవలసినవారు ఎవరు? మంత్రిగారు, స్పెషల్ ఆఫీసరు ఏమి చేస్తున్నారు. ఈ ఆర్థిక అరాచకత్వాన్ని వాస్తవంగా పరిష్కరించడానికి ఎన్నికలు ఒక్కటే మార్గం. ఎన్నికలు జరిపించకపోతే లాభం లేదు. ఇట్లా 12.10 p.m.

వాయిదా వేయడంలో అర్థం లేదు. చల్లా సుబ్బారాయుడిగారి కాలంలో ఆ నాటి నుంచి ఈ స్థితి ఉన్నది. అది బాగు చేయడానికి ఏదో రకంగా తప్పుకుందాం అనుకొంటున్నారు. తప్పుకోవలసిన పని లేదు. వాతావరణం అంతా మనకు అనుకూలంగా వున్నది. మీరు వెనక్కు పోవలసిన అవసరం లేదు. ఇంకా దీనిని స్పెషల్ ఆఫీసరు పాలనలో వుంచి అధ్వాన్నం చేయకూడదు. అన్యాయం చేయకూడదు. ఎన్నికలు జరపాలి. ఇది చిన్న విషయం. దీనికి ప్రాముఖ్యత ఎంతో వుంది.

12.20 p.m. Sri Syed Hasan (Charminar):--Mr. Deputy Speaker Sir, you may recall the speech of Smt. Indira Gandhi while addressing the Press Conference. She said that in view of the present circumstances the Assembly and Parliament elections could be held after sometime and that the time for them might be extended. In case of Panchayat Samithis and Zilla Parishad the elections would be held shortly. The same analogy could be followed for Municipalities and Corporation. In clause 2 it is stated "extend beyond the 30th September, 1977". It should be substituted as "extend not beyond six months from the date of its passing by the State Legislature.". They anticipated the emergency to continue. They wanted this state of affairs to continue. It is a malicious effort on the part of the Government to continue these state of affairs in the state without holding elections for the Municipalities or the Corporation. I would invite your attention to Lokanadham Report, the circumstances as stated by him for the Supercession of the Corporation. If you compare that with the last six years after the special Officer took over, you will find more such circumstances. The posts of Special Officers should be abolished immediatly. It should be superceded by an elected body i.e. the Corporation. The present incumbent is still continuing from a long time. The conditions have turned from bad to worse. The conditions are not improving in any way. I will tell you more elaborately. I would like to draw your attention as to what is being done now to create hygienic conditions and to provide better sanitation. Nothing has been done, Somewhere during 1950 the labour were appointed keeping in view the population. Now it is 1976. So many colonies have been increased in view of the increase in population. Hygienic conditions are not properly maintained. Nothing is done and there is no programme, no future schemes are prepared.

There is another most important aspect and it is the beautification of the city. It is done by spending money. It is done without any planning or any scheme, without keeping in view the needs of the citizen. I quote certain instances. On plantation of tress Rs, 12 lakhs were spent. First brick structure was

made which costs Rs. 105 each. It was removed within a month. Later they introduced wire mesh which costs Rs. 200 each. Altogether Rs. 305 was spent. In some places Tar tins are kept which costs Rs.75 each. In addition to this you will find hanging of flower plants pots hung on every electric poll from Charminar to Secunderabad. No water is provided. The rain was not sufficient. Therefore it had not taken any roots. Till to-day whenever we ask, they say we are arranging far water 'but so for nothing is done. All this Rs. 12 lakhs has gone waste. This point cannot be denied. About beautification of the city some slogans were put on boards as 'keep your city beautiful', 'it is a city of garden'. These advertising agencies have told us that Corporation is harassing them. They say 'unless you put it on boards you will not be allowed to have your own advertisements. They are harassed in this way. They have also suggested a colour scheme stating that a particular colour should be the background. Such is the harassment of these people. You will find from this as to how the money is squandered. Many functions are held. In all the functions the important person whom inaugurates, is the Chief Minister. The person who presides over that function is a Minister. What purpose it serves has to be seen. In what way it helps or serves the tax-payer? The Minister has to explain this.

About the old city, the old city is neglected. ... and the Minister made joint inspections. There were admission by the Minister and the Chief Minister. All of them have admitted that it is in bad condition but nothing is done to keep the city clean or to give some facilities to the tax-payer. Even the roads are not in good condition. You need not use a microscope to find the flatness of the road. There are so many pit holes. There is 20-Point Economic Programme of the Prime Minister. You will find here the special officer in connivance with the other officer in the name of clearing encroachments had removed the small vendors. They were removed from Ekminar Masjid, Nampally forcibly. I agree with the Government that the encroachments had to be removed, but some provision or alternative arrangement should be made to those people. They have no source of livelihood. Near Lata Talkies all Muslim vendors were removed, near Pathergatti and Near Afzalgunj all Muslims were removed. In all these places the minority people are affected and not well-to-do people. The whole day they struggle in sun and rain. These people are affected. I don't know under whose orders the Special Officer is doing this. How can you snatch their livelihood without providing alternartive arrangements

to them. Why not you go to Sultan Bazar. Because they will snatch you with the kurta and they will pull you, that is why you don't go there. These have-nots have no approch, no say. I wish these things should be brought to the notice of the Prime Minister. The Chief Minister said that the Miralam Mandi would be extended. Two years passed since he inspected, but for Chikkadpally a big market is constructed. Two lakhs of rupees was spent for temporary market for the hawkers. What is the result of this huge expenditure. They have spent more than a lakh of rupees but the water Hycinth was not removed.

About the programmes of the Minister, as we all know it is a very secret tour programme. Nothing comes in the paper. All time he will be either at Anantapur or at Tirupati. He deserves to be made as Endowments Minister than Municipal Minister. He spends most his time there and his programmes are kept secret. He himself has said in the Telugu paper which my friend is going to read. He said that his portfolio be given to Mr. Rahmatali or to Mr. Anjaiah. He is voluntarily offering. It is better to take.

12.30 p.m. About the honesty of the Special Officer, I would like to point out some facts, to the House. Government has sanctiond Rs. 50,000/- to hold the All India Mayors' Conference. If special audit is done, it will come out that how much money was misused.

According to the rules, Special Officer, MCH has got the authority to use one car, all the time. But another car is also alloted exclusively for his family. Very recently, his son has acted in a drama at Ravindra Bharathi where I have seen number of vehicles belonging to MCH.

In one case he has neglected to justify the payment but in another case, where a Muslim was involved, he kept the file with him for one year. These are the conditions prevailing in the Corporation.

I request that my amendments may be accepted. Thank You.

శ్రీమతి జె. ఈశ్వరిబాయి:—అధ్యక్షా, 'నేను ఈ బిల్లును వ్యతిరేకిస్తు మాట్లాడుతున్నాను. మంత్రిగారు ఈ శాసనసభలోనే అనేకసార్లు ఎన్నికలు జరుపుతామని చెబుతూ వచ్చారు. ఎన్నికలు జరిపే సమయం ఇంకా రాలేదేమో అనుకుంటాను. 1969 లో లోకనాథం రిపోర్టును ఆధారం చేసుకుని, తెలంగాణ వుద్యమం జోరుగా జరిగే కాలంలో, సూపర్సీడ్ చేయడం జరిగింది. ఎప్పటి కప్పుడు ఎన్నికలు జరుపుతామని చెబుతూ పొడిగించుకుంటూ వస్తున్నారు. ఎందుకు పెట్టడం లేదని అడుగుతున్నాను. ఈ విధంగా దొంగ మాటలు ఎందుకు

చెబుతున్నారని అడుగుతున్నాను. నేను చెప్పే దానిలో అబద్ధం వుంటే కాంట్రడిక్టు చేయమని అడుగుతున్నాను. ఎన్నికలు పెడతామని ఈ సభలోనే అనేక సార్లు చెప్పారు. ఎన్నికలంటే భయమా? స్పెషల్ ఆఫీసరును రెండు సంవత్సరాలు మాత్రమే పెడతామని అన్నారు. తరువాత ఎన్నికలు జరుపుతామని అన్నారు. స్పెషల్ ఆఫీసరు ఏమి చేస్తున్నాడని అడుగుతున్నాను. సంపాదించుకునే దానికంటే చేసే పని లేదు. ఇప్పుడు యింకా ఎక్కువ కాలం కావాలని అడుగుతున్నారు. ఇది ప్రజారాజ్యం అవుతుందా అని అడుగుతున్నాను. టాక్స్ పేయర్స్ మనీ ఏమి చేస్తున్నారు? రోడ్ల గతి ఎట్లా వుందో చూడండి. నేను స్పెషల్ ఆఫీసరును తీసుకువెళ్లి చూపించాను. డ్రైనేజి, రోడ్లు ఎక్కడా పని జరగడం లేదు. శాంతనయే డబ్బు అంతా ఎవరి పాకెట్లలోనికో పోతున్నది. వార్డులనుంచి మెంబర్లు ఎన్నికైతే వారి వారి వార్డులకు కావలసిన పనులకై పోట్లాడి చేయించుకుంటారు. కార్పొరేషను ఎన్నికలు కాని జిల్లా మునిసిపాలిటీల ఎన్నికలు కాని పెట్టకపోవడానికి కారణం ఏమిటి, ఎప్పుడు పెట్టబోతున్నారని అడుగుతున్నాను. స్పెషల్ ఆఫీసరు సికిందరాబాదు వారానికి ఒకసారి వచ్చి రెండు గంటలు కూర్చుని పోతాడు. ఆఫీసులో ఎక్కడా దొరకడు. వుత్తరం వ్రాస్తె జవాబు వుండదు. మంత్రిగారికి వ్రాసినా జవాబు వుండదు. సెక్రటరి రామక్రిష్ణ గారికి లెటరు వ్రాస్తె జవాబు లేదు. పేదవాడు గుడిసె వేసుకుంటే వాని బొంగులు గుంజడానికి చూస్తారు. లక్షలు పెట్టి కట్టే వాళ్లను ముట్టుకోరు. చిలకలగుడలో రెండు మూడు లక్షలు ఖర్చుచేసి షాపులు కట్టించారు. అక్కడ గాడిదెలు పడుక్కుని దొర్లుతున్నాయి. ఒక్క దుకాణం కూడా లేదు. జూదం ఆడుకుంటున్నారు. ఎవరి పైసలని అడుగుతున్నాను. మంత్రుల డబ్బా? వారు చెమటోడ్చి తెచ్చారా? టాక్స్ పేయర్స్ కట్టలేక చచ్చిపోతున్నారు. ఎక్కడైనా వీధులలో లైట్లు వెలుగుతున్నాయా? టాప్స్ ఉంటున్నాయా? రోడ్లు సరిగా వున్నాయా? డస్టు బిన్స్ వున్నాయా? వాసను గారు చెప్పినట్లు, మంత్రి గారు ఇక్కడ వుండనే వుండరు. ఎక్కడ వుంటారో? ఆఫీసుకు వెడితే ఎప్పుడూ లాక్‌డ్. ఒకసారి మొన్న కనిపించారు. చెట్లునాటడానికి 12 లక్షలు ఖర్చు చేసారు. వాటికి నీరు పోసే దిక్కు లేదు. ఒక ఇటుకతో కట్టారు. దానితో నిలుస్తుందా? ఇదంతా ప్రజల డబ్బు కాదా? దీనిని ఎవరు సూచించారో తెలియదు. స్పెషల్ ఆఫీసరు గడువును పొడిగించకూడదని చెబుతున్నాను. వారు ఏ పనీ చేయరు. ఢిల్లీకి పోతారు. ఫస్టు క్లాస్ హోటల్సులో వుంటారు. వెంగళరావు గారు సభలోనికి వచ్చారు కనుక మరల చెబుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు:— నేను ఇక్కడ లేకపోయినా అక్కడ నుంచే వింటాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:— ఎన్నికలు ఎందుకు పెట్టరు? వచ్చిన భయం ఏమిటి అని అడుగుతున్నాను. సికిందరాబాదులో ఒక్క రోడ్డు కూడా బాగాలేదు,

హైదరాబాదు సిటీలో ఒక్క రోడ్డు కూడా బాగాలేదు. చెత్త నిండి పోతోంది. ఎవ్వరు దిక్కులేదు ప్లాను శాంక్షను కావాలంటే బ్లాక్ నోట్లు లేకుండా శాంక్షన్ కాదు. చేసేవాడు ఎక్కడ నుంచి తెస్తాడు. ముఖ్యమంత్రి గారికి ఎవరైనా అర్జీలు ఇవ్వడమే తెలుస్తుంది. ఈ సంగతి మీకూ
12.40 p.m. తెలుసు తెలియదని కాదు. ఏదో అపోజిషన్‌వాళ్ళు చెప్పుకోనీ అనుకుంటారు ఓపెన్ కరప్షన్. ఇది ఓపెన్ సీక్రెట్. ఇచ్చినవాడు చెప్పుకోడు వానికి ఏదో పని అవుతుంది కనుక అతడు చెప్పుకోడు. సూపర్ వైజర్స్ ఇనా రెజ్ కన్‌స్ట్రక్షన్స్‌ని ఎన్‌కరేజి చేస్తారు. మీ కెందుకు మీరు కట్టండి. ఏదో కొంత ఖర్చుపెట్టి చేసేయవచ్చు అంటారు. నేను కొంత మంది పైన కంప్లయింటు వ్రాశాను. వీటన్నిటికీ కారణం అక్కడ ఎలక్టివ్ బాడి లేక పోవడమే. అందుచేత ఎలక్షన్స్ గురించి మీరు ఈ రోజు గట్టిగా చెప్పి ఆ మాట పైన నిలబడతారని నేను అనుకుంటున్నాను. ఎలక్షన్స్ అప్పుడు పెడతాము ఇప్పుడు పెడతాము అని మీరు 10 సార్లు చెప్పారు. మేము ఏదో అపోజిషన్ నుంచి మాట్లాడుతున్నాము అని అనుకోకండి. ఈ సారి మీరు చెప్పిన మాట నిలబడకున్నట్లయితే బాగుండదు.

శ్రీ కె. రంగదాస్ (కొల్లాపూర్)—అధ్యక్షా, మన సుబ్బారాయుడుగారు ఆచార ప్రకారంగా ఈ రోజు మళ్లీ 1 సం. 28 దినాలు ఎక్స్‌టెన్‌షన్, స్పెషల్ ఆఫీసర్‌కి కోరుతూ ఈ బిల్లు ప్రవేశ పెట్టారు. మొత్తం మీద వీరు ఈ శాఖలో తృప్తిగా ఉన్నారో లేదో నాకు తెలియదు గాని కష్టపడి ఎక్స్‌టెన్‌షన్స్ తీసుకు వచ్చి ఎలక్షన్స్‌ని వెనక్కు పెట్టడం వారికి పరిపాటి అయిపోయింది. ప్రతి దానికి ఎమర్జన్సీని అడ్డు పెడతారు. ముఖ్యమంత్రి గారికి తెలుసు మనకు తెలుసు, మంత్రి గారికి తెలుసు. దేశంలో మన రాష్ట్రం ఉన్నంత ప్రశాంతంగా ఇంకొక రాష్ట్రం లేదు. ఎమర్జన్సీ అసలు మన రాష్ట్రంలో ఎందుకు ఉంచుకోవాలో నాకు మాత్రం అర్థం కావడం లేదు. నిజంగా ఎమర్జన్సీని మన రాష్ట్రంనుంచి తొలగించమని ప్రధాన మంత్రి గారికి కూడా చెప్పి ఎమర్జన్సీ లేకుండా చేసి చాల మంచిగా న్యాయంగా ప్రజలు ప్రభుత్వము నడుస్తోందని అనిపించుకొనే గౌరవం తెచ్చు కొనే దానికి మనం ప్రయత్నం చెయ్యాలి గాని ఏమి అటువంటి పరిస్థితులు లేని ఈ రాష్ట్రంలో అనవసరంగా ఈ ఎమర్జన్సీని ప్రతి బిల్లులో తీసుకు వచ్చి పెట్టి దానిని అప్రతిష్టపాలు చేయడం మనలను అప్రతిష్టపాలు చేయడం మాత్రం సరి అయినది కాదు. ఈ బిల్లును ప్రవేశ పెడుతూ "During the continuance of the Emergency, the State Government have reviewed the position in regard to the holding of elections to the Municipal Corporation of Hyderabad and have decided to postpone the conduct of elections to the Municipal Corporation of Hyderabad, keeping also in view the adoption by the Municipal Corporation of Hyderabad of the Legislative Assembly Electoral Rolls which are being brought upto date."

ఇవి ఏమైనా సరి అయిన కారణాలా? ఎలక్టరల్ రోల్స్ ప్రతి సంవత్సరము ఆ శాఖ తయారు చేస్తూ పోతూనే ఉంది. మీరు ఏదైనా ఎలక్షన్స్ జరుపుకోవడానికి లేకపోతే మరి ఏదైనా అప్టుడేట్ గా కావాలి అనుకుంటే ఎక్కడైనా మీ ముఖ్యులు ఉన్న ప్రాంతాలు ఉంటే కొన్ని తొలగించే ప్రయత్నాలే చేస్తారు తప్ప మరేమి లేదు. ప్రతి సంవత్సరం ఎలక్టరల్ రోల్స్ చేర్పులు తుడుపులు పెడుతున్న సందర్భంలో 4 సంవత్సరాల నుంచి మంత్రులు ఏదో మాట చెబుతూ సిటీ కార్పొరేషన్ కి ఎలక్టరల్ రోల్స్ తయారు చేయడానికి ఇబ్బంది అవుతున్నట్లు ఏదో బాధ పడుతూ ఈ రోజు ఈ ఎమెండు మెంటు తీసుకు వచ్చి ఈ మాటలు చెబుతున్నారు అంటే ఇంతకంటే హాస్యాస్పదమైన విషయం ఇంతకంటే అసమ్మతమైన విషయం ఉండదని మనవి చేస్తున్నాను. ఇంకా ఎంతకాలం జరపదలచుకున్నారు కార్పొరేషన్ ఎలక్షన్స్ లేకుండా. ఇప్పటికి 7 సంవత్సరాలయింది. స్పెషల్ ఆఫీసర్ క్రింద ఉంచి ఇవి అన్ని చేయాలి అంటున్నారు. నేను కూడా అప్పుడప్పుడు కొంతకాలం సిటీ లోనే ఉంటూ ఉంటాను. సిటీలో కూడా ఏ గల్లీలో చూసిన వెనుకటి మాదిరిగానే మురికి వాడల.తో నిండి అధ్వాన్నంగా నిండి ఉన్నాయి. ఎక్కడా ఏమి అభివృద్ధి అయినట్లులేదు—ఒకటి రెండు మెయిన్ స్ట్రీట్స్ తప్ప. మిగతా స్ట్రీట్స్ అన్నీ 6 అంగుళాలు, 8 అంగుళాలు గుంతలు పడి అద్వాన్నంగా ఉన్నాయి. స్పెషల్ ఆఫీసర్ వచ్చి ప్రత్యేకంగా వరగ తీసింది ఏమిటో. ఎలక్షన్స్ పెట్టి ఎలక్టెడ్ మెంబర్స్ని పెట్టి కార్పొరేషన్ని సక్రమంగా పెట్టి అప్రతిష్ట పాలు కాకుండా చేయడానికి ప్రభుత్వం ఎందుకు వెనుకాడాలో నాకు తెలియడం లేదు. ఎప్పుడు ఎలక్షన్స్ పెట్టినా తప్పకుండా మీరే వస్తారు. మీ ప్రతినిధులే వస్తారు. మీ వాళ్లే మేయర్లు కానియండి. ఎలక్షన్స్ పెట్టడానికి మీరు సిద్ధపడి రావాలి. మనం భారతంలో అర్జునుడికి విషాద యోగం వచ్చినట్లు విన్నాము. ఆ విషాద యోగం మాట ఏమో గాని ఈ రోజు చల్లా సుబ్బారాయుడు విషాదయోగం కూడ మరి ఇక్కడ వచ్చింది అంటే చాలా విచారకరంగా ఉంది. ఎంత పాపం చేసి నేను మున్సిపల్ పరిపాలనా శాఖ మంత్రిని అయ్యానో, నగరంలో అనుమతి లేకుండా నిర్మాణాలు చేస్తారు, వాటిని తొలగించేందుకు కార్పొరేషన్ పూనుకుంటే నాయకులు అడ్డము వస్తారు. నల్లాలు పెడితే ప్రజలు వాటిని దొంగిలిస్తారు. ఎక్కడ ఏ తప్పు జరిగినా అపవాదుకు గురి అయ్యేది కార్పొరేషన్ సిబ్బంది. ముఖ్య మంత్రి నన్ను తోముతారు. చారిత్రక ప్రాముఖ్యత ఉన్న దృష్ట్యా హైదరాబాదును సుందర నగరంగా తీర్చి దిద్దాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఎపుడూ నాతో చెబుతూ ఉంటారు. నా పిండాకూడు నేను ఏమి చేయాలి. మరి అప్పుడు క్లిష్టమైన తరుణంలో సివిల్ సప్లయిస్ శాఖ ఇచ్చారు. ఈ సారి ఈ శాఖను ఇస్తున్నారు నాకు ఇవ్వకుండా ఏ అంజయ్యకో రహ్మత్ అలీకో ఇవ్వమని ముఖ్యమంత్రికి మూడు దండాలు పెట్టి అడిగాను అయినప్పటికి ఆయన వినలేదు. నువ్వు మొండి మనిషివి నువ్వయితేనే ఈ శాఖను నిర్వహించగలవు అని ముఖ్యమంత్రి నాకు ఈ చెత్తా మురికి బాధ్యత అప్పగించారు నేను ఏమి చేయను అని పాపము చల్లా సుబ్బారాయుడు

గారి విషాదయోగం. వారి విజ్ఞప్తి పత్రికారమైనా రహ్మాత్ అలీగారికి మంత్రి పదవి ఇచ్చి అది వారికి అప్పజెపితేనైనా బాగుపడుతుందేమో. వారి రికమండేషన్ కూడా ఉంది. వారు వాపోయారు. వారికి పిండాకూడు ఎందుకు పెట్టాలి. ఈ శాఖను ముఖ్యమంత్రివారికి ఇచ్చి పిండాకూడు పెట్టడానికి చేశారా?

శ్రీ జె. వెంగళరావు:— అయ్యా, ఈ పిండాకూడు దేంట్లో పడిందండి?

శ్రీ కె. రంగదాస్:— ఇది మనకు ప్రేమపాత్రమైనటువంటి ఈనాడు పత్రికల్లో పడింది. కాబట్టి అధ్యక్షా, ఇంత బాధ పడుతూ వారి పిండా కూడు పెట్టించుకునే దాకా ఈ శాఖలో వారికి పరిస్థితి వస్తావుంటే నిజంగా పాపము వాళ్ళు సక్రమంగా పని చేయడం లేదని మంత్రిగారు ఈ రూపకంగా చెప్పారు తప్ప అంతకంటె ఇంకేమి లేదు. ఈ పత్రికారంగా అది పని చేయడం లేదు అని శాఖా మంత్రి అర్థం చేసుకొని చెబుతూ ఉన్నపుడైనా ముఖ్య మంత్రి గారు పాపము వారి బాధను వారి విషాదయోగమును అర్థముచేసుకొని ఎలక్షన్స్ త్వరలో పెట్టి సాధ్యమైన కాడికి ఎలక్టివ్ బాడీ వచ్చేటట్లు ప్రయత్నం చేయాలి. ఈ కార్పొరేషన్ వ్యవహారాలు ఇట్లా ఇంత అధ్వాన్న పరిస్థితిలో ఉంటే ముషారాలు నడుపుతున్నారు, నిన్న కాక మొన్న కార్పొరేషన్ వైపునుంచి బ్రహ్మాండమైన ముషారా నడిచింది. ఇక ఢిల్లీలో చేసినట్లు ఇక్కడ కూడా చెట్లు పెట్టారు 10 శాతము చెట్లు అయినా బ్రతికి ఉంటే బాగుంది అనుకునే వాళ్ళము. అవి నీళ్ళు పోయకుండా బ్రతుకుతాయని, మున్సిపల్ కార్పొరేషన్ వాళ్ళు ఎట్లాఅనుకుంటారో అవి ఏమి షో ఇస్తాయని అనుకుంటున్నారో, ఈ ప్రకారం ప్రజల డబ్బును వారు దుర్వినియోగం చేస్తున్నారని ప్రజలు వారిని దూషించరని ఎట్లా అనుకుంటున్నారో తెలియదు. ఢిల్లీలో ఉన్నాయని ఇక్కడ మనం పెట్టడమా? ఢిల్లీలో ఉంటె ఉండవచ్చు. ఇక్కడ మాత్రం అటువంటి పరిస్థితి లేదు. ఇక్కడ ఫుట్ పాత్ మీద నుంచి కాంక్రీట్ చేసి బండలు కట్టిన వాటిని కూడా పగలగొట్టి 110 రూపాయలు 120 కు కంట్రాక్టు ఇచ్చి కట్టడాలు కట్టారు మొక్కలు వేయడానికి. ఇది అంతా వేస్టు అఫ్ మని చేస్తూ ఉన్న స్పెషల్ ఆఫీసర్ స్థానంలో ఎట్లాగైనా సరే ఎలక్షన్స్ తొందరగా జరిపి వాటి ద్వారా ఎలక్టివ్ బాడీని ఏర్పాటు చేయవల్సిందిగా తమద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తూ ఉన్నాను. అందువల్ల గౌరవనీయులైన మంత్రిగారికి పిండాకూడునే పెట్టే పరిస్థితి లేకుండా కండొలెన్స్ మీటింగ్ పెట్టే పరిస్థితి లేకుండా వారి కోరికను మన్నించి సాధ్యమైన కాడికి రహ్మాత్ అలీ గారిని మంత్రిగా చేసి వారికి ఈ శాఖను అప్పగించి వారిని మా కృతజ్ఞతలు అందుకోవలసిందిగా ప్రార్థిస్తూ శలవు తీసుకుంటున్నాను.

12-50 p. m. శ్రీ చల్లా సుబ్బారాయుడు :— అధ్యక్షా, స్పెషల్ ఆఫీసరు రిజీమ్‌ని పొడిగించడములో ఇంత మోజు ఏమిటి అనే మాట కొంతమంది గౌరవ సభ్యులు అన్నారు. వాస్తవానికి స్పెషల్ ఆఫీసరు పరిపాలన పొడిగించాలనే అభిప్రాయం

ప్రభుత్వమునకు లేదు. అట్లా పొడిగించడము వల్ల ప్రభుత్వానికి ఎక్కువ బరువు, బాధ్యత వుందనేది స్పష్టముగా గ్రహించినది. ఏ కారణాలవల్ల అయితే నేమి ఈ ఎన్నికలు వాయిదా పడుతూ వస్తున్నది. స్పెషల్ ఆఫీసరు పరిపాలన ఏ పరిస్థితులలో పెట్టినది ఈశ్వరి బాయిగారికి తెలుసు. మొదట 1973 వరకు పెట్ట డము, తరువాత సంవత్సరం, సంవత్సరం పొడిగించుకొంటూ రావడము జరిగింది. ఒక మారు ఎన్నికలను పెట్టాలని ఎలక్టోరల్ రోల్స్ తయారుచేసిన తరువాత ప్రతి సం.రం ఎలక్టోరల్ రోల్స్ తయారుచేయవలసివున్న కారణముచేత మరల ఎన్నికలను వాయిదా వేయడం, జరిగి-ది. తరువాత ఎమర్జన్సీ వల్ల ఎన్నికలను వాయిదా వేయడం స్పెషల్ ఆఫీసరు పాలన పొడిగించడం జరిగింది. ఇప్పుడు 30 సెప్టెంబరు 1977 వరకు పొడిగింపుకు పర్మిషన్ తీసుకొంటున్నాము. అంటే అంతకుముందు పెట్టకూడదని కాదు. ఎంత తొందరగా వీలయితే అంత తొందరగా ప్రజాప్రతినిధులకు అప్పగిస్తే ప్రభుత్వానికి బాధ్యతలు తగ్గుతాయని మనవిచేస్తున్నాను. స్పెషల్ ఆఫీసరు రిజీమ్ పాప్యులర్ రిజీమ్‌గా వుండదనేది తెలుసు. దానిని రిప్లేస్ చేయలేదనేది దృష్టిలో వుంది. కాని ఎలక్టోరల్ రోల్స్ రివైజ్ కావడానికి ఆలస్యము కావచ్చు. కాని 30 సెప్టెంబర్ 1977లోపల ఎన్ని కలు పెట్టకూడదని ఏమీ లేదు. కాకపోతే ఆ టైమువరకు టైము ఎక్స్‌టెన్షన్ తీసుకొంటున్నాము.

శ్రీ వంకా సత్యనారాయణ:—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్, మంత్రి గారు గవర్నమెంటు తరఫున రెస్పాన్సిబుల్ స్టేటుమెంటు యిచ్చినపుడు దానికి భిన్నమైన సమాధానమును చెప్పడము రూల్స్ ఆఫ్ ప్రొసీజర్‌కి, ప్రభుత్వ పాలసీకి భిన్నము. క్లాజు 2 లో "In the Hyderabad Municipal Corporations (Amendment) Act, 1970, in Section 2 in the Proviso to Clause (1) for the words "in the aggregate, exceed six years", the expression "extend beyond the 30th September, 1977" shall be substituted"అని వుంది. దీనిలో 1977 కంటే ముందు జరపడానికి ఎక్కడా అవకాశం లేదని చెబుతున్నారు. 77 సెప్టెంబరు తరువాత 1980 లో జరప నివ్వండి, 2000 సం.రం.లో జరపనివ్వండి. అదిలిమిట్ లేకుండా వుందన్నమాట, అంటే 1977 సెప్టెంబరు తరువాత ఎన్ని సం.రములకు అయినా జరుపవచ్చుననే ప్రొవిజన్ క్రియేట్ చేసి 1977 సెప్టెంబరుకి పూర్వమే ఎన్నికలు జరుపవచ్చునని వారు తమ సమాధానములో ఇప్పుడు చెప్పడం. . . .

శ్రీ జె. వెంగళరావు:—ఒరిజినల్ స్టేటుమెంటు కాకుండా అమెండ్‌మెంటు వుంది. ఆ అమెండ్‌మెంటులో "the period of appointment of the Special Officer shall not extend beyond the 30th September 1977." is there.

(Mr. Speaker in the Chair.)

శ్రీ వంకా సత్యనారాయణ:—మాకు సప్లయి చేసిన ప్రింటెడ్ బిల్లు కాపీ లలో shall not తీసివేశారు.

Sri Ch. Subbarayudu:—Shall not extend beyond 30th September, 1977 is correct.

Mr- Speaker:—in the original Act the words: "shall not" are there. They are not disturbed. The words 'in the aggregate' are removed, the result of which would be that it reads: '. . . shall not extend beyond the 30th September 1977"

Sri C.V.K. Rao:—When does the term of the Special Officer expire?

Sri Ch. Subbarayudu:—On 30th September 1977.

Sri A Sreeramulu:—Whenever such amendments are proposed, it is always better to give the original section. If the original section had been given, this confusion would not have arisen. Let the hon. Minister kindly bear in mind that whenever they bring forward small amendments, it is better that the supply copies of the original sections.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి):—అమెండ్‌మెంటును తీసుకువచ్చినపుడు ఒరిజినల్ సెక్షను గాని, సవరణ సారాంశము కాని స్పష్టముగా చెప్పడం మంచిది.

శ్రీ జె. వెంగళరావు:—బిల్లు కాపీలతో అమెండ్‌మెంట్స్ కూడా టేబుల్ పైన నిన్ననే పెట్టారు.

శ్రీ వి. శ్రీకృష్ణ:—Shall not అనేది వుంటే మేము ప్రభుత్వ సవరణకు మరల అమెండ్‌మెంట్ పెట్టవలసిన అవసరము వుండదు.

Mr. Speaker:—Better thing would be to give the original section also.

1 00 p.m. Sri C.V.K. Rao:—I want one clarification. The term of the Special Officer expired on 2nd August 1976. The Ordinance has been promulgated on 2nd September 1976. What happened in between? It is a very funny situation.

Mr. Speaker:—But they said that it shall be deemed to have come into force on the 3rd August 1976.

శ్రీ జె. వెంగళరావు:—యాక్టులో క్లాజు రెండులో చూడండి. ఆ వర్డ్ వుంది.

శ్రీ సి.వి.కె. రావు:—మాకు ఇచ్చిన కాగితాలు చూసి మేము చెబుతున్నాము. 2-8-76 లో ఎక్స్‌పయిర్ అయింది. సెప్టెంబర్ రెండవ తేదిన ప్రొమల్గేట్ చేశారు.

Mr.Speaker:—And this Bill is given retrospective effect.

శ్రీ జె. వెంగళరావు:—ఆర్డినెన్స్ లో 3-8-76 నుండి అమలులోకి వస్తుందని పెట్టాము.

శ్రీ సి.వి.కె. రావు:—మీ ఇష్టం వచ్చినట్లు పెడితే సరిపోతుందా ? అటు వంటి అవాంతర పరిస్థితి ఎందుకు వచ్చింది ? ఆమధ్యకాలం ఏమయినట్లు ?

Mr. Speaker:—That means, there was no law for the appointment of the Special Officer. That is clear.

శ్రీ యం. నాగిరెడ్డి:—2-8-76 లో ఎక్స్‌పైర్ అయింది. సెప్టెంబరు లో ఆర్డినెన్స్ తీసుకువచ్చారు. ఈ మధ్యకాలంలో మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ వున్నట్లా లేనట్లా ? ఈ వాక్యూమ్ పిరియడ్‌లో జరిగిన కార్యక్రమాలు వాలిడ్ అవుతాయా లేదా ?

శ్రీ జె. వెంగళరావు:—ఆర్డినెన్స్ తీసుకువచ్చిన తరువాత డెఫినెట్‌గా వాలిడ్ అవుతాయి.

శ్రీ వి. శ్రీకృష్ణ:—లీగల్‌గా అథారిటి లేకపోయినా రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ ఇవ్వడానికి అవకాశం వున్నదా ?

శ్రీ జె. వెంగళరావు:—అవకాశం వుంది.

Sri M. Nagi Reddy:—What about that interim period?

Mr. Speaker:—It is clear that he continued in office without legal authority. That is why they brought the Ordinance and gave it retrospective effect.

Sri A. Sreeramulu:—Sir, legally it is justified because the Government has got power to give restrospective effect to any law.

Mr. Speaker:—Not the Government.

Sri A. Sreeramulu:—I mean, we have the power; the Governor has got the similar power. My only point is what was the difficulty to issue the Ordinance in time? It is an administrative lapse. What action does the hon. Chief Minister propose to take on the persons responsible for the lapse? Suppose, during that interim period of one month, some body had challenged the acts of the Special Officer in a Court that he is not competent to issue any orders....

Mr. Speaker:—That would have been upheld.

Sri A. Sreeramulu:—But why create such necessity? Now it is strictly legal. But why should such a situation arise where a vaccume should come into being? After all we have administration in the Municipal Administration Secretariat. That Secretariat has slept over the matter and allowed one month to go.

Sri Ch. Parasurama Naidu—No doubt a provision is made for

retrospective effect being given. But on 2nd of August, as you were pleased to observe, the Special Officer had ceased to be. So all actions done by him for that one month were illegal. Merely because the operation of this enactment goes back to August 2nd, those actions do not get validated. Simply because the power is vested to give restrospective effect, it does not automatically validate all actions that had taken place. So they must come up with a validating Act or a validating provision should have been included in this Bill.

Secondly, the Special Officer had ceased to be. When he ceased to be, there is no question of 'extension'. It is only a question of reappointment. Extension is continuation; but when there is a gap, there cannot be extension. These two lacunae are there and this Bill has to be withdrawn. Any way we are here and it can be rectified this evening, itself.

Sri Ch. Subbarayudu:—There are two functions ...as Special Officer and as Chairman of standing committee. When we extend the term of the Special Officer from 3rd August 1976 we arm him with functions of Chairman of the standing committee also. Certainly,
1-10 p.m all these acts which were done in the capacity of the Chairman of the Standing Committee or Mayor will be automatically valid.

Mr. Speaker:—I am not competant to give a ruling on that matter. It does not fall within my jurisdisction. It is a matter for courts to decide. One point is very clear. When you are trying to give retrospective effect, it means that some thing is there requiring remedy. That is very clear. There is no defence for it.

శ్రీ వి. శ్రీకృష్ణ:—వాలిడిటీకి సంబంధించిన క్లాజు లేకపోయినా అన్నీ వాలిడ్ అవుతాయా?

Mr. Speaker:—That is not a matter on which I can speak.

శ్రీ జె. వెంగళరావు:—3-8-76 నుండి రెగ్యులరైజ్ అవుతాయి. దానిలో ఇబ్బంది లేదు.

Sri V. Srikrishna:—By that time he ceases to be the Special Officer. Whatevr actions he took were all illegal and they were not valid.

శ్రీ ఎం నాగిరెడ్డి:—రెగ్యులర్ అవుతారని అంటున్నారు. ఆగస్ట్ రెండవ తేదీకి ఆయన పోస్ట్ పోయింది. పోయినప్పటికి ఉంచాము అని అంటున్నారు. అయితే మీరు ఏ విధముగా ఆయనను ఉంచారు?

శ్రీ జె. వెంగళరావు:—ఆర్డినెన్సు చదవండి. ఆగస్ట్ 3వ తేదీ నుంచి పోస్ట్ వస్తుందని యున్నది.

Sri A. Sreeramulu:—I hold the view that once the appointment is legalised by giving retrospective effect by this particular Ordinance or law that we are making, the powers and functions connected with that appointment which is being validated now, they become strictly legal. He exercised those powers because his appointment has been validated for that interim period. That is my view.

(శ్రీ) జె. వెంగళరావు:—శ్రీ రాములుగారు చెప్పినది కరెక్టు పొజిషన్.

Sri Ch. Parasuram Naidu:—Mr. Sreeramulu does not know...

Sri A. Sreeramulu:—My hon. friend seems to have the monopoly of knowledge. I do not want to claim his unlimited knowledge. I expressed my view from my own experience and basing on several judgements of courts as to how laws are given retrospective effect. Once a law is given retrospective effect, the powers and functions given to a particular post and exercised become strictly legal and valid. But my point is why this was allowed. A satisfactory explanation must come. Why is the Government giving scope for legal wrangling ?

Mr. Speaker:— It was not noticed.

Sri Ch. Subbarayudu:— I confess that there was a lacuna on our part.

Mr. Speaker:— The very fact that an Ordinance was issued with retrospective effect shows that the Government did not do it in proper time.

Sri A. Sriramulu:— Who is responsible ? Government will have to answer us. What action does the hon. Minister propose to take?

Mr. Speaker:— As far as we are concerned, the Minister is responsible.

Sri A. Sreeramulu:— The Minister will have to take the punishment. We have a right to demand an explanation.

Sri C.V.K.Rao:— It is not just an officer whose term has been given retrospective effect and validated. It is actually the Special Officer who is himself the Corporation. It applies to the Corporation as well. There is somthing radically wrong.

Mr. Speaker:— The hon. Minister said that there was some lapse on his part. Therefore, he brought in the Ordinance and gave retrospective effect. There are two views expressed by hon. members,

Mr. Sreeramulu expressed one view; and Mr. Parasuram Naidu expressed another view One man said 'limited knowledge' and another man said 'wide knowledge'. That is not a matter for me to decide. it is for the Government now to take notice of the two views expressed by the hon. members and take such legal action as is necessary, and, if necessary he will come forward. ....

Sri A. Sreeramulu:— In that case, let the Advocate-General be summoned. We want to hear him because there are two opinions expressed now.

శ్రీ జె. వెంగళరావు:—వారు యిద్దరు పక్కన కూర్చుని ఎక్స్‌ప్లెయిన్ చేసుకొనే దానికి అడ్వకేట్ జనరల్ ఎందుకు ?

Sri C.V.K. Rao:—This is a matter to be decided by a judicial body. Under our Constitution, the Advocate-General is a member of this House. Therefore we can as well ask him to attend.

Mr. Speaker:—He is not a member. He can attend.

Sri C.V.K. Rao:—He has got a seat in the House; I am occupying his seat. He can be summoned and his views taken.

శ్రీ వంకా సత్యనారాయణ:—ఈ ఆర్డినెన్స్ ఎక్స్‌టెండ్ చేసినంతమాత్రాన అతను స్పెషల్ ఆఫీసర్ అవడు. స్పెషల్ ఆఫీసరుగా సీజ్ అయిపోయినాడు.

Mr. Speaker:—You have raised the point.

శ్రీ వంకా సత్యనారాయణ:—రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ బిల్లుకు యిచ్చాము. ఏమి చేయనక్కర లేదు అనుకొంటున్నాము. కాని దీనిని ఆధారం చేసుకొని మళ్లీ అపాయింట్‌మెంట్ ఆర్డర్ యివ్వాలి. Again they are going to commit a mistake The Minister expresse that some thing was wrong, It must be rectified. Otherwise, how can he come as a special officer?

Mr. Speaker:—Of course, you are trying to say some thing on law. I am not fully competent to express. You have expressed some view. The Minister has already got some legal opinion. It is on the basis of the legal opinion that he has come forward with this Ordinance to give retrospective effect. Now you are trying to say that even then it is defective. He will examine, and if necessarly, he will come up again.

Sri A. Sreeramulu:—The House is entertaining a doubt. Should not the House be assisted by some expert legal openion?

Mr. Speaker:—There is provision, if the Government agrees.

శ్రీ జె. వెంగళరావు:—లీగల్ ఒపీనియన్ తీసుకొని చేశాము. యింక అక్కర లేదు.

శ్రీ సి.వి.కె. రావు:—అప్పటివరకు వాయిదా వేయండి

శ్రీ జె. వెంగళరావు:—వాయిదా ఎందుకు ? అక్కర లేదు.

శ్రీ చల్లా సుబ్బారాయుడు:—అధ్యక్షా, గౌరవసభ్యులు మునిసిపల్ పరిపాలన గురించి పరిపాలనలో ఉండే లోటుపాట్ల గురించి, అవసరాల గురించి చెప్పారు. వీలు ఉన్నంత వరకు రూలుని చక్కదిద్దడానికి ప్రయత్నం చేస్తుంది. ట్రీ గార్డెన్ గురించి చెప్పారు. పోతపోసిన సిమెంట్ తడికలు పెడితే బాగా ఉంటుంది కొంతమంది చెప్పారు. కొంతమంది వైర్ మెష్ పెడితే బాగా ఉంటుంది అని రెండు మూడు రకాలుగా చెప్పడం జరిగింది. 10 లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు అని చెప్పారు. చెట్లు లేవు. నీళ్లు పోస్తే వారు లేరు అన్నారు. నీళ్లు పోయడానికి ఏర్పాటు చేశారు. ఒకటి రెండు సంవత్సరాలుగా ప్రారంభం అయింది. శ్రద్ధ తీసుకొని ఆ మొక్కలు పెంచేటట్లుగా చేస్తే తప్ప ఫలితాలు ఉండవు. వాతావరణం మార్పు రావడమే కాకుండా, విషవాయువు కలుషితం కాకుండా ఉండడానికి రు. 10 లక్షలు ఖర్చు పెట్టినా నిరుపయోగం లేదు. కాబట్టి వాటిని పెంచి పెద్ద చేసి కాపాడవలసిన బాధ్యత యున్నది. దానికి కార్పొరేషన్ చర్యలు తీసుకోడానికి. ఉన్నటువంటి పరిస్థితులలో ఈ పట్టణాన్ని అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తాము. ఏమైనా. లోపాలు ఉంటే చక్క దిద్దుకొంటామని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను

Mr. Speaker:— The question is:

"That this House disapproves the Ordinance called the-Hyderabad Municipal Corporations (Amendment) Amending Ordinance, 1976 promulgated by the Governor on 2nd September 1976"

The Resolution was negatived.

Mr. Speaker:— The question is:

"That the Hyderabad Municipal Corporations (Amendment) Amending Bill, 1976 be taken into consideration.

The motion was adopted.

CLAUSE 2.

Mr. Speaker:— There is one amendment. The question is:

"In clause 2 for the words "extend beyond the 30th September, 1977" substitute the following:—

'Extend not beyond six months from the date of its passing by the State Legislature.'

The Amendment was negatived.

Mr. Spearker:— The question is:

"That clause 2 do stand part of the Bill"

The Motion was adopted.

Clause 2 was added to the Bill.

CLAUSE 3.

Mr. Speaker:— The question is:

"That clause 3 do stand part of the Bill"

The Motion was adopted.

Clause 3 was added to the Bill.

Clause 1, Enacting Formula and Long Title.

Mr. Speaker:— The question is:

"That Clause 1, Enacting Formula and Long Title do stand paat of the Bill"

The Motion was adopted.

Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri Ch. Subbarayudu:—I beg to move:
"That the Hyderabad Municipal Corporations (Amendment) Amending Bill, 1976 be passed."

Mr. Speaker:—Motion moved.

The question is:

"That the Hyderabad Municjpal Corporations (Amendment) Amending Bill, 1976 be passed."

The motion was adopted, and the Bill was passed.

Mr. Speaker:—There are two more Bills. We have got about 10 minutes' time. I hope the hon. members will co-operate in compleing them.

Sri C.V,K. Rao:—The time will nat be sufficient, Sir. They can be put off to next session.

Mr. Speaker:—According to the time that has been given to me by the Business Advisory Committee we must finish these Bills before 1-30 p.m. It has been approved by the House also, Mr. C.V.K. Rao will move the Statutory Resolution,

## STATUTORY RESOLUTION.

Disapproving the A.P. Municipalities (Second Amendment) Ordinance 1976.

Sri C.V.K. Rao;—I beg to move:

" That this House disapproves the Ordinance called the Andhra Pradesh Municipalities (Second Amendment) Ordinance 1976 promulgated by the Governor on 14th September 1976."

Mr. Speaker:—Resolution moved.

## GOVERNMENT BILL.

## THE ANDHRA PRADESH MUNICIPALITIES (FIFTH AMENDMENT) BILL, 1976.

Sri Ch. Subbarayudu:—I beg to move.

"That the Andhra Pradesh Municipalities (Fifth Amendment) Bill, 1976 be taken into consideration."

Mr Speaker:—Motion moved.

Sri C.V.K. Rao:—Sir, I beg to move:

1. In clause 2 delete the words "within a period of five years."
2. In clause 3 for the words and figures 'beyond the 1st October 1977' substitute the words 'be to a period that the Government be pleased."

Mr. Speaker:—Amendments moved.

శ్రీ సి. వి. కె. రావు:—అధ్యక్షా, ఇది కూడా ఎలక్షన్స్‌ను వాయిదా వేయడానికి పూనుకున్నటువంటిదే. బహుశః మున్సిపల్ అడ్మినిస్ట్రేషను, మున్సిపాల్టీలు చాల యిన్‌కన్వీనియంటుగా వున్నవి అనుకుంటాను. అదే వాస్తవం అయితే ప్రభుత్వానికి చాలా సార్లు చెప్పాను, ఎలక్షన్స్ కండక్ట్ చేస్తామనడం, వాయిదాలు వేయడం అపహాస్యం కావడం కంటే అసలు మున్సిపాలిటీలను రద్దు చేస్తే బాగుంటుదేమో. ప్రభుత్వమే డిపార్టుమెంటల్‌గా వివిధ భాగాలలో, ఎడ్యుకేషనును ఎడ్యుకేషను క్రింద, పి.డబ్లు.డి. క్రింద కమ్యూనికేషన్సును, హెల్త్ క్రింద డిస్పెన్సరీస్‌ను చూచెట్లు చేయడం బాగుంటుందేమో అనుకుంటున్నాను., మున్సిపల్ అడ్మినిస్ట్రేషను అనేది బ్రిటిష్ వారి కాలములో వచ్చింది, వారి దేశములో లోకల్ బాడీస్ వుండడం వల్ల యిక్కడ వుపయోగపడతవి అవి వెడితే అవి అన్ని అవినీతికి నిలయమై పరిపాలన ప్రతిష్టంభనకు కారణమై, వ్యక్తుల అహంభావానికి కారణమైనవని భావిస్తే వాటిని రద్దు చేయడం మంచిది. ఆ విషయములో ప్రభుత్వము బుద్ధికుశలతను వుపయోగించాలి అని కోరుతున్నాను. ఈ మున్సి 1-20 p. m.

పాలిటీలు నా నెత్తిన బడ్డాయి, యీ దిక్కులేని మున్సిపాలిటిలను నేను బాగు చేయలేను అని మంత్రిగారు బాధపడవలసిన అవసరము లేదు, చికాకు కలిగినటువంటి మనిషిని ఎన్నుకొని ఆయనకు యీ ఫోర్టుఫోలియోను ముఖ్యమంత్రి గారు యివ్వవలసిన అవసరం ఏమీ లేనే లేదు. కనుక యీ మున్సిపాలిటీలను రద్దు చేసే విషయం ఆలోచన చేస్తే బాగుంటుందని చెబుతున్నాను. బియాండు అక్టోబరు 1, 77 అంటే ఏమిటి అనేది ఆలోచించారా? ఇంతకు ముందు 5 సంవ్స రాలు అన్నారు, అది తీసి వేసి... ........

Mr. Speaker:—Same thing please. We have discussed about it now. 'Not' is in the original section.

శ్రీ సి. వి. కె. రావు:—నేను అమెండుమెంటు యిచ్చినదానిలో In clause 3 for the words and figures 'beyond the 1st Oct. 77 అనేటటు వంటిది ఎలా పొడిగించారు గాబట్టి substitute the words 'be to a period that the Government be pleased. అన్నాను. కనుక మీ యిష్టం ఏదైనా దోరణి అవలంభిస్తే సవ్యంగా వుండాలి, చివాట్లు తినేలా వుండకూడదు, మీ యిష్టం వచ్చిన టైములో ఏర్పాటు చేసుకోవడం మంచిది, కనుక నా అమెండు మెంటు ప్రభుత్వానికి వుపయోగపడుతుంది.

శ్రీ కుడిపూడి ప్రభాకర రావు (అమలాపురం):—అధ్యక్షా, నేను ప్రపోజ్ చేసిందేమంటే, స్పెషల్ ఆఫీసర్స్ రిజియం కంటిన్యూ అవుతుంది, చెక్స్ అండ్ బేలన్సిస్ లేకపోవడం వల్ల తప్పుడు పనులు జరగడానికి అవకాశం వుంది, వర్క్సులో చాలా చోట్ల పొరపాట్లు జరుగుతున్నాయి కనీసం లోకల్ లెజిస్లేటరుకు, చెక్ చేయడానికి, మున్సిపాలిటికి ఎసిస్ట్ చేయడానికి ప్రొవిజన్ పెడితే బాగుంటుంది. Because they are already ex-officio members in the municipalities.

Mr. Speaker:—That is a different aspect.

శ్రీ పి. సన్యాసిరావు:—అధ్యక్షా, మూడు పాయింట్స్ చెబుతాను. ఒకటి ఎన్నికలు వాయిదా వేయడం వల్ల ప్రజలలో వచ్చిన అభిప్రాయంఏమం యీ ప్రభుత్వం ఎన్నికలు జరుపదురా బాబు అనిఅనుకుంటున్నారు, కాంగ్రెస్ లోని పెద్దలే, ఎన్నికలు వుండవు సన్యాసిరావు అంటున్నారు, అందుకని యీ నాడు ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి కృషి చేయాలి, లేకపోతే యీ పరిస్థితి వ్యతిరేక శక్తులకు వుపయోగపడుతుంది.

మిస్టర్ స్పీకరు:—ఎన్నికలు జరపాలనే వుద్దేశముతో టైము అడుగుతు న్నారు.

శ్రీ పి. సన్యాసిరావు:— కాదు, వాయిదా కొరకు అడుగుతున్నారు. మీరు నన్ను డైవర్టు చేస్తున్నారు.

Mr. Speaker:—Because they want to hold elections **they are asking for time.**

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్టణం):—కాదు యింకొక సంవత్సరంలో ఎన్నికలు లేకుండా వాయిదా వేయమని వుంది. తమరే యిలా చెబితే ఎట్లా?

మిస్టరు స్పీకర్ :—బిల్లులో వుండే వుద్దేశం అది కాదు.

శ్రీ పి. సన్యాసిరావు:—ప్రభుత్వ పార్టీకి ముఖ్యమంత్రి గారికి తెలియజేసే దేమంటే యిప్పుడున్న ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత మన మీద వుంది మనం ఎంతవరకు వాయిదా వేస్తే అంతవరకు వ్యతిరేక శక్తులు వుపయోగించుకుంటాయనేది గుర్తించుకోవాలి, అందుకని ఎన్నికలు తొందరగా చేయాలని కోరుతున్నాను. రెండవది స్పెషల్ ఆఫీసర్ల పరిపాలనలో ఎన్ని జరగా అన్ని జరిగి పోతున్నాయి. ఒకటి పన్నులు తమ యిష్టం వచ్చినట్లు వేస్తున్నారు, ముఖ్యమంత్రిగారు విశాఖపట్నం వచ్చినప్పుడు పన్నుల విషయం చెప్పాను, 33 రూపాయల పన్ను వుంటే 330 రూపాయలకు పెరిగింది, చెప్పే నాథుడు వినే నాథుడు లేడు, ఒక బాడీ అంటూ వుంటె ప్రజలకు వున్న కష్టాలను నేరుగా ఆఫీసర్లకు చెప్పుకోడానికి వీలుంటుంది. అది లేకపోవడం వల్ల లంచగొండితనం ఎంత బాగా పెరిగిందో చెబుతాను. భీమవరములో చిన వెంకట్రాజుగారు అనే చిన్న మిల్లు ఓనరుకు రెవిన్యూ యినస్పెక్టరు. నరసింహారావు గారు నోటీసు యిచ్చారు, ముందు పన్నులు చేయదలచుకొన్నారు, ఏమంటావ్, 500 రూపాయలు యిస్తే తప్పకుండా పాత పన్ను వుంచుతాను అని. నేను ఎందుకు 500 యివ్వాలి, ఏదైనా మున్సిపాలిటీకే యిస్తే బాగుంటుంది అని యన తృ కరించాడు, దానితో నోటీసు జార్జి చేశాడు తనది కాని యింకొక భూమి మీద పన్ను వేస్తూ దానితో అది నా భూమి కాదు, నీకు వేసే హక్కు లేదని రెవిన్యూ యినస్పెక్టరుకు నోటీసు యిచ్చాడు, ఫలితంగా 558 రూపాయలు వున్న పన్నును—మిల్లుపైన—1431 రూపాయలు చేయడం జరిగింది. దీనివల్ల ఏమి తెలుస్తున్నది ? లంచం యివ్వనివాడికి పన్ను పెరుగుతుంది, లంచం యిచ్చినవాడికి పన్ను తరిగిపోతుంది ఈ విషయం ముఖ్యమంత్రిగారికి తెలియజేయడం అయింది. ఆ రెవిన్యూ యినస్పెక్టరుకు మున్సిపల్ డైరెక్టరేట్‌లో పెద్ద అండ వుంది, మంత్రిగారి మాట చెల్లదు, ముఖ్యమంత్రిగారి మాట చెల్లదు. ఆయన మీద ఏమి చర్య తీసుకున్నారు, వంకా సత్యనారాయణ గారు స్వయంగా యిచ్చారు, యింతవరకు దిక్కు మొక్కు లేదంటె ఏమి చేశారు?

శ్రీ జె. వెంగళరావు:—సత్యనారాయణగారు నాకు యివ్వలేదు.

శ్రీ వంకా సత్యనారాయణ:—నేను లెటరు ఇచ్చాను. దానికి ఎకనాలెడ్జిమెంటు కూడా పంపించారు ఆది నాదగ్గర ఉంది. కాని రెవిన్యూ ఐనస్పెక్టరును మాత్రం మంత్రిగారు ఏమీ చేయలేదు.

శ్రీ పి. సన్యాసిరావు:-స్పెషల్ ఆఫీసర్ల హయాములో అటువంటి దారుణాలు జరుగుతున్నాయి. భీమవరంలో ఒక ఇంజనీరుగారు రాత్రిపూట తాగి సూపర్‌వైజరుగారి ఇంటికి వెళ్లి అచ్చటి ఆడవారిని బలవంతం చేయగా బయటకు నెట్టారు. ఇటువంటి దారుణాలు జరుగుతున్నాయి. కాబట్టి వెంటనే ఎన్నికలు

జరిపితే ప్రజలు స్వయంగా పోయి చెప్పుకొనడానికి వీలుంటుంది. ప్రజలు తమ అభిప్రాయాలను చెప్పుకొనడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ఎలక్షన్సును వాయిదా వేయడం మంచిది కాదని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Sri Ch. Parrsurama Naidu:- Sir, this Ordinance has been conceived in the month of September. At this time, there is no indication of either Parliament elections or Assembly elections. There is enough time to conduct elections for the local bodies. You may say that there is 'Emergency'. But in this context, many Leaders, Congress Party men, Legal illuminaries and no lesser person than the Home Minister of India declared that emergency is no obstacle to conduct elections. Therefore, to conduct civic elections 'Emergency', would not come into its way. For a long time, there is no approach to the people. You are taking time till next September. Why not a proper amendment be brought to conduct elections earlier. Let there be direct elections even to Panchayat Samithis. Please reconsider the matter and see that elections are conducted earlier and a new local body comes into existence democratically, to cater to the needs of the people. Thank you, Sir.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—అధ్యక్షా, గవర్నమెంటు ఇప్పుడు ఎలక్షన్సు పెట్టదు, ఈ ఎమర్జన్సీ పోదు. ఇది ఇలాగే కంటిన్యూ అవుతుంది. ప్రజలు ఇబ్బందులు పడుతూనే ఉంటున్నారు. కాబట్టి ప్రజలకు కష్టాలు ఏవైతే ఉన్నాయో వాటిని తొలగించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు:—అధ్యక్షా, శ్రీ పరుశురామనాయుడుగారు మాట్లాడుతూ ఎలక్షన్సు గురించి చెప్పారు. సెప్టెంబర్ 30కి ఎన్నికలు జరపాలని అంటే 5, 6, మాసాలటైము అవసరం. నిర్ణయం తీసుకున్న తరువాత 5,6 మాసాల టైము కావాలి. పంచాయతీ ఎలక్షన్సు, మునిసిపల్ ఎలక్షన్సు పెట్టడానికి ఎమర్జన్సీ అడ్డు రాదని ఈమధ్య ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిగారు కూడా చెప్పడం జరిగింది. 30—9—1977 లోపుగా ఎలక్షన్సు జరపకూడదని ఎక్కడా లేదు. తొందరగా ఎలక్షన్సు జరిపి ప్రజా ప్రతినిధులకే ఆ బాధ్యతలను అప్పగించాలనేదే ప్రభుత్వ ఉద్దేశం.

శ్రీ సి. వి. కె. రావు:—ఫస్టు అక్టోబరు 1977 వ పరిస్థితులలోను దాటదు అంటున్నారు. దాటితే ఎటువంటి ప్రాయశ్చిత్తానికి గురి అవుతారు?

(No Answer)

Mr. Speaker:—The question is:

"That this House disapproves the Ordinance called the Andhra Pradesh Municipalities (Second Amendment) Ordinance, 1976 promulgated by the Governor on 11th September, 1976."

The Motion was negatived.

Mr. Speaker:—The question is:

"That the Andhra Pradesh Municipalities (Fifth Amendment) Bill, 1976 be taken into consideration".

The Moti · ·a· ·u ·ted.

Clause 2

Mr. Speaker: - The question is:

"That in Clause 2 delete the words "within a period of five years"

The Amendment was negatived.

Mr. Speaker:—The question is:

"That Clause 2 do stand part of the Bill".

The Motion was adopted and Clause 2 was added to the Bill.

CLAUSE 3

Mr. Speaker:—The question is:

"In clause 3 for the words and figures "beyond the 1st October, 1977" substitute the words "be to a period that the Government be pleased".

The Amendment was negatived.

Mr. Speaker:—The question is:

"That Clause 3 do stand part of the Bill".

The Motion was adopted and Clause 3 was added to the Bill·

CLAUSE 4

Mr. Speaker:—The question is:

"That Clause 4 do stand part of the Bill.

The Motion was adopted and Clause 4 was added to the Bill.

Clause 1, Enacting Formula and Long Title of the Bill.

Mr. Speaker:—The question is:

"That Clause 1, Enacting Formula and Long Title of the Bill do stand part of the Bill."

The Motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri Challa Subbarayudu:—Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipalities (Fifth Amendment) Bill, 1976 be passed".

Mr. Speaker.—Motion moved.

(pause)

The question is:

"That the Andhra Pradesh Municipalities (Fifth Amendment) Bill, 1976 be passed".

The Motion was adopted, and the Bill was passed.

## STATUTORY RESOLUTION

Disapproving the Andhra Pradesh Public Premises (Eviction of Unauthorised Occupants) Amendment Ordinance, 1976.

Sri C. V. K. Rao:—Sir, I beg to move:

"That this House disapproves the Ordinance called the Andhra Pradesh Public Premises (Eviction of Unauthorised Occupants) Amendment Ordinance, 1976 promulgated by the Governor on 21st September, 1976".

Mr. Speaker:—Statutory Resolution moved.

## GOVERNMENT BILL

## THE ANDHRA PRADESH PUBLIC PREMISES (EVICTION OF UNAUTHORISED OCCUPANTS) AMENDMENT BILL, 1976.

Sri Ch. Venkata Rao:—Sir, I beg to move:

"That the Andhra Pradesh Public Premises (Eviction of Unauthorised Occupants) Amendment Bill, 1976 be taken into consideration".

Mr. Speaker:—Motion moved.

Sri Syed Hasan:—Sir, I beg to move:

"Delete sub-clause (ii) of Clause 2".

Mr. Speaker:—The Amendment moved.

Sri Ch. Venkata Rao:—Sir, in the public interest and in the interest of the Government, this Bill is being brought before this House. అధ్యక్షా, సి. వి. కె. రావుగారు ఏదో అపోహ పడుతున్నారు. రోడ్డు ప్రక్కన మార్జిన్సు లో ఉన్నవాటిని ఇవిక్టు చేస్తున్నవి అని అనుకుంటున్నారు. అవి కాదండి. ఇది బిల్డింగ్సుకు సంబంధించినది. దానిగురించి అపోహ పడవలసిన పనిలేదు. ఇది చిన్న ఎమెండ్ మెంటు దీనికి ఎవరిఅభ్యంతరం ఉండవలసినఅవసరము లేదు. పబ్లిక్ బిల్డింగ్సు, ప్రెమిసెస్ సంబంధించినంతవరకు ప్రభుత్వ ఆధీనంలో ఉన్నవి, ఎవరి ఆక్యుపేషన్‌లోనన్నావుంటే ఇవిక్టు చేయమంట్ే చేయడం లేదు, హైకోర్టుకు వెళుతున్నారు. దానివల్ల ఉపయోగం లేదు. అందువల్ల చిన్న

ఎమెండుమెంటు పెట్టి కోర్టుకు వెళ్ళకుండా, ఎస్టేటు ఆఫీసరును పెట్టి, ఎపి టు అథారిటీని కోర్టును చేయడానికి, ఇది ప్రభుత్వ ఇంట్రెస్టు[illegible], [illegible] ఇంట్రెస్టుతో చేస్తున్నది.

శ్రీ సి. వి. కె. రావు:— ఈ సందర్భంలో అపీల్ ప్రొవిజన్ తీసేస్తున్నారు. ఎందుకు చేయాలి చేయాల్సిన అవసరం ఏముంది ఎవరికైనా అన్యాయం జరిగినప్పుడు అది వారు అపీలు చేసుకొని, అది త్వరగా డిస్పోస్ చేయండి. అధికారం తీసేస్తే ఎట్లా? అన్ని తప్పు అని చెప్పలేము కదా? మంత్రిగారు కొంత కరెక్టు చేసారు. అది అపిలేటుకు సంబంధించినటువంటిది. రోడ్డు ప్రక్క వున్నటువంటివి తీసేస్తున్నారు. డిపార్టుమెంటు ఏమి చేస్తున్నది? ఎక్స్ప్లయిన్ చేయమని కోరుతున్నాను. తీసి వేయడంవల్ల ఏమి లాభం?

మిస్టర్ స్పీకర్:—ఏమి తీసేస్తున్నారు? ఏమీ తీసెయ్యలేదే?

శ్రీ సి. హెచ్. వెంకటరావు:— ఏమీ తీసెయ్యడం లేదు. స్టే యివ్వకుండా అపీలు డిస్పోస్ చేయమంటున్నాము.

మిస్టర్ స్పీకర్:— స్టే యిచ్చినట్లయితే దానికి సెక్యూరిటి ఇవ్వమన్నారు.

శ్రీ సి హెచ్. వెంకటరావు:— ఆబ్జక్టివ్ లేకుండా రెండవ క్లాజుకూడా పెట్టాము. ఆ రెండు క్లాజులకు కనుక ఇబ్బంది ఉంటే... ....

శ్రీ జె. వెంగళరావు:—క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లో ఉన్నటువంటి పోర్షన్ పెట్టారు దీంట్లో.

శ్రీ వి. శ్రీకృష్ణ(మంగళగిరి):—అధ్యక్షా, ప్రభుత్వం తెచ్చిన అర్డినెన్సు మీద జరిగిన చర్చను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కూడా ముందు కొంత జాగ్రత్తగా వ్యవహరించాలని కోరుతున్నాను. హడావిడిగా అయినదానికి కానిదానికి, చిన్నదానికి పెద్దదానికి అర్డినెన్సు కట్టతీసుకువచ్చి పెట్టకుండా ఎసన్షియల్‌గా మనం తీసుకోదలచుకొన్న చర్యలకు ఇబ్బంది వచ్చినప్పుడు పెట్టడం మంచిది. ఇక ముందయినా ప్రభుత్వం ఇది దృష్టిలో పెట్టుకుంటే బాగుంటుంది. హౌవుస్‌కు కూడా ఒక డిగ్నిటీ, హానర్ ఉంటుంది. దాని హుందాతనంతో వ్యవహరించాల్సి వచ్చినప్పుడు చిన్నదానికి, పెద్దదానికి అర్డినెన్సు తీసుకురాకుండా కొంత పరిశీలించి చేయమని కోరుతున్నాను. ప్రతిదానికి ఆర్డినెన్సు శరణ్యం అంటే బాగుండదు. ఈ బిల్లు చాలా అలక్ష్యంగా ఆగి, ఆగి ఎప్పుడో తేవలసింది ఒక్కసారి కళ్ళుతెరిచి ఇదిగో ఆర్డినెన్సు అని తీసుకువచ్చారు. ఇందులో ప్రమాదం ఏమీ లేదు. బిల్లు మంచిది. ఎందుకంటే ప్రభుత్వానికి కావలసిన ఒక పవరు తీసుకోవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఎవడో ఒకడు ప్రభుత్వ ఆస్థిని స్వంత ఆస్థులుగా కాల్వలో నీరు ప్రవహించకుండా కాల్వకి కాల్వకట్టకి మధ్య మార్జిన్‌లో కూడా బిల్డింగ్సు కట్టుకున్న వాళ్ళు ఉన్నారు. దానిపైన పైఅంతస్తులు వేసి సారా షాపులకు, లిక్కరు షాపులకు అద్దెకు ఇచ్చుకున్న వాళ్ళు ఉన్నారు: అసలు

అలాంటివి వేసేదాకా డిపార్టుమెంటు ఎందుకు కళ్లు మూసుకొని కూర్చుంటోంది? అది పరిశీలించాలి ముందు. ఇన్నాళ్లు సాగనిచ్చి, మెహర్బానీకి, పై ఆఫీసర్లను కట్టుకొని, సిఫార్సులు చేయించుకొని సాగనిచ్చినవాళ్లు, అవి చూస్తుంటేనే మాకు బాధ వేస్తోంది అలాంటివి పబ్లికుకు కన్వీనియన్సుకు ఆటంకం కలిగేవి జరుగుతుంటే ఊరుకుంటున్నారు ఇలాంటి అధికారం ప్రభుత్వం తీసుకోవడం అవసరం ఎగ్రీవ్డు పర్సన్ అపీలు చేసుకోడానికి అవకాశం ఇచ్చారు. అది బాగుంది. అతనికి లాస్ ఉంటేనే అని పెట్టారు. అట్లాగ రెండవది కూడా పెట్టారు. దీని కాస్టు ముందే తీసుకోవాలని పెట్టారు. బాగానే ఉంది. దీనికి అసలు లోతుపాతులు బాగా ఆలోచించి మాత్రం జాగ్రత్త తీసుకోమని చెప్పదలచుకొన్నాను. కారణం ఏమంటే ఇవి కట్టేటప్పుడు మళ్ళీ రేపు ప్రొద్దున తీసేస్తారు. అప్పుడు అపీలు ప్లేస్ చేస్తారు. మళ్ళీ అక్కడ కట్టుకున్నా మళ్ళీ తప్పించేస్తుంటారు. అసలు ఇట్లా ఎందుకు జరుగుతున్నది స్టింజెంటు పనిష్‌మెంట్ మళ్ళీ ఇట్లాంటివి జరక్కుండా డిటెరెంటుగా రెస్పాన్సిబిలిటీ తీసుకున్న ఆఫీసరు మీద కనుక చర్య తీసుకుంటే ఇలాంటివి జరుగవు. ఎందుకు చెపుతున్నానంటే రేపు మళ్ళీ ఇలాంటివి రావచ్చు. వరసపెట్టి అపీళ్ళు చేసుకోవచ్చు. పలుకుబడి ఉన్నవాళ్ళను బాగా సంపాదించేవాణ్ణి వదలిపెట్టి మిగతా వాళ్ళను పట్టుకొంటున్నారు. ఇట్లాంటివి జరగకుండా అసలు వేయించేప్పుడే ఈ ఫలితం దృష్టిలో పెట్టుకోవాలి. ఆరు మాసాలకు ఒకసారి ఈ వెండర్సను వాళ్ళు బయటకు పంపించెయ్యడం, మళ్ళీ ఆరుమాసాలకు అక్కడికి వాళ్ళు వస్తూండటం, ఇవన్నీ ఎట్లా జరుగుతున్నాయి డిపార్టుమెంటులో ఎక్కడ జరుగుతున్నాయి కొంచెం పరిశీలించాలి. ఈ బిల్లును ఏజ్‌ఎ బిల్‌గా దీనిలోని అన్ని క్లాజులను సపోర్టు చేస్తున్నాను. దీన్ని సక్రమంగా అమలు పరచాలని కోరుతున్నాను.

Sri Syed Hasan:—Sir, in the proposed amendment it has been said that where an appeal is preferred from an order of the Estate Officer, on order for stay of operation thereof shall be made by the appellate officer pending disposal, unless the appellate officer is satisfied--

(i) that substantial loss may result to the party applying for stay, unless the order is made; and

(ii) that security has been given by the appellant for the due performance of such order as may ultimately be binding upon him.

In the fairness of justice, it was deemed necessary that an appeal might be preferred against his decision who is an administrative officer So this provision of appeal has been kept and the appeal goes before the Court; District Judge, Sessions Judge or High Court. The Appellate Officer, if satisfied that substantial loss may result to the party applying for stay, unless the order is made, issues the order; otherwise not. It alright. But in case of sub-clause (ii) of Clause 2 reads like this:

"(ii) that security has been given by the appellant for the due performance of such order as may ultimately be binding upon him." This is unwanted and unnecessary. Because an appeal is going to be made in the concerned Court against the decision of an Administrative Officer and the Court is bound to look into all the aspects of the case. Hence there is no need for sub-clause (ii) of Clause 2. It should be deleted.

It is the discretion of the court. I hope the Government would consider these aspects instead of insisting on the second proviso. Then it would be agreeable to all.

Mr. Speaker:—The statutory resolution is before the House.

The question is:

"That this House disapproves the Ordinance called the Andhra Pradesh Premises (Eviction of Unauthorised Occupants) Amendment. Ordinance, 1976 promulgated by the Governor on 21st September, 1976".

The resolution was negatived.

Mr. Speaker:—The question is:

"That the Andhra Pradesh Public Premises (Eviction of Unauthorised Occupants) Amendment Bill, 1976 be taken into consideration"

The motion was adopted.

Mr. Speaker:—The question is:

"Delete sub-clause (ii) of clause (2)".

The amendment was negatived.

Mr. Speaker:—The question is:

That Clause 2 do stand part of the Bill,

The motion was adopted and Clause 2 was added to the Bill.

Mr. Speaker:—The question is:

That Clause 3 do stand part of the Bill.

The motion was adopted and Clause 3 was added to the Bill.

Mr.Speaker:—The question is:

That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

The motion was adopted and Clause I, Enacting Formula and Long Tittle were added to the Bill.

Sri Ch. Venkata Rao:—Sir, I beg to move:

That the Andhra Pradesh (Eviction of Unauthorised Occupants) Amendment Bill, 1976, be passed.

Mr. Speaker:—Motion moved.

The question is:

"That the Andhra Pradesh Public Premises (Eviction of Unauthorised Occupants) Amendment Bill, 1976 be passed".

The motion was adopted and the bill was passed.

Mr. Speaker —As the business of the House is completed, I think the House now consents for the House being adjourned sine-die.

(Pause)

Mr. Speaker:—Now the House stands adjourned sine-die.

(The House then adjourned sine-die).